సాక్షి 24|7
కామారెడ్డి
బుధవారం 23-8-2017

- 'కాళేశ్వరం' భూసేకరణకు సర్కారు సిద్ధం
- నేడు కామారెడ్డిలో ప్రజాభిప్రాయ సేకరణ
- తేలని 'రిజర్వాయర్'ల ముంపు అంచనా
- పరిహారంపైనా స్పష్టత కరువు
- అన్నదాతల్లో అనుమానాలెన్నో..

**ప్యాకేజీ -22తో లబ్ధిపొందే ఆయకట్టు వివరాలు..**

| నియోజకవర్గం | ఆయకట్టు(ఎకరాల్లో) |
|---|---|
| కామారెడ్డి | 80,406 |
| ఎల్లారెడ్డి | 97,748 |
| బాన్సువాడ | 9,700 |
| మెదక్ | 45,646 |
| దుబ్బాక | 2,500 |
| నర్సాపూర్ | 4,000 |

# స్పష్టత ఏదీ?



భూంపల్లి రిజర్వాయర్ నిర్మించే ప్రాంతం

**కొత్తగా నిర్మించే రిజర్వాయర్ల వివరాలు..**

| రిజర్వాయర్ | సామర్థ్యం (టీఎంసీలలో) |
|---|---|
| భూంపల్లి | 0.09 |
| మోతె | 1.5 |
| కాచాపూర్ | 1.5 |
| తిమ్మక్‌పల్లి | 1.5 |
| కాటేవాడి | 0.5 |
| దంతెపల్లి | 0.5 |

**ప్రాజెక్టు పనులకు అవసరమైన భూమి వివరాలు..**

| పని | అవసరమైన భూమి (ఎకరాల్లో) | పని | అవసరమైన భూమి (ఎకరాల్లో) |
|---|---|---|---|
| సొరంగమార్గం | 2.28 | ఎడమ ప్రధాన కాలువ | 909.35 |
| పంప్‌హౌజ్ | 40.09 | కుడి ప్రధాన కాలువ | 172.37 |
| లింక్ కాలువ | 213.01 | రిడ్జ్ కాలువ | 239 |
| భూంపల్లి ట్యాంక్ | 226.20 | ఉపకాలువ-1 | 410.16 |
| | | ఉపకాలువ-2 | 129.17 |

కాళేశ్వరం ప్రాజెక్టు 22వ ప్యాకేజీ కోసం భూసేకరణకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పర్యావరణపర అనుమతులకోసం బుధవారం కామారెడ్డిలో ప్రజాభిప్రాయం సేకరించనున్నారు. అయితే కాలువల నిర్మాణానికి సంబంధించి భూసేకరణ గురించిన సమాచారమే తప్ప రిజర్వాయర్లతో ముంపునకు గురయ్యే భూములపై అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదు. పరిహారంపైనా స్పష్టత లేదు. దీంతో రైతులు అయోమయానికి గురవుతున్నారు. సాక్షి, కామారెడ్డి

- వివరాలు 2లో▸


# 'ఖేల్'కు ఊతమేదీ?



దోమకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులు

- పాఠశాలల క్రీడలకు నిధుల కొరత
- చేతులెత్తేసిన విద్యాశాఖ
- దాతలు సహకరిస్తేనే ఎస్‌జీఎఫ్ క్రీడలు
- లేదంటే సెలక్షన్‌తోనే సరి
- నిరాశలో గ్రామీణ క్రీడాకారులు

- 2లో▸



మినీ FOCUS

# కళతప్పిన 'సాగరం'

ప్రాజెక్ట్ రిపోర్టు

- వివరాలు 11లో▸

## మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించండి.. సెల్ఫీ దిగి పంపండి

రసాయనాలతో తయారుచేస్తున్న వినాయక విగ్రహాలు పర్యావరణానికి ముప్పుగా పరిణమిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం. ఈ వినాయక చవితికి మీ వీధిలో లేదా మీ ఇంట్లో మట్టి గణనాథుడిని ప్రతిష్ఠించి, సెల్ఫీ దిగి మాకు పంపించింది. మీ పేరు, చిరునామా పేర్కొనండి. ఎంపిక చేసిన ఫొటోలను ఆదివారం సంచికలో ప్రచురిస్తాం.

**90102 00539** మట్టి విగ్రహంతో సెల్ఫీ దిగి నెంబరుకు వాట్సాప్ చేయండి.



## పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**ఎస్పీ శ్వేతారెడ్డి**



మాట్లాడుతున్న ఎస్పీ శ్వేతారెడ్డి

కామారెడ్డి రూరల్(కామారెడ్డి): వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని గణేశ్ నవరాత్రులు, నిమజ్జన ఉత్సవాల్లో భాగంగా యువకులు పెట్టే ఖర్చులను తగ్గించి అవే డబ్బులను ఆలయాలతో సమానమైన పాఠశాల అభివృద్ధితో పాటు గ్రామాల అభివృద్ధికి వెచ్చిస్తే ఆదర్శంగా నిలుస్తాయని ఎస్పీ శ్వేతారెడ్డి అన్నారు. మంగళవారం కామారెడ్డి మండలం అడ్లూర్ గ్రామంలో గణేశ్ ఉత్సవాల సందర్భంగా శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు నవరాత్రుల్లో ఒక్కో గ్రామంలో రూ.5 లక్షల వరకు సెట్టింగ్‌లు, భారీ వినాయకులు, బ్యాండ్ మేళాలకు వెచ్చిస్తున్నారన్నారు. నామమాత్రంగా మండపాలను నిర్మించి మట్టితో తయారు చేసిన వినాయకులను ప్రతిష్ఠించి అక్కడే ఏర్పాటు చేసుకున్న నీటిలో నిమజ్జనం చేస్తు ఖర్చు తగ్గడంతో పాటు పర్యావరణ కాలుష్యం బారి నుంచి కాపాడిన వారమవుతామన్నారు. ఇక్కడ పొదుపు చేసిన డబ్బులను గ్రామంలోని పాఠశాలలు, సీసీరోడ్లు, మురికి కాలువలు తదితర కనీస సౌకర్యాల కల్పనకు వెచ్చిస్తే గ్రామాలు ఆదర్శంతంగా మారుతాయన్నారు. ఈ సమావేశంలో సర్పంచ్ రాములు, ఉపసర్పంచ్ సమద్, ఎంపిటిసి గరిగె సుజాత, కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ హఫీజ్, వీడిసి అధ్యక్షుడు మేడిపల్లి నర్సింలు, కుంభాల ఎల్లయ్య, హెచ్ఎంలు బాలాగౌడ్, చంద్రు నాయక్, వీఆర్ఓ నరేందర్‌రెడ్డి, ఎస్సై సంతోష్‌కుమార్‌తో పాటు వివిధ యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జిల్లాలో నాలుగు మార్కెట్ కమిటీ గోదాముల నిర్మాణం

**మార్కెటింగ్‌శాఖ డిప్యూటీ ఈఈ గణేశ్‌కుమార్**



గోదాం నిర్మాణ స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ఎల్లారెడ్డి: కామారెడ్డి జిల్లాలో మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో నాలుగు భారీ గోదాముల నిర్మాణాలను చేపడుతున్నట్లు మార్కెటింగ్ శాఖ ఇంజనీరింగ్ విభాగం డిప్యూటీ ఈఈ గణేశ్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ ఆవరణలో గోదాం నిర్మాణ ప్రతిపాదిత స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఎల్లారెడ్డి, బాన్సువాడ, నాగిరెడ్డిపేట, మాచారెడ్డి మండలాల్లో 2,500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములను నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఒక్కొక్కటి రూ.1. 50 కోట్ల వ్యయంతో నిర్మించే ఈ గోదాములకు టెండర్ల దశ పూర్తయ్యిందన్నారు. ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట మండలాల్లో మార్కెట్ కమిటీ ఆవరణలో, బాన్సువాడ, మాచారెడ్డిలో ఇతర ప్రభుత్వ భూములలో గోదాముల నిర్మాణాలు చేపట్టనున్నామని అన్నారు. దీంతో పాటు ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ ఆవరణలో రోడ్డు వైపు 20 షట్టర్లతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి టెండర్లు పూర్తయ్యాయన్నారు. రూ.65లక్షల వ్యయంతో వీటిని నిర్మిస్తున్నామని తెలిపారు. త్వరలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెంకట్రాంరెడ్డి, ఏఈ రవీందర్, సిబ్బంది కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు న్యాయవాదుల విధుల బహిష్కరణ

కామారెడ్డి అర్బన్(కామారెడ్డి) : జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన అమరుల స్ఫూర్తి యాత్రను అడ్డుకుని, న్యాయవాదులు వీఎల్ నర్సింహారెడ్డి, నవీన్‌లపై దాడి చేసిన వారిపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని ఖండిస్తున్నట్లు కామారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.రత్నాకర్‌రావు తెలిపారు. పోలీసుల తీరును నిరసిస్తూ బుధవారం కామారెడ్డిలోని అన్ని కోర్టుల్లో విధులను బహిష్కరించాలని నిర్ణయించామన్నారు. మంగళవారం సాయంత్రం బార్ అసోసియేషన్ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సింహారెడ్డిపై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. జేఏసీ నేతలపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో బార్ అసోసియేషన్ నాయకులు చింతల గోపి, సురేందర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, జగన్నాథం, నరేందర్‌రెడ్డి, సిద్దిరాములు, దామోదర్‌రెడ్డి, రాజ్‌గోపాల్‌గౌడ్, వెంకట్‌రాంరెడ్డి, వీఎల్ నర్సింహారెడ్డి, రవీంద్రభూపాల్ పాల్గొన్నారు.

# స్పష్టత ఏదీ?



భూంపల్లి రిజర్వాయర్‌నుంచి నీటిని తరలించడానికి తవ్విన కాలువ

సాక్షి, కామారెడ్డి:

గోదావరి నీటిని ఎత్తిపోయడం ద్వారా కామారెడ్డి జిల్లాకు సాగునీటిని అందించేందుకు సర్కారు చర్యలు తీసుకుంటోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా 22 వ ప్యాకేజీల్లో ఆరు రిజర్వాయర్ల నిర్మించాలని నిర్ణయించింది. ఈ రిజర్వాయర్ల ద్వారా కామారెడ్డి, మెదక్ జిల్లాల్లోని 2.40 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించాలని ప్రణాళిక రూపొందించింది. రిజర్వాయర్లు, కాలువల నిర్మాణానికి 3,100 ఎకరాల భూమి అవసరమవుతుందని పేర్కొంది. గతంలో ప్రాణహిత –చేవెళ్ల ప్రాజెక్టులో భాగమైన 22వ ప్యాకేజీ కింద చేపట్టిన భూంపల్లి రిజర్వాయర్, కెనాల్స్ కోసం అప్పట్లోనే 949.30 ఎకరాల భూమిని సేకరించారు. మిగతా రెండు వేల పైచిలుకు ఎకరాల భూసేకరణకు ప్రభుత్వం ప్రయత్నాలు మొదలుపెట్టింది. ప్రాజెక్టు నిర్మాణం, భూసేకరణ, పర్యావరణ అనుమతుల కోసం ప్రజాభిప్రాయం సేకరించాలని నిర్ణయించిన సర్కారు.. ఆ దిశగా ఏర్పాట్లు చేసింది. బుధవారం జిల్లా కేంద్రంలోని లక్ష్మీదేవి గార్డెన్‌లో కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

**2.40 లక్షల ఎకరాలకు ప్రయోజనం..**

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన 22వ ప్యాకేజీ ద్వారా 2.40 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించాలన్నది సర్కారు లక్ష్యమని అధికారులు పేర్కొంటున్నారు. కామారెడ్డి జిల్లాలోని కామారెడ్డి నియోజకవర్గంలో 80,406 ఎకరాలు, ఎల్లారెడ్డి నియోజక వర్గంలోని 97,748 ఎకరాలు, బాన్సువాడ నియోజక వర్గంలోని 9,700 ఎకరాలు, మెదక్ నియోజకవర్గంలో 45,646 ఎకరాలు, మెదక్ జిల్లాలోని దుబ్బాక నియోజకవర్గంలో 2,500 ఎకరాలు, నర్సాపూర్ నియోజక వర్గంలో 4 వేల ఎకరాల ఆయకట్టుకు నీరందుతుందని అంచనా వేశారు.

**ఆరు రిజర్వాయర్ల నిర్మాణం**

22వ ప్యాకేజీలో భూంపల్లి రిజర్వాయర్ తోపాటు మరో ఐదు రిజర్వాయర్లను నిర్మించాలని నిర్ణయించారు. భూంపల్లి రిజర్వాయర్ (0.09 టీఎంసీలు), మోతె రిజర్వాయర్ (1.5 టీఎంసీ), కాచాపూర్ రిజర్వాయర్ (1.5 టీఎంసీ), తిమ్మక్‌పల్లి రిజర్వాయర్ (1.5 టీఎంసీ), కాటేవాడి రిజర్వాయర్ (0.5 టీఎంసీ), దంతెపల్లి రిజర్వాయర్ (0.5టీఎంసీ)లను నిర్మించనున్నారు.

**అవసరమైన భూమి..**

జిల్లాలో ప్రాజెక్టుకు సంబంధించి సొరంగ మార్గం కోసం 2.28 ఎకరాలు, పంప్‌హౌస్‌కోసం 40.09 ఎకరాలు, లింక్ కాలువ కోసం 213.01 ఎకరాలు, భూంపల్లి ట్యాంక్ కోసం 226.20 ఎకరాలు, ఎడమ ప్రధాన కాలువ కోసం 909.35 ఎకరాలు, కుడి ప్రధాన కాలువ కోసం 172.37 ఎకరాలు, రిడ్జ్ కాలువ కోసం 239 ఎకరాలు, ఉపకాలువ–1 కోసం 410.16 ఎకరాలు, ఉపకాలువ–2 కోసం 129.17 ఎకరాల భూమి సేకరించాల్సి ఉంది.

**ముంపు లెక్కలేవీ?**

రిజర్వాయర్ల నిర్మాణంలో ముంపునకు గురయ్యే భూములపై స్పష్టత కరువైంది. మూడు రిజర్వాయర్లు 1.5 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించనున్నందున ముంపు ప్రభావం ఎక్కువగానే ఉంటుంది. కానీ దీనిపై అధికారులు ఎలాంటి స్పష్టత ఇవ్వడం లేదు. కెనాల్స్ నిర్మాణానికి సంబంధించి భూసేకరణ గురించిన సమాచారమే తప్ప రిజర్వాయర్లతో ముంపునకు గురయ్యే పంట భూములెన్నో స్పష్టత ఇవ్వకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ప్రాజెక్టు నిర్మాణం ద్వారా ఈ ప్రాంత రైతులకు ప్రయోజనం కలుగుతున్నప్పటికీ రిజర్వాయర్లతో తమ భూములు ఏమేరకు ముంపునకు గురవుతాయో తెలియని పరిస్థితుల్లో రైతులు అయోమయానికి గురవుతున్నారు. అలాగే భూసేకరణకు సంబంధించి పరిహారం ఏమేరకు ఇస్తారో కూడా స్పష్టత లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులు, ప్రజల అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

**నేడు ప్రజాభిప్రాయ సేకరణ**

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన 22వ ప్యాకేజీకి సంబంధించి పర్యావరణ అనుమతులకోసం బుధవారం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించనున్నారు. కామారెడ్డి పట్టణం సమీపంలోని లక్ష్మీదేవి గార్డెన్‌లో ఏర్పాట్లు చేశారు. కలెక్టర్‌తోపాటు జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొంటారు.

# ‘ఖేల్’కు ఊతమేదీ?

దోమకొండ(కామారెడ్డి):

క్రీడలకు పెద్దపీట వేస్తున్నామని, క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామని పాలకులు చెబుతున్న మాటలు నీటిమూటలుగానే మిగిలిపోతున్నాయి. క్రీడల నిర్వహణ కోసం ఎలాంటి నిధులను కేటాయించకపోవడంతో గ్రామీణ క్రీడాకారుల ప్రతిభ వెలుగులోకి రావడం లేదు. జిల్లాలో మొత్తం 1,038 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా, వాటి పరిధిలో 1.38 లక్షల మంది విద్యార్థులు ఉన్నారు. క్రీడల నిర్వహణకు ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడంతో పోటీలు నిర్వహించడం లేదు. దీంతో ఆసక్తిగల క్రీడాకారులు నిరుత్సాహనికి గురవుతున్నారు.

ఏటా ఆగస్టు, సెప్టెంబర్ మాసాల్లో ఎస్‌జీఎఫ్(స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) ఆధ్వర్యంలో జోన్, మండల స్థాయి క్రీడాపోటీలు నిర్వహించాల్సి ఉంటుంది. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ తదితర పోటీలు నిర్వహించాలి. ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పోటీల్లో పాల్గొంటారు. కానీ స్కూల్ గేమ్స్ నిర్వహణకు ప్రభుత్వం ఎలాంటి నిధులు కేటాయించకపోవడంతో పోటీల షెడ్యూల్ రూపొందించలేదు.

> పాఠశాల స్థాయి క్రీడలకు ప్రోత్సాహం కరువైంది. విద్యాశాఖ సైతం చేతులెత్తేసింది. దీంతో నిధుల కొరతతో క్రీడోత్సవాల నిర్వహణ కష్టంగా మారింది. దాతలు ముందుకు వస్తేనే పోటీలు నిర్వహించే పరిస్థితి ఉంది. లేదంటే క్రీడాపోటీలు నిర్వహించకుండానే సెలక్షన్స్‌తో సరిపెట్టేలా ఉన్నారు.

**రూ. 5 వేలూ ఆపేశారు..**

మండల స్థాయిలో క్రీడల నిర్వహణకు కార్యదర్శులుగా ఎంఈవోలు, పాఠశాలల హెచ్ఎంలు వ్యవహరిస్తారు. మండల, జోన్ స్థాయి క్రీడల కోసం వారు ప్రణాళిక తయారు చేయాల్సి ఉంటుంది. క్రీడల నిర్వహణకు ఎలాంటి నిధులు విడుదల చేయలేమని ఎస్‌జీఎఫ్ కార్యదర్శులకు విద్యాశాఖ సమాచారం అందించడంతో వారు ఇబ్బందిపడుతున్నారు. గతంలో జోన్ స్థాయి క్రీడల కోసం విద్యాశాఖ రూ. 5 వేలు అందించేది. ప్రస్తుతం ఆ డబ్బులూ ఇవ్వడం లేదు. దీంతో మండల, జోన్ క్రీడలను దాతల సహకారంతోనే నిర్వహించాల్సిన పరిస్థితి తలెత్తింది. క్రీడల నిర్వహణ కోసం నిర్వాహకులు దాతల కోసం వెతుకుతున్నారు.

మరోవైపు ఆరో తరగతినుంచి తొమ్మిదో తరగతి వరకు నిర్వహిస్తున్న త్రీ ఆర్ ప్రోగ్రాం వల్ల కూడా విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నారు. త్రీ ఆర్ ప్రోగ్రాం నిర్వహణలో ఉపాధ్యాయులు బిజీగా ఉండడంతో ఆటల షెడ్యూల్ సిద్ధం చేయలేకపోతున్నారు. అటు నిధులు లేకపోవడం, ఇటు త్రీ ఆర్ ప్రోగ్రాంతో ఎస్‌జీఎఫ్ క్రీడల నిర్వహణ సందిగ్ధంలో పడిపోయింది. క్రీడల నిర్వహణకు అడ్డంకులు లేకుండా ప్రణాళిక తయారు చేయాలని క్రీడాకారులు కోరుతున్నారు.

### నిధులు కేటాయించాలి



మండల స్థాయిలో క్రీడోత్సవాల నిర్వహణకు ప్రభుత్వం నిధులు కేటాయించాలి. దీంతో క్రీడలను విజయవంతంగా నిర్వహించడానికి అవకాశం ఉంటుంది. నిధులు ఉంటే ఏర్పాట్లు బాగా జరిగి క్రీడాకారులు చురుకుగా పాల్గొంటారు. కొంత కాలంగా ప్రభుత్వం నిధులు విడుదల చేయడం లేదు. దాతలు, ప్రజాప్రతినిధుల సహకారంతో ఎస్‌జీఎఫ్ క్రీడలను నిర్వహిస్తున్నాం. – నర్సింహారెడ్డి, పీఈటీ, దోమకొండ

### క్రీడాపోటీలు నిర్వహించాలి



ఎస్‌జీఎఫ్ క్రీడల నిర్వహణకు సర్కారు నిధులు ఇవ్వడం లేదు. రెండేళ్ల క్రితం దాతల సహకారంతో మండల కేంద్రంలో పోటీలు నిర్వహించారు. గతేడాది దాతలు లేరని క్రీడాపోటీలు నిర్వహించలేదు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఆటలు ఆడలేకపోతున్నాం. సర్కారు స్పందించి ఆటలను ప్రోత్సహించాలి.

– భరత్,
పదో తరగతి విద్యార్థి, దోమకొండ

### విద్యార్థులను ప్రోత్సహించడం లేదు



ఇక్కడ చాలామంది కబడ్డీ, అథ్లెటిక్స్ బాగా ఆడతారు. అయితే ఎస్‌జీఎఫ్ క్రీడలను నిర్వహించకపోవడం వల్ల వారి ప్రతిభ వెలికి రావడం లేదు. సర్కారు నిధులు ఇవ్వడం లేదని, దాతలు సైతం ముందుకు రాకపోవడంతో పోటీలు పెట్టడంలేదని టీచర్లు చెబుతున్నారు. ప్రభుత్వం ఆటలకు ప్రాధాన్యత ఇవ్వాలి.

– సాయిచరణ్,
పదో తరగతి విద్యార్థి, దోమకొండ

# మూగజీవాల మరణమృదంగం

- రోడ్డు ప్రమాదాలకు గురవుతూ..
- జిల్లాలో ఏటా 200పైగా మృత్యువాత
- వాహనాల వేగం, మూలమలుపులే కారణం
- నివారణ చర్యలు చేపట్టని అటవీశాఖ
- తరిగిపోతున్న వన్యప్రాణులు

**మద్నూర్(జుక్కల్):** రోడ్లపై నిత్యం మూగ జీవాల మరణమృగందం తాండవిస్తోంది. రోజుకో చోట జిల్లాలో రోడ్లపై వన్యప్రాణులు బలవుతున్నాయి. వాహనాల అతివేగం, రహదారులపై ఉన్న మూలమలుపులే కారణమని తెలుస్తోంది. అయితే అటవీశాఖాధికారులు మాత్రం నివారణ చర్యలు చేపట్టలేకపోతున్నారు. దీంతో జింకలు, నెమళ్లు, అడవిపందులు మృత్యువాత పడుతున్నాయి. కామారెడ్డి జిల్లాలో ఏటా 200పైగా వన్యప్రాణులు రోడ్డు ప్రమాదాల్లో మృతిచెందుతున్నాయని అటవీశాఖ సిబ్బంది చెబుతున్నారు. దీనికితోడు గ్రామాల్లో కొందరు అక్రమార్కులు వన్యప్రాణులను వేటాడి బహిరంగంగా మాంసాన్ని విక్రయిస్తున్నారు.


మద్నూర్ వద్ద రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన జింక(ఫైల్)

**మేత, నీరు లభించకనే..**

అడవిలో తాగునీరు, మేత లభించక వన్యప్రాణులు జనావాసాల్లోకి వస్తున్నాయి. పంట పొలాల్లో పెసర, మినుము, సోయా పంటలు పచ్చగా ఉండడంతో జింకలు, నెమళ్లు వస్తున్నాయి. కొన్నిసార్లు పంటల్లో మేసేందుకు రోడ్డు దాటుతున్నాయి. ఈ క్రమంలో వాహనాలు ఢీకొని మృతి చెందుతున్నాయి. అటవీశాఖ అధికారులు మృతిచెందిన వన్యప్రాణుల పోస్టుమార్టం కోసం మాత్రం వస్తున్నారు.

**నివారణ చర్యలు చేపట్టాలి...**

రోడ్ల వెంట అటవీశాఖ అధికారులు నివారణ చర్యలు చేపడితే వన్యప్రాణులను రోడ్డు ప్రమాదాల బారి నుంచి కాపడవచ్చు. అటవీ ప్రాంతాల్లో రోడ్ల వెంట వన్యప్రాణులు ఉన్నాయని హెచ్చరిక బోర్డుల ఏర్పాటు, చిన్నచిన్న స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటుతో వాహనాల వేగం తగ్గుతుంది. మద్నూర్ మండలం మేనూర్ వద్ద జింక, బైక్ ఢీకొన్న ఘటనలో జింక మృతి చెందగా, ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. మద్నూర్ శివారులో నెమలిని వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందింది. బిచ్కుంద మండలం జగన్నాథ్‌పల్లి శివారులో జాతీయ రహదారిపై పలుమార్లు జరిగిన ప్రమాదాల్లో వన్యప్రాణులు బలయ్యాయి.

**రోడ్లపైనే ఎక్కువ చనిపోతున్నాయి**



లచ్చన్ గేటు వద్ద జాతీయ రహదారిపై నిత్యం రోడ్డు ప్రమాదాల్లో జింకలు, నెమళ్లు, కోతులు మృతి చెందున్నాయి. అడవుల్లోంచి పంట పొలాలకు రోడ్డు దాటి వస్తుండగా చనిపోతున్నయి. ఈ విషయంలో అటవీశాఖ అధికారులు, సిబ్బంది పట్టించుకోవడం లేదు.

– రాములు, మద్నూర్

**వన్యప్రాణులను కాపాడాలి**



తరిగిపోతున్న వన్యప్రాణులను కాపాడాల్సిన బాధ్యత అటవీ అధికారులకు ఉంది. రోడ్ల వెంట జింకలు, నెమళ్లు, కోతులు ఉన్నాయని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తే బాగుంటుంది. దీంతో వాహనదారులు తమ వాహనాల వేగాన్ని తగ్గింకోవడమే కాకుండా వారి ప్రాణాలు కూడా సురక్షతంగా ఉండే అవకాశాలున్నాయి.

– షబ్బీర్ పటేల్, సుల్తాన్‌పేట్

**హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తాం**

కొన్ని ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాల్లో చాలా వరకు వన్య ప్రాణులు మృత్యువాత పడుతున్నాయి. ఈ విషయమై డివిజనల్ ఫారెస్ట్ అధికారులకు, సిబ్బంది రోడ్డు వెంట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. త్వరలో బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చూస్తాం.

– బాలమణి, డీఎఫ్‌వో, కామారెడ్డి

## ఎత్తిపోయిన బోర్లు.. ఎండిన పంట

### మనస్తాపంతో రైతు ఆత్మహత్య

**డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్):** వేసిన మూడు బోర్లు ఎత్తిపోయాయి. సాగు చేసిన పంట ఎండిపోయింది. ఇక చేసేదేమి లేదనుకున్నాడేమో ఓ రైతు మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నాడు. మండలంలోని దూస్‌గాంకు చెందిన రైతు రాయనడిపి గంగారాం(62) ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్‌ఐ కట్టా నరేందర్‌రెడ్డి తెలిపారు. గంగారాం చుట్టు పక్కల ఉన్న పంట పొలాల్లో వేసిన బోర్లు నీళ్లు బాగానే పోస్తున్నాయి. గంగారాం చేనులో ఉన్న మూడు బోరు మోటార్లు మాత్రం ఎత్తిపోయాయి. ఇటీవల కొత్తగా వేసిన బోరులో నీళ్లు పడలేదు. దీంతో రెండేళ్లుగా నీళ్లలేక పంటలు పండడంలేదు. మంగళవారం పొలం వద్దకు వెళ్లిన గంగారాం తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. అక్కడే ఉన్న చెట్టుకు తన కండువాతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన కుటుంబీకులు దుఃఖంలో మునిగిపోయారు. మృతుడికి భార్య సాయమ్మ, ఇద్దరు కొడుకులు, కూతురు ఉన్నారు. కొడుకులిద్దరు బతుకు దెరువు కోసం గల్ఫ్‌కు వెళ్లారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

## గల్లంతైన దేవిసింగ్ మృతదేహం లభ్యం

**గాంధారి(ఎల్లారెడ్డి):** మండలంలోని దుర్గం జీపీ పరిధిలో గల లొంకతండా వాగులో శనివారం గల్లంతైన తేజావత్ దేవిసింగ్(35) మృతదేహం గుజ్జుల్ డ్యామ్‌లో మంగళవారం లభ్యమైంది. మూడు రోజులు గా తహసీల్దార్ ఎస్వీ లక్ష్మణ్ పర్యవేక్షణలో పోలీసులు, రెస్క్యూ టీం సభ్యులు గుజ్జుల్ డ్యామ్‌లో గాలించారు. మృతదేహం కుళ్లి పోవడంతో డ్యామ్ వద్దనే పోస్టుమార్టం నిర్వహించి కుటుంబీకులకు అప్పగించారు. అంత్యక్రియంలో జెడ్పీటీసీ తానాజీరావు, గాంధారి సర్పంచ్ సత్యం, కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డి నియోజకవర్గం ఇన్‌చార్జి నల్లమడుగు సురేందర్ తండాను సందర్శించి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. మృతుడి కుటుంబ సభ్యులకు రూ.10 నగదును సురేందర్ అందజేశారు.

# ఉపాధి కూలి డబ్బుల చెల్లింపుల్లో జాప్యం వద్దు

- రైతులకు ఉపయోగపడే పనులు చేపట్టాలి
- జెడ్పీ చైర్మన్ దఫేదార్ రాజు

**సుభాష్‌నగర్(నిజామాబాద్ అర్బన్):** ఉపాధిహామీ పథకంలో పనులు చేసిన కూలీలకు డబ్బులు చెల్లింపుల్లో జాప్యం చేయవద్దని జెడ్పీ చైర్మన్ దఫేదార్ రాజు అన్నారు. మంగళవారం జెడ్పీ స్థాయీ సంఘం సమావేశం కమిటీ చైర్మన్ దఫేదార్ రాజు అధ్యక్షతన జరిగింది. డ్వామా, మైన్స్, జిల్లా పంచాయతీ శాఖల అధికారులు నివేదికలు విన్పించారు. అనంతరం జెడ్పీ చైర్మన్ మాట్లాడారు. ఉపాధి పనులను గుర్తించడంలో ఎఫ్‌ఏలు కీలకపాత్ర పోషించాలన్నారు. ప్రజలు, రైతులకు ఉపయోగపడే పంట కాల్వల పనులను చేపట్టాలన్నారు. వర్షాలు కురిసి చెరువులు నిండుతున్నా కాలువలు సక్రమంగా లేక నీరు వృథాగా పోతుందన్నారు. నాలుగు నెలల నుంచి డబ్బులు ఇవ్వక తమ దృష్టికి తెస్తున్నారన్నారు. 750 జాబ్‌కార్డులకు ఒక ఎఫ్‌ఏ ఉండాలని, వేల కార్డులకు ఒక్కరే ఉంటున్నారని, అవసరమైతే ఎఫ్‌ఏలను నియమించాలని గాంధారి జెడ్పీటీసీ తానాజీరావు అధికారులను కోరారు. నిబంధనల ప్రకారం ఇప్పుడు నియామకాలు లేవని, ప్రభుత్వానికి నివేదిస్తామని అధికారులు సమాధానమిచ్చా రు. ప్రభుత్వ పనులకు సైతం ఇసుక ఇవ్వాలని, మొరం తరలింపులకు అనుమతులు ఇవ్వవద్దని చైర్మన్ రాజు ఆదేశించారు. మైన్స్ శాఖ నుంచి రూ.79లక్షలు సీనరేజీ బకాయిలు జమ చేసినా జెడ్పీకి బదిలీ కాలేవన్నారు. తండాలను జీపీలుగా మార్చేందుకు గతంలో నిజామాబాద్‌లో 47, కామారెడ్డిలో 64 తండాలకు ప్రతిపాదనలు పంపించామని డీపీవో కృష్ణమూర్తి తెలిపారు. బీదర్‌కు ఆర్టీసీ బస్సులు పెంచాలని, కామారెడ్డి నుంచి గాంధారి మీదుగా బడాపహాడ్, బాన్సువాడకు బస్సుల సంఖ్యను పెంచాలని సభ్యులు సూచించారు. జెడ్పీటీసీలు లక్ష్మి, మాధవరావు దేశాయ్, జెడ్పీ సీఈవో గోవింద్ నాయక్, అధికారులు పాల్గొన్నారు.


సమావేశంలో చైర్మన్ రాజు, వైస్ చైర్‌పర్సన్ సుమన

**అనర్హులకు 'యంత్రలక్ష్మి': వైస్ చైర్‌పర్సన్**

రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన రైతులకు యంత్రలక్ష్మిలో సబ్సిడీపై ట్రాక్టర్లను జిల్లాలో అనర్హులకు అందిస్తున్నారని జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ గడ్డం సుమన అన్నారు. వ్యవసాయం స్థాయీ సంఘం సమావేశం ఆమె అధ్యక్షతన జరిగింది. ఆమె మాట్లాడుతూ డ్రా పద్ధతిన లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేశారని, మిగిలినవారికి కూడా త్వరలోనే పంపిణీ చేపట్టాలన్నారు. జిల్లాలో 660 చెరువుల్లో చేప పిల్లలను వదలనున్నామన్నారు. సమావేశానికి గైర్హాజరైన లీడ్ బ్యాంక్ మేనేజర్, రెడ్‌క్యాప్ పీడీలకు మెమోలు జారీ చేయాలని జెడ్పీ సీఈవోకు చైర్మన్ రాజు ఆదేశించారు.

**ల్యాండ్ రికార్డ్ అధికారిపై ఆగ్రహం**

కామారెడ్డి జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డ అధికారి శ్రీనివాస్‌పై జెడ్పీ చైర్మన్ రాజు ఆగ్రహించారు. ప్రజల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని, తమకే సరైన స్పందన ఇవ్వకపోతే ఇక సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. మరొకసారి ఇలా చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. జెడ్పీటీసీలు బిల్ల సరోజిని, సామెల్ చిన్నబాలి, అధికారులున్నారు.

## పాపం.. పసికందు

**వర్ని(బాన్సువాడ):** మండలం కేంద్రంలోని మార్కెట్ రోడ్డుపై అప్పుడే పుట్టిన ఆడ శిశువు మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. మంగళవారం తెల్లవారుజామున మండల కేంద్రంలోని ప్రభుత్వ, లేదా ప్రైవేటు ఆస్పత్రికి గర్భిణిని తీసుకెళ్తుండగా రోడ్డు పక్కన ప్రసవించిన ఆనవాళ్ల ఆధారంగా తెలుస్తోంది. మాయ అలాగే ఉంది. పసి బిడ్డ బొడ్డు కూడా కోయలేదు. కర్కశ తల్లి పసికందును రోడ్డు పక్కనే వదిలేసి వెళ్లిపోయింది. వివాహేతర సంబంధం, నెలలు నిండక ముందే ప్రసవం కావడంతో మృతి చెందిన బిడ్డ జన్మించి ఉండవచ్చునని స్థానికులు అంటున్నారు. అయితే పోలీసులు పసికందు మృతదేహాన్ని బోధన్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. వీఆర్‌వో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్టు ఎస్‌ఐ అంజయ్య తెలిపారు.

## బాలిక వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

**నవీపేట(బోధన్):** మండలంలోని ఫతేనగర్‌లో మంగళవారం నిర్వహించనున్న అదే గ్రామానికి చెందిన బాలిక వివాహాన్ని అధికారులు అడ్డుకున్నారు. గ్రామానికి చెందిన రహీమొద్దీన్‌కు ఇదివరకే పెళ్లైంది. భార్య, కూతురు, కుమారుడు ఉన్నాడు. ఇటీవలే దుబాయ్ నుంచి స్వగ్రామానికి వచ్చాడు. మళ్లీ మంగళవారం దుబాయ్‌కు వెళ్లాల్సి ఉండగా బాలికను పెళ్లి కి ముహూర్తం ఉండడంతో వాయిదా వేసుకున్నాడు. గ్రామానికి చెందిన ఒకరు 1098 హెల్ప్‌లైన్‌కు దీనిపై ఫిర్యాదు చేశాడు. స్పందించిన ఐసీడీఎస్ అధికారి శివ, సూపర్‌వైజర్ రాధిక, ఏఎస్‌ఐ కుద్దూస్ చేరుకుని వివాహాన్ని అడ్డుకున్నారు. బాలిక తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించారు.

## దుబాయిలో అన్నారం వాసి మృతి

**నందిపేట(ఆర్మూర్):** మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన కడూరం పోశన్న(55) అనే వ్యక్తి ఐదు రోజుల క్రితం దుబాయిలో మృతి చెందాడు. కుటుంబీకులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పోశన్న కొన్నేళ్ల క్రితం బతుకు దెరువు కోసం దుబాయి వెళ్లాడు. ఎప్పటిలాగే ఐదురోజుల కింద పనికి వెళ్లి సాయంత్రం నివాసపు గదికి తిరిగి వచ్చిన అనంతరం బీపీ ఎక్కవ తక్కువతో అపస్మారకస్థితికి చేరాడు. దీంతో సహచరులు పోశన్నను సమీపంలోకి ఆస్పత్రికి తీసుకువెళ్లేలోపు మరణించాడు. మృతుడికి భార్య, కూతురు ఉన్నారు. ప్రభుత్వం చర్యలు తీసుకుని మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకురావాలని కుటుంబీకులు కోరుతున్నారు.

## చోరీ కేసులో ఇద్దరి అరెస్టు

**నిజాంసాగర్(జుక్కల్):** మండలంలోని తున్కిపల్లితండాకు చెందిన అంగన్‌వాడీ టీచర్ రమావత్ లత ఇంట్లో ఈనెల 4న చోరీకి పాల్పడిన సంఘటనలో మంగళవారం ఇద్దరు నిందితులు బాలమణి, మల్లయ్యను అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ అంతిరెడ్డి తెలిపారు. అంగన్‌వాడీ టీచర్ లత ఇంట్లో రాజు చోరీకి పాల్పడ్డారన్నారు. చోరీ చేసిన బంగారు నగలు, నగదును ఎత్తుకెళ్లిన రాజు వాటిని తన తల్లి బాలమణికి అప్పగించాడన్నారు. ఈ విషయమై విచారణ చేపట్టగా నిందితుడు రాజు నేరాన్ని అంగీకరించాడన్నారు. ఈ మేరకు బాలమణి, మల్లయ్య వద్ద 2.5 తులాల బంగారు నగలు, రూ.26 వేల నగదును స్వాధీనం చేసుకున్నానని తెలిపారు. కార్యక్రమంలో వీఆర్వో సరిత, కానిస్టేబుళ్లు ప్రసాద్, ఓంకార్ ఉన్నారు.

## డ్రంకెన్ డ్రైవ్‌లో రెండు రోజుల జైలు

**కామారెడ్డి క్రైం:** పట్టణంలోని ఇందిరానగర్‌కాలనీకి చెందిన నామాల జనార్దన్ అనే వ్యక్తికి మద్యం సేవించి వాహనం నడిపినందుకు కామారెడ్డి మొబైల్‌కోర్టు రెండురోజుల జైలు శిక్ష విధించినట్లు పట్టణ ఎస్‌హెచ్‌వో శ్రీధర్‌కుమార్ మంగళవారం తెలిపారు. రూ.2 వేల జరిమాన విధించినట్లు తెలిపారు. మూడు రోజుల క్రితం పట్టణంలో నిర్వహించిన వాహనాల తనిఖీల్లో డ్రంక్‌అండ్‌డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.

**నలుగురు అరెస్టు..**

**మద్నూర్(జుక్కల్):** మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన డ్రంకన్ డ్రైవ్ తనిఖీలలో భాగంగా నలుగురిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ కాశీనాథ్ తెలిపారు. జాతీయ రహదారిపై వాహనాల తనిఖీలో భాగంగా డ్రంకెన్ డ్రైవ్ చేపట్టామన్నారు. వాహనాలు నడిపే సమయంలో మద్యం సేవించరాదని, రోడ్డు ప్రమాదాల బారిన పడవద్దన్నారు.

## వాతావరణం

రానున్న 24 గంటల్లో ఒడిశా, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, తూర్పు, పశ్చిమ తీర ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్ గంగా పరివాహక ప్రాంతాలు, జార్ఖండ్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, తూర్పు రాజస్తాన్, దక్షిణ హరియాణా, ఢిల్లీల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో కూడా అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తాయి.

### నిజామాబాద్ వాతావరణం

| గరిష్ఠం | కనిష్ఠం |
|---|---|
| 35.6° | 24.8° |

### జాతీయం

| నగరం | గరిష్ఠ | కనిష్ఠ |
|---|---|---|
| ఢిల్లీ | 35.1 | 28.5 |
| కోల్‌కతా | 32.7 | 27.3 |
| బెంగళూరు | 28.0 | 21.1 |
| ముంబై | 31.3 | 22.2 |
| చెన్నై | 31.8 | 27.3 |

### పట్టణ వాతావరణం

| పట్టణం/జిల్లా | గరిష్ఠ/కనిష్ఠ | పట్టణం/జిల్లా | గరిష్ఠ/కనిష్ఠ |
|---|---|---|---|
| ఒంగోలు | 36.9/25.3 | కర్నూలు | 34.0/24.8 |
| గుంటూరు | 35.6/24.8 | రాజమండ్రి | 34.0/24.5 |
| విజయవాడ | 35.4/25.2 | నల్లగొండ | 33.6/26.0 |
| నెల్లూరు | 35.1/26.1 | శ్రీకాకుళం | 33.1/26.0 |
| ఖమ్మం | 34.8/22.0 | విజయనగరం | 33.1/26.0 |
| వరంగల్ | 34.6/25.0 | హైదరాబాద్ | 32.9/23.1 |
| అనంతపురం | 34.6/24.5 | రంగారెడ్డి | 32.9/23.1 |
| కాకినాడ | 34.4/26.5 | విశాఖపట్నం | 32.3/26.8 |
| తిరుపతి | 34.4/24.0 | మహబూబ్‌నగర్ | 32.3/23.6 |
| కడప | 34.3/25.0 | కరీంనగర్ | 31.8/23.5 |
| చిత్తూరు | 34.3/24.0 | నిజామాబాద్ | 30.6/22.5 |
| ఏలూరు | 34.0/27.5 | మెదక్ | 30.4/20.5 |
| తాడేపల్లిగూడెం | 34.0/27.5 | ఆదిలాబాద్ | 29.6/20.8 |

## బుల్లితెర

www.sakshi.com

### సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 ఎలక్షన్ డే
ఉ.09.30 ఎలక్షన్ డే
ఉ.10.00 ఎలక్షన్ డే
ఉ.10.30 ఎలక్షన్ డే
మ.02.30 ఎలక్షన్ డే
సా.04.30 ఎలక్షన్ డే
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

### టీవీలో ఈరోజు సినిమాలు




**జెమిని మూవీస్**
ఉ.07.00 అయ్యప్ప దీక్ష
ఉ.09.30 స్నేహగీతం
మ.12.00 రగడ
మ.03.00 నా ఇష్టం
రా.09.00 ఇడియట్



**మూవీస్ నౌ**
ఉ.06.30 ల్యాండ్ ఆఫ్ ద డెడ్
ఉ.08.20 ద బౌర్న్ అల్టిమేటం
ఉ.10.30 బిగ్ హీరో 6
మ.02.25 యాంట్-మ్యాన్
సా.06.25 సూపర్‌మ్యాన్ 3




**హెచ్‌బీవో**
ఉ.06.16 ప్యాసింజర్ 57
ఉ.09.25 ఫూల్స్ గోల్డ్
ఉ.11.28 స్టెప్ అప్
సా.06.55 10,000 బి.సి.
రా.09.00 గెట్ స్మార్ట్



**స్టార్ గోల్డ్**
ఉ.09.30 చాందినీ చౌక్ టు చైనా
మ.12.45 కృష్ణా కాటేజ్
మ.03.30 ప్రేమ్ రతన్ ధన్ పాయో
సా.06.55 సింగం
రా.10.00 విధ్వంసక్:ద డెస్ట్రాయర్



**మా మూవీస్**
ఉ.07.00 మళ్లీ మళ్లీ ఇది రానిరోజు
ఉ.09.00 మాస్
మ.12.00 జోకర్
మ.03.00 అల్లరి బుల్లోడు
సా.05.00 100% లవ్



**జీ సినిమా**
ఉ.04.45 క్యోం! హో గయా నా
ఉ.07.57 ఫటా పోస్టర్ నిఖ్‌లా హీరో
మ.02.45 ఆర్జూ
సా.06.05 మేరా బద్లా: రివెంజ్
రా.09.00 ఇంటర్నేషనల్ రౌడీ

## ఫొటో, వీడియోగ్రఫీ

| కామారెడ్డి | ఫోన్ నెంబర్ |
|---|---|
| ఉమా | 9848055488 |
| సరస్వతి | 9849324250 |
| నవీన్ | 9397312123 |
| ప్రశాంత్ | 9963584001 |
| న్యూ జ్యోతి | 8500401614 |
| వాసు | 9440378807 |
| సాయి | 9849207348 |
| సాయిప్రభు | 9849232620 |
| శ్రీ సాయి | 9866261699 |
| మంజూ | 9866262131 |
| నితీన్ | 9951659594 |
| వెన్నెల | 9440024483 |
| వాణి | 9440828110 |
| నటరాజ్ | 9989275581 |
| ఇండియన్ | 9848923830 |
| ఉదయ్ | 9440104047 |
| సుస్వాగతం | 9704275038 |
| అనిల్ | 9397310334 |
| జీనియస్ | 9908225065 |
| ఓం సాయి | 9866824959 |
| వరలక్ష్మి | 9441202939 |
| తిరుమల | 9000666577 |
| అక్షయ్ | 9200008328 |
| లహరి | 9912383246 |
| శ్రీనివాస | 9440414247 |
| న్యూ ఫ్యాషన్ | 9989173607 |
| వైకేకే | 9000003117 |
| సాయి ప్రణీత్ | 9848590105 |
| సిరివెన్నెల | 9948780506 |
| విజయలక్ష్మి | 9603263225 |
| వాసవీ | 9949730386 |
| మహావీర్ | 9440606177 |
| రాజ్ | 9866516539 |
| వెంకటేశ్వర | 9032595702 |

**ఎల్లారెడ్డి**

| | |
|---|---|
| భీమ్‌రావు | 9441027884 |
| వాసవి | 9440573679 |
| అక్బర్ | 9949871509 |
| త్యార్ల ప్రసాద్ | 9440551545 |
| కార్తీక్ | 9959504067 |

**నందిపేట**

| | |
|---|---|
| సుధా | 9912157590 |
| శివమ్ | 9666788080 |
| సెవన్ స్టార్ | 9912770070 |
| రాజు | 9059233386 |
| రాము | 9948930403 |
| పాపులర్ | 9989814143 |
| నవీన | 9063912052 |
| గణేష్ | 9030509431 |
| బజ్జు | 9666961138 |
| జ్యోతి | 9866775929 |

**నిజామాబాద్**

| | |
|---|---|
| భవాని | 99634 65531 |
| మౌనిక | 99495 33321 |
| కలర్ ఫొటోగ్రఫీ | 98664 97196 |
| వంశీ స్టూడియో | 99491 90000 |
| రెయిన్‌బో | 98488 57070 |
| సాయిశ్రీ | 94400 38144 |
| జెఎస్‌ఆర్ | 94400 38125 |
| జీఎంఎస్ | 92472 84144 |
| వీడియోలైట్ | 98480 71715 |
| బృందావన్ | 98480 16678 |
| పూర్ణ | 98660 68123 |
| సతీష్ | 98669 70735 |
| రాజా | 90302 15425 |
| మురళి | 98491 05672 |
| శ్రావణ్ | 98484 89986 |
| నర్సారెడ్డి | 90003 77707 |

**బోధన్**

| | |
|---|---|
| రాము | 97005 03050 |
| భరత్ | 97056 96960 |
| సోమ్ శంకర్ | 96400 12915 |
| శ్రీకాంత్ | 95509 13885 |
| సాయిలు | 77939 28324 |
| మురళి | 770261 0556 |
| మీరాబాయి | 99599 22039 |
| చంద్రకాంత్ | 99516 48024 |
| బాలాజీ | 98666 93024 |
| భాను | 9704742329 |
| ఆశీశ్‌రెడ్డి | 96662 30133 |
| రవి | 98669 49252 |
| నరేందర్ | 97044 76692 |
| భాగ్య | 94902 09028 |
| శోభన్ | 99483 15040 |
| అబ్దుల్లా | 81213 72848 |
| ఆర్.కే. రుక్మోద్దిన్ | 96031 67524 |
| ప్రకాష్ | 83412 20123 |

## కేటరింగ్

**నిజామాబాద్**

| | |
|---|---|
| విశ్వనాథ్ | 9704749552 |
| చంద్రకాంత్ | 9866423383 |
| మోహన్ | 9848135537 |
| నరేందర్ | 9951200247 |
| రాజు | 9963991610 |
| తిమ్మన్న | 9848530412 |
| తిరుపతి | 9849437704 |
| బాలాజీ | 9849104870 |
| వినోద్ | 9848054875 |
| శ్రీవర్ష | 9293111000 |
| శ్రీ విజయలక్ష్మి | 9949232575 |
| లక్ష్మీకాంత్ | 9290991421 |
| మహేశ్ | 9347399477 |
| విజయ్‌కుమార్ | 9849028434 |
| నాగరాజు | 9848951310 |
| సాయి | 9989151306 |
| సంతోష్ | 9297053597 |

## డీజే సౌండ్స్..

**నిజామాబాద్**

| | |
|---|---|
| శక్తి సౌండ్స్ | 9440397601 |
| రాము సౌండ్స్ | 9705290195 |
| థండర్ డీజే | 9030580699 |
| ఆర్‌ఎస్ సౌండ్ | 9989378618 |
| అంబికా సౌండ్ | 9396430004 |
| అల్ఫా సౌండ్ | 9440702014 |
| శివాణి సౌండ్ | 9959966663 |
| జ్యోతి ఎలక్ట్రికల్స్ | 9603712288 |
| రామ్‌జీ డీజే | 9032940406 |
| సిటీ సౌండ్ | 9392534495 |
| ఫైన్ సౌండ్ | 9848468691 |
| ఫేమస్ | 9440438817 |
| అఫ్రోజ్ సౌండ్ | 9440821727 |
| మెగా సౌండ్ | 9849410400 |
| భారత్ సౌండ్ | 9948511041 |
| దేవి సౌండ్ | 9959527360 |

**బోధన్**

| | |
|---|---|
| వాల్మీకి డీజే, | 98489 87428 |
| ఓం డీజే, అఖిల్ | 93933 34155 |
| మాస్టర్ డీజే | 93953 83330 |
| సుమన్ డీజే | 94403 91357 |
| హనీ డీజే, నరేశ్ | 99484 38112 |
| భరత్ డీజే | 77994 42203 |
| జల్లు డీజే | 96667 58533 |

**డిచ్‌పల్లి**

| | |
|---|---|
| ఎస్‌ఆర్ డీజే | 9032713202 |
| రాయల్ డీజే | 8519960092 |
| సెవెన్స్‌హిల్స్ డీజే | 9908385387 |
| ప్రసాద్ డీజే, ధర్పల్లి | 9440899421 |

## బ్యాండ్ మేళాలు, నాదస్వరం

**కామారెడ్డి**

| | |
|---|---|
| బాబా | 9948554121 |
| నేషనల్ | 9397323234 |
| హిందూస్తాన్ | 9848610915 |
| వెంకటేశ్వర | 9848307838 |
| వెంకటేశ్వర | 9397333369 |

**ఎల్లారెడ్డి**

| | |
|---|---|
| మణికంఠ | 8498985108 |
| శ్రీను (గండిమాసానిపేట్) | 9666960621 |

## తిరుమల సమాచారం

తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ బాగా తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 5 కంపార్టుమెంట్లు మాత్రమే నిండాయి.

**సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం :**

**గదుల వివరాలు:**

| | | |
|---|---|---|
| ఉచిత గదులు | – | 3 ఖాళీ ఉన్నాయి |
| రూ.50 గదులు | – | 15 ఖాళీ ఉన్నాయి |
| రూ.100 గదులు | – | 25 ఖాళీ ఉన్నాయి |
| రూ.500 గదులు | – | 10 ఖాళీ ఉన్నాయి |

**సేవలు**

| | | |
|---|---|---|
| సహస్రదీపాలంకరణ సేవ | – | 250 ఖాళీ ఉన్నాయి |
| వసంతోత్సవం | – | 200 ఖాళీ ఉన్నాయి |
| ఆర్జిత బ్రహ్మోత్సవం | – | 230 ఖాళీ ఉన్నాయి |
| బుధవారం ప్రత్యేక సేవ | : | సహస్రకలశాభిషేకం |



## బాసర ఆలయ సమాచారం

**బాసర :** అన్నదానం రోజు 12.30 గంటలకు ప్రారంభం

**శ్రీసరస్వతీ అమ్మవారి ఆలయంలో నిత్యపూజలు..**

**దర్శన వేళలు**

**ఉదయం :** 04.00 దేవాలయం తెరుచుట, 07.30 గం॥ వరకు శ్రీ అమ్మవారి అభిషేకం, అలంకరణ, హారతి, ప్రసాదాల వితరణ 07.30–12.30గం వరకు సర్వదర్శనం

**మధ్యాహ్నం:** 12గం॥–12,30 గ॥ వరకు నివేదన హారతి, 12.30 నుండి 2 వరకు ద్వారబంధనం, 2 గంటల నుంచి 6 గంటల వరకు సర్వదర్శన, ఇతర పూజలు


**సాయంత్రం :** 6.30నుంచి ప్రదోషపూజ, 10.30 గంటలకు మహా– హారతి తీర్థప్రసాదం, ద్వారబంధనం, ఇతర పూజలు

**అమ్మవారి ఆలయంలో ముఖ్య పండుగలు**

శ్రీవ్యాసపౌర్ణమి–దసరా నవరాత్రోత్సవాలు
శ్రీ వసంత పంచమి – మహాశివరాత్రి

**ఫోన్ నంబర్లు ....**

| | |
|---|---|
| గదుల కొరకు | 08752–255503 |
| ఈవో కార్యాలయం | 255550 |
| కార్యనిర్వహణాధికారి | 255903 |
| రైల్వేస్టేషన్ | 255504 |
| పోలీస్ స్టేషన్ | 255120 |
| వైశ్యసత్రం | 255521 |
| బ్రాహ్మణ సత్రం | 255522 |



## భవిష్యం

**మేషం:** పనుల్లో జాప్యం. ఆరోగ్యసమస్యలు. దూరప్రయాణాలు. సోదరులతో విభేదాలు. శ్రమ తప్ప ఫలితం ఉండదు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

**వృషభం:** బంధువర్గం నుంచి ఒత్తిడులు. ఆధ్యాత్మిక చింతన. పనులు ముందుకు సాగవు. ప్రయాణాల్లో మార్పులు. దైవదర్శనాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.



**మిథునం:** నూతన వ్యక్తుల పరిచయం. శుభవార్తలు వింటారు. కొత్త విషయాలు తెలుస్తాయి. విద్యార్థుల కలలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

**కర్కాటకం:** శ్రమ తప్పకపోవచ్చు. కొన్ని వ్యవహారాలు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఆకస్మిక ప్రయాణాలు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

**సింహం:** సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. సేవలకు గుర్తింపు రాగలదు. ఆహ్వానాలు అందుతాయి. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

**కన్య:** రుణదాతల ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువులతో తగాదాలు. అనారోగ్యం. ఊహించని ప్రయాణాలు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

**తుల:** ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం. ఆస్తి విషయాలలో ఒప్పందాలు. వాహనయోగం. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఒడిదుదుకులు తొలగుతాయి.

**వృశ్చికం:** చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. పలుకుబడి పెంచుకుంటారు. విద్య, ఉద్యోగావకాశాలు పొందుతారు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.

**ధనుస్సు:** పనుల్లో ఆటంకాలు. దుబారా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. దూరపు బంధువుల కలయిక. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

**మకరం:** ఆదాయానికి మించి ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. పనులలో ఆటంకాలు. స్నేహితులతో కలహాలు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

**కుంభం:** శుభకార్యాలలో పాల్గొంటారు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలలో పురోభివృద్ధి. ఉద్యోగులకు ఒత్తిడులు తొలగుతాయి.

**మీనం:** చిరకాల మిత్రులను కలుసుకుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. వాహనయోగం. వ్యాపారాలు సజావుగా సాగుతాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

– సింహంభట్ల సుబ్బారావు



కామారెడ్డి రూరల్: పట్టణంలోని ఎస్ఎస్ఆర్ కాలనీ రోడ్డు నెంబర్ 5లో కొత్తసాయిబాబా ఆలయం ప్రాంతంలో చెత్త చెదారంతో మురికి కాలువ నిండిపోయి కల్వర్టు వద్ద మురికి నీరు ప్రవాహం ఆగిపోయింది. చుట్టు పక్కల ఉన్న ప్లాట్లలోకి నీరు వస్తుంది.

**వాట్సాప్ చేయండి..**

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫోటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

**మా ఫోన్ నెంబర్ : 94942 60200**

# మంత్రి పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

**ప్రభుత్వవిప్ గంపగోవర్ధన్**



పంచాయతీ భవనాన్ని పరిశీలిస్తున్న ప్రభుత్వవిప్ గంపగోవర్ధన్



విప్‌ను కలిసిన అడ్లూర్ గ్రామస్తులు

**భిక్కనూరు :** మండల కేంద్రంలో నూతనంగా నిర్మించి న గ్రామపంచాయితీ భవనాన్ని ప్రభుత్వవిప్ గంపగోవర్ధన్ మంగళవారం పరిశీలించారు. ఈనెల 24న ఈ భవన ప్రారంభోత్సవానికి పంచాయితీరాజ్ శాఖ మంత్రి జూపల్లి క్రిష్ణారావు, వ్యవసాయ శాఖ మంత్రి పో చారం శ్రీనివాస్‌రెడ్డి హాజరవుతున్నందున ఏర్పాట్లను పరిశీలించారు. జెడ్పీటీసీ నందరమేశ్, ఎంపీపీ సుదర్శన్, మార్కెట్ కమిటీ చైర్మన్ అమృత్‌రెడ్డి, ఉపసర్పంచ్ మల్లేశం, టీఆర్ఎస్ నాయకులు పాలరాంచంద్రం, రా జయ్య, నర్సారెడ్డి, నర్సింలు, సత్యలింగం ఉన్నారు.

**పాఠశాలకు భవనం కావాలి..**

**కామారెడ్డి రూరల్:** మండలంలోని అడ్లూర్ ప్రాథమిక పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుని పెచ్చులూడి కిందపడుతున్నాయని కొత్త భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు మంగళవారం ప్రభుత్వవిప్ గంపగోవర్ధన్‌ను కలిసి విన్నవించారు. భవనం సుమారు 60ఏళ్ల క్రితం నిర్మించడంతో శిథిలావస్థకు చేరుకుందన్నా రు. కొత్త భవనం నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని విన్నవించగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాములు, కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ హఫీజ్, వీడీసీ అధ్యక్షుడు మేడిపల్లి నర్సింలు, టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కుంబాల ఎల్లయ్య, ఎస్ఎంసీ చైర్మన్ ముదాం తిరుపతి, గరిగెపోచాగౌడ్, తోట భూమయ్య, గాండ్ల కిషన్, ఒడ్డె మహేశ్, చాకలి రాజు, ధనుంజయ్, ఇమ్రాన్, ముదాం నర్సింలు, కదం నారాయణరావు, కుంబాల స్వామి, రోండ్ల కృష్ణారెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

**కారోబార్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి**

కారోబార్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ మంగళవారం ప్రభుత్వవిప్ గంపగోవర్ధన్‌కు కారోబార్ల సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. గ్రామ పంచాయతీల్లో గత 20ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో కారోబార్, సఫాయి, ఎలక్ట్రీషియన్, వాటర్‌మెన్‌లుగా పనిచేస్తున్నామన్నారు. కారోబార్లు కమ్మరి శ్రీనివాస్, గౌస్, బాపురాజు, శ్రీనివాస్ ఉన్నారు.

## న్యూస్ బాక్స్

### మట్టి వినాయకుల పంపిణీ



మట్టి విగ్రహాలను అందజేస్తున్న సిద్ధరాంరెడ్డి

**భిక్కనూరు :** మండలంలోని బస్వాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మట్టితో తయారు చేసిన వినాయకులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు సిద్ధరాంరెడ్డి మాట్లాడుతూ మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. ఉపాధ్యాయులు పద్మలత, మాధవి, రమాదేవి, సులోచన, హన్మంత్‌రెడ్డి పాల్గొన్నారు.

### 24న మండల పరిషత్ నూతన భవనం ప్రారంభం



మంగమ్మ, ఎంపీపీ

**కామారెడ్డి రూరల్:** జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన మండల పరిషత్ భవనాన్ని ఈ నెల 24న గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు ఎంపీపీ లద్దూరి మంగమ్మ తెలిపారు. మంగళవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ రూ.కోటితో చేపట్టిన కామారెడ్డి పట్టణంలో మండల పరిషత్ భవన నిర్మాణం పూర్తయిందన్నారు.

### పద్మశాలి సంఘం మండల కార్యవర్గం



విఠల్

**దోమకొండ:** బీబీపేట మండల పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. సంఘం మండల అధ్యక్షుడిగా చందుపట్ల విఠల్, ప్రధాన కార్యదర్శిగా బత్తిని జనార్ధన్, ఉపాధ్యక్షుడిగా తుమ్మ రవీందర్, శివరాత్రి లక్ష్మినారాయణ, సహాయ కార్యదర్శిగా గోనే విఠోభా, ప్రచార కార్యదర్శిగా బోడ మురళి, కోశాధికారిగా గజెల్లి లక్ష్మికాంతం, కార్యవర్గసభ్యులుగా చందుపట్ల శ్రీహరి, సకినాల దేవదాస్, అల్లె శ్రీనివాస్, శివరాత్రి రాంచంద్రం, సరిమల్లె రఘునాథ్, తుమ్మ శంకర్‌ను ఎన్నుకున్నారు.


మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో


# 'డీజేలకు అనుమతి లేదు'




పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన బోర్డు

**కామారెడ్డి క్రైం:** పట్టణ పోలీస్‌స్టేషన్‌లో గణేశ్ మండపాల రిజిస్ట్రేషన్ కేంద్రాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పట్టణ ఎస్‌హెచ్‌వో శ్రీధర్‌కుమార్ మాట్లాడుతూ గణేశ్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా తమ మండపాలను పోలీస్‌స్టేషన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. రూ.145 చలాన్ రూపంలో చెల్లించి మీ సేవల ద్వారా మైక్‌సెట్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. మైక్‌సెట్ పర్మిషన్, రిజిస్ట్రేషన్, విద్యుత్‌శాఖ ద్వారా తీసుకునే అనుమతులు ఒకేచోట అందుబాటులో ఉండేలా కామారెడ్డి పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు. బుధవారం సాయంత్రంలోగా గణేశ్ మండపాల నిర్వాహకులు అనుమతుల కోసం దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. కొందరు ఆకతాయిలు డీజేల నిషేధాన్ని హైకోర్టు సడలించిందని ఫేస్‌బుక్, వాట్సప్‌ల ద్వారా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎస్‌హెచ్‌వో తెలిపారు.

## జీవనభృతి నిబంధనలను సరళం చేయాలి

**కామారెడ్డి అర్బన్:** నిబంధనలతో తిరకాసు పెడుతూ పీఎఫ్ కలిగిన బీడీ కార్మికులకు కూడా జీవనభృతి మంజూరు చేయడం లేదని నూతన బీడీ కార్మికుల సంఘం కార్యదర్శి శివంది సత్యం, నాయకులు హసన్, లక్ష్మి, బాలమణి, సునీత, రాజక్క, నరేష్‌కుమార్, రాజేందర్ మంగళవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. 2014, ఫిబ్రవరి 28 కట్‌ఆఫ్ తేదితో జీవనభృతి మంజూరు చేస్తుండగా 50 యేళ్లు దాటిన వారికి జీవనభృతి మంజూరు చేయడం లేదని అలాగే తర్వాత పిఎఫ్ కార్డులు ఉన్న వారికి కూడా ఇవ్వకపోవడం అన్యాయమమన్నారు.

## 1న టీచర్ల సామూహిక సెలవు

**కామారెడ్డి అర్బన్:** సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్‌ను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న డీటీఎఫ్ సామూహిక సెలవు పెడుతుందని సంఘం జిల్లా అధ్యక్షుడు దేవులా ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే సెప్టెంబర్ 1 ఖిలాఫత్ దివాస్‌ను విజయవంతం చేయాలని డీటీఎఫ్ అధ్యక్షుడు కోరారు. ధర్నాకు ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం(టీ) మద్దతునిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు కె.వెంకటి, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌నాయక్ తెలిపారు.

**దోమకొండలో..**

**దోమకొండ:** సామూహిక సెలవుకు మద్దతివ్వాలని మంగళవారం దోమకొండ ఎంఈవో సంజీవ్‌రెడ్డి, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు పన్యాల శ్రీనివాస్‌రెడ్డిలకు వినతిపత్రాన్ని అందించారు.

**భిక్కనూరు నుంచి..**

**భిక్కనూరు :** సామూహిక సెలవుకు మద్దతివ్వాలని తపస్ రాష్ట్ర బాధ్యుడు వైద్యుల లక్ష్మణ్‌రావు అన్నారు. మంగళవారం భిక్కనూరులో మాట్లాడారు. రాజంపేట మండల అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి పటేల్ అనిల్, ముదాం స్వామి, ఆంజనేయులు, దత్తాచారి ఉన్నారు.

## మస్టర్లలో తప్పులు..కొలతల్లో లోపాలు



సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న అధికారులు

**మాచారెడ్డి:** ఉపాధిహామీ పథకంలో భాగంగా మస్టర్లలో కొట్టివేతలు, కొలతల్లో లోపాలను సామాజిక తనిఖీ సిబ్బంది ఎత్తి చూపారు. దీంతో అలా చేయ్యద్దంటు అధికారులు సిబ్బందిని మందలించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఉపాధిహామీ పనులపై నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఏప్రిల్ 1న 2016 నుంచి ఏప్రియాల్ 30, 2017 వరకు రూ.15 కోట్ల 35 లక్షల జరిగిన పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. మస్టర్లను కొట్టివేస్తు హాజరు వేసిన సిబ్బంది పై ఏపీడీ సాయన్న, జిల్లా విజిలెన్స్ అధికారి నారాయణలు సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీడీ సాయన్న, జిల్లా విజిలెన్స్ అ ధికారి నారాయణ, మాచారెడ్డి ఎంపీపీ నర్సింగ్‌రావు, ఎంపీడీవో లక్ష్మణ్, ఘన్‌పూర్ ఎంపీటీసీ శ్రీనివాస్ తదితరులున్నారు.

**లోకల్ వాయిస్**

### 'వ్యవసాయం'లో విలీనం వద్దు



**కామారెడ్డి రూరల్ :** రెవెన్యూశాఖను వ్యవసాయశాఖలో ప్రభుత్వం విలీనం చేయవద్దు. రెవెన్యూశాఖ అవినీతితో కూరుకుపోయిందనే అబండాలు వేస్తు వ్యవసాయశాఖలో విలీనం చేయాలని ప్రభుత్వ ఆలోచనను వెంటనే విరమించుకోవాలి. 1984, 2001లో రెవెన్యూ వ్యవస్థను తీసేసిన ప్రభుత్వాలు కనపడకుండా పోయాయి. 2004లో దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తన నాల్గవ సంతకాన్ని రెవెన్యూ వ్యవస్థపై పెట్టాడని గుర్తు చేశారు.

– శాంతయ్య, వీఆర్‌వో, కామారెడ్డి

## 12వ బెటాలియన్ తనిఖీ

నిజామాబాద్ నాగారం(నిజామాబాద్ అర్బన్): నగరంలోని ఆర్మూర్ రోడ్ గంగ స్థాన్‌లో ఉన్న 12వ బెటాలియన్ కార్యాలయాన్ని నాలుగు జిల్లాల గ్రూపు కమాండర్ కల్నల్ డీకే గుప్తా మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడి ఉద్యోగులతో మాట్లాడుతూ పెండింగ్‌లో పనులు ఉంచవద్దన్నారు. ఫైళ్లను వెంటనే క్లియర్ చేయాలని ఆదేశాలను జారీ చేశారు. ఉద్యోగులంతా స్నేహపూర్వక వాతావరణంలో విధులు నిర్వహించాలన్నారు. ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తేవాలన్నారు. ఆయన వెంట బెటాలియన్ కమాండర్ కల్నల్ జ్యోతిధావన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బాధితులు ఆధారాలతో ఫిర్యాదు చేయాలి

సుభాష్‌నగర్(నిజామాబాద్ అర్బన్): ఇటీవల మార్కెట్ యార్డులో కమీషన్ ఏజెంట్ మోహన్ ట్రేడర్స్ యజమాని పరారీ అయ్యాడని, రైతులు ఎవరైనా ఆయనకు విక్రయించినట్లు తగిన ఆధారాలతో మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ స్వరూపారాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మోహన్ ట్రేడర్స్ యజమాని కొన్ని రోజులుగా మార్కెట్‌లో ఎలాంటి వ్యాపార లావాదేవీలు నిర్వర్తించడం లేదని తమ దృష్టికి వచ్చిందన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన పంట సరుకులకు చెల్లించాల్సిన నగదు కూడా చెల్లించలేదని తెలిసిందని, రైతులు ఎవరైనా బాధితులు ఉంటే తమకు ఫిర్యాదు చేయాలని ఆమె కోరారు.

# సబ్‌స్టేషన్ల కాంట్రాక్ట్‌కు గుడ్‌బై

- విద్యుత్ సంస్థల్లో విలీనమైన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు
- ఆపరేటర్ల అటెండెన్స్ బాధ్యతలు జేఈ, ఏఈఈలకు..

మోర్తాడ్(బాల్కొండ): విద్యుత్ సంస్థల్లోని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను విలీనం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేయడంతో సబ్‌స్టేషన్ల కాంట్రాక్టు వ్యవస్థకు గుడ్‌బై చెప్పినట్లు అయ్యింది. దాదాపు 18 ఏళ్లపాటు ఆపరేటర్లతో విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్వహణ బాధ్యతలను మోసిన కాంట్రాక్టర్ల వ్యవస్థకు ప్రభుత్వం మంగళం పలికింది. సబ్‌స్టేషన్లలో ఆపరేటర్లుగా వ్యవహరిస్తున్న వారి అటెండెన్స్‌ను గతంలో కాంట్రాక్టర్లు తీసుకునేవారు. ఇప్పుడు కాంట్రాక్టు వ్యవస్థ రద్దు కావడంతో సంబంధిత సెక్షన్ జేఈ, ఏఈఈలు నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. గడిచిన జూలై 29వరకు ఆపరేటర్లకు వేతనాలను కాంట్రాక్టర్లతోనే ఇప్పించారు. ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల విలీనం జూలై 30వ తేదీన అమలులోకి రావడంతో అప్పటినుంచి అటెండెన్స్ తీసుకునే బాధ్యతను జేఈ, ఏఈఈలకు అప్పగించారు. కాంట్రాక్టర్ల వ్యవస్థ రద్దు కావడంతో ఇదివరకు కాంట్రాక్టర్ల ఆధీనంలో ఉన్న నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలోని 274 విద్యుత్ సబ్‌స్టేషన్‌లు అధికారుల పరిధిలోకి వచ్చాయి. ఈ సబ్‌స్టేషన్‌లలో 923 మంది ఆపరేటర్లు పనిచేయగా వీరంతా విలీనం అయ్యారు. వీరితోపాటు ఏడీఈ, డీఈ ఇతర కార్యాలయాల్లో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు, ఆఫీసు అసిస్టెంట్లు 132 మంది విలీనం అయ్యారు. రెండు జిల్లాల్లో మొత్తం 1,055 మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు విలీనమయ్యారు.



**అగమ్యగోచరంగా కాంట్రాక్టర్ల పరిస్థితి...**

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల విలీనంతో తాము రోడ్డున పడ్డామని కాంట్రాక్టర్లు వాపోతున్నారు. విద్యుత్ సంస్థలు ఇచ్చిన లైసెన్స్‌లను పొంది, బ్యాంకు డిపాజిట్లు సమర్పించి ఉపాధి పొందామని, ప్రభుత్వం నిర్ణయంతో దిక్కుతోచని పరిస్థితి ఏర్పడిందని రెండు జిల్లాల్లోని 50 మంది సబ్‌స్టేషన్ల కాంట్రాక్టర్లు ఆవేదన చెందుతున్నారు.

### ఉద్యోగుల బాధ్యత మాదే

విద్యుత్ సంస్థల్లో విలీనం అయిన ఉద్యోగుల బాధ్యత పూర్తిగా మాదే. కాంట్రాక్టు వ్యవస్థ పూర్తిగా రద్దయ్యింది. కాంట్రాక్టర్లకు బకాయిలు ఏమైనా ఉంటే చెల్లించడానికి అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తుంది. విలీనం అయిన ఉద్యోగులు ఇక నుంచి అధికారుల ఆదేశాలను పాటించాలి.

ప్రభాకర్, విద్యుత్ శాఖ ఎస్ఈ

## ఎంఆర్ వ్యాక్సిన్‌తో ప్రమాదం లేదు

రెంజల్(బోధన్): ఎంఆర్ వ్యాక్సిన్‌తో ఎలాంటి ప్రమాదం లేదని యూనిసెఫ్ రాష్ట్ర పరిశీలకురాలు సరోజారాణి అన్నారు. మండలంలోని కందకుర్తి హైస్కూల్ విద్యార్థులకు మంగళవారం వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించారు. పిల్లల్లో మానసిక రుగ్మతలను కలిగించే రూబెల్లా నిర్మూలనకు ఎంఆర్ వ్యాక్సిన్ సహాయకారిగా పనిచేస్తుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు అపోహలు మాని పిల్లలకు టీకాలు వేయించాలని సూచించారు.

## జెండా బాలాజీ ఉత్సవాలు ప్రారంభం

నిజామాబాద్ కల్చరల్(నిజామాబాద్‌అర్బన్): నగరంలోని జెండా బాలాజీ జాతర ఉత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉదయం స్వామి వారి జెండా ఉత్సవమూర్తులకు అర్చకులు అజయ్ ఇంటి వద్ద విశేష పూజలు చేశారు. అనంతరం అక్కడి నుంచి పురవీధులగుండా జెండా బాలాజీ దేవాలయం వరకు ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయంలో ఉత్సవమూర్తులను ప్రతిష్ఠించారు.

# విద్యార్థుల సంఖ్య పెంచాలి

డీఈవో రాజేశ్

బాల్కొండ: నూతనంగా ఏర్పడిన మెండోరా, ముప్కాల్ మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన కేజీబీవీ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని డీఈవో రాజేశ్ సూచించారు. మంగళవారం మెండోరా, ముప్కాల్ మండల కేంద్రాల్లోని కేజీబీవీ పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం, నాణ్యమైన భోజనం అందించాలన్నారు. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేజీబీవీల్లో ఇంగ్లిష్ మీడియంలో బోధన కొనసాగుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. పిల్లలను కేజీబీవీ పాఠశాలలకు పంపించాలని కోరారు. ఆయన వెంట ప్రత్యేకాధికారి వినోద, పద్మ, సీఆర్పీ ప్రభాకర్ ఉన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో రాజేశ్


# గవర్నింగ్ బాడీలో స్థానం కల్పించాలి

అసిస్టెంట్ ప్రొఫెసర్ల డిమాండ్

డిచ్‌పల్లి(నిజామాబాద్ రూరల్): తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని వివిధ కళాశాలల గవర్నింగ్ బాడీల్లో తమకు స్థానం కల్పించాలని అసిస్టెంట్ ప్రొఫెసర్లు మంగళవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ విద్యావర్ధినికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ త్రివేణి మాట్లాడుతూ.. కళాశాలల తనిఖీకి వెళ్లే యూనివర్సిటీ తనిఖీ బృందాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్లకు అవకాశం కల్పించాలన్నారు. ఈ విషయంలో వీసీ ప్రొఫెసర్ సాంబయ్య సానుకూలంగా స్పందించారని, త్వరలోనే ఉత్తర్వులు ఇవ్వాలని డాక్టర్ జమీల్ డిమాండ్ చేశారు.

**23 నుంచి రెండో దశ కౌన్సెలింగ్..**

పీజీ రెండో దశ కౌన్సెలింగ్ 23వ తేదీ నుంచి 28వ తేదీ వరకు ఉస్మానియా యూనివర్సిటీ డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ కార్యాలయంలో జరుగుతుందని తెలంగాణ యూనివర్సిటీ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ కే.రవీందర్‌రెడ్డి తెలిపారు. మొదటి దశలో సీటు కేటాయించిన ప్రవేశం పొందని వారు రెండో దశలో సీటు పొందిన వారు త్వరగా అడ్మిషన్స్ తీసుకోవాలని సూచించారు.





### వేతన సంఘం సిఫార్సులు అమలు చేయాలి

కేంద్ర ప్రభుత్వ ఏడో వేతన సంఘం సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం తెలంగాణ యూనివర్సిటీ అధ్యాపకులు నల్లబ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. వర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఎదుట నల్లబ్యాడ్జీలతో నిరసన ప్రదర్శించి, అక్కడి నుంచి ర్యాలీగా బయలు దేరి వెళ్లి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ విద్యావర్ధినికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అత్తర్‌సుల్తానా, పున్నయ్య, టూటా కోశాధికారి సంపత్‌కుమార్, నందిని, కార్యవర్గ సభ్యులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

భిక్కనూరు(కామారెడ్డి) : 7వ వేతన సవరణ సిఫార్సులను అమలు చేయాలంటూ తెలంగాణ యూనివర్సిటీ సౌత్‌క్యాంపస్‌లో అధ్యాపకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఆలిండియా యూనివర్సిటీ టీచర్స్ ఫెడరేషన్ పిలుపు మేరకు వారు నిరసన కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ అంజయ్య, అధ్యాపకులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ మోహన్ బాబు, రాజేశ్వరి, లలిత, హరిత, సుధాకర్‌గౌడ్, సబిత పాల్గొన్నారు.



డిచ్‌పల్లి: రిజిస్ట్రార్ విద్యావర్ధినికి వినతి పత్రం అందజేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లు

### నల్ల బ్యాడ్జీలతో అధ్యాపకుల నిరసన

మోర్తాడ్: యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఏడో పే కమిషన్‌ను అమలు చేయడంలో జరిగే జాప్యాన్ని నిరసిస్తూ మోర్తాడ్‌లో డిగ్రీ కళాశాల అధ్యాపకులు మంగళవారం నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఆల్ ఇండియా యూనివర్సిటీ, కళాశాలల అధ్యాపకుల సంఘం ఆదేశాల మేరకు ఈ నిరసన ప్రదర్శన నిర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వాలు స్పందించి వీలైనంత తొందరగా ఏడో పే కమిషన్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిరసనలో ప్రిన్సిపల్ డాక్టర్ పెద్దన్న, అధ్యాపకులు శ్రీనివాస్‌రెడ్డి, డీకే రాజు, రవీందర్, నాగజ్యోతి, శ్రీకాంత్, బ్యూలా, పద్మ, దశరథ పాల్గొన్నారు.

# ‘రక్తదానం చేసి ఆరోగ్యంగా ఉండండి’

**కామారెడ్డి అర్బన్(కామారెడ్డి):** రక్తదానం చేయడం ద్వారా ప్రాణదాతలు కావచ్చని, ఆరోగ్యంగా ఉండవచ్చని కామారెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ అన్నారు. మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా చిరంజీవి యువత ఆధ్వర్యంలో మంగళవారం కామారెడ్డి ఏరియా ప్రభుత్వ ఆస్పత్రిలో మోగా రక్తదాన శిబిరం జరిగింది. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ బ్లడ్‌బ్యాంక్‌లో నిర్వహించిన ఈ రక్తదాన శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ఆయన చిరంజీవి యువత అభిమానులను రక్తదానం చేయడం పట్ల అభినందించారు. ప్రాణపాయంలో ఉన్నవారికి రక్తం అవసరమైనప్పుడు రక్తదానం చేయడం ఎంతో తృప్తినిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజన్న మాట్లాడుతూ చిరంజీవి అభిమానులు ఆయన పుట్టిన రోజున రక్తదాన శిబిరంలో పాల్గొనడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. 52 యూనిట్ల రక్తం ఒకేసారి రావడం పట్ల ఆయన వారికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ అజయ్‌కుమార్‌లు, చిరంజీవి యువత జిల్లా అధ్యక్షుడు క్రిష్ణారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు నర్సాగౌడ్, జిల్లా కార్యదర్శి రఘుపతిస్వామి, సాయిఈశ్వర్, ఉపాధ్యక్షుడు పాండు, శంకర్, మండల అధ్యక్షుడు యాదగిరిగౌడ్, కార్యదర్శి సత్యం, ప్రతినిధులు రమేశ్, రవి, ప్రశాంత్‌గౌడ్, శ్రీకాంత్, సంజీవులు, సతీష్‌గౌడ్, నరేష్, ప్రశాంత్, గొర్రె బాల్‌రాజ్ వార్డు కౌన్సిలర్ కుంభాల రవి తదితరులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న యువకులు

**89వ సారి రక్తదానం**

చిరంజీవి యువత కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు కే.క్రిష్ణారెడ్డి ఇప్పటికి 89వ సారి రక్తదానం చేయడం పట్ల కలెక్టర్ సత్యనారాయణ, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రాజన్న అభినందించారు.

## వ్యవసాయ శాఖను కించపరిస్తే సహించం


మాట్లాడుతున్న వ్యవసాయ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు

**కామారెడ్డి క్రైం(కామారెడ్డి):** రాత్రనక, పగలనక రైతు సేవలో తలమునకలవుతున్న వ్యవసాయశాఖను కించపర్చినట్లుగా మాట్లాడితే సహించబోమని తెలంగాణ వ్యవసాయాధికారుల సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. వ్యవసాయ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు యాదగిరి మాట్లాడుతూ సోమవారం కామారెడ్డిలో జరిగిన రెవెన్యూ అధికారుల సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివశంకర్ మాట్లాడుతూ వ్యవసాయశాఖను మట్టిశాఖ అని వ్యాఖ్యానించినట్లు వెల్లడించారు. రైతుకు సంబంధించిన విత్తనం దగ్గర నుంచి పంటకోత వరకు ఎల్లవేళలా వ్యవసాయశాఖ సహకరిస్తుందన్నారు. మట్టిలేనిదే మానవుని మనుగడ ఉండదన్నారు. ప్రభుత్వ నిర్ణయమే అంతిమం అవుతుందన్నారు. అంతేకాని మట్టిశాఖలో రెవెన్యూ శాఖను కలుపవద్దని మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండించారు. రెవెన్యూ సంఘం వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయాధికారుల సంఘం ఉపాధ్యక్షుడు నర్సింహ, ప్రధాన కార్యదర్శి సాయిరమేశ్, సహాయ కార్యదర్శి సంతోష్‌కుమార్, శ్రీకాంత్, కోశాధికారి దశరథ్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి ప్రవన్‌కుమార్, ప్రతినిధులు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మొక్కకూ జియోట్యాగింగ్ చేయించాలి

**కామారెడ్డి అర్బన్(కామారెడ్డి):** హరితహారం కింద నాటిన ప్రతి మొక్కకూ జియో ట్యాగింగ్ తప్పనిసరిగా చేయించాలని ప్రిన్సిపల్ సెక్రటరీ రజత్‌కుమార్ అన్నారు. మంగళవారం ఆయన హైదరాబాద్ నుంచి వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ప్రభుత్వంలోని ప్రతిశాఖ అధికారులకు నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయించాలన్నారు. డిఆర్‌డిఏ, పంచాయితీరాజ్, రోడ్లు భవనాలశాఖ, ఎక్సైజ్‌శాఖ సహకారంతో ఈత చెట్లు నాటించాలన్నారు. కూలీలకు ఉపాధిహామీ నిధుల ద్వారా వెంటనే అకౌంట్‌లోకి బదిలీ చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ సత్యనారాయణ, జాయింట్ కలెక్టర్ సత్తయ్య, డీఎఫ్ఓ బాలమణి, కామారెడ్డి ఆర్‌డీఓ శ్రీను, సీపీఓ శ్రీనివాస్, డీఆర్‌డీవో పీడీ చంద్రమోహన్ రెడ్డి, డీఈఓ మదన్‌మోహన్, జిల్లా పరిశ్రమల అధికారి తదితరులు పాల్గొన్నారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్

## కొత్వాల్ వెంకట్‌రాంరెడ్డికి నివాళి

**కామారెడ్డి క్రైం(కామారెడ్డి):** జిల్లా కేంద్రంలోని రెడ్డి సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో కొత్వాల్ రాజబహదూర్ వెంకట్‌రాంరెడ్డి జయంతి మంగళవారం ఘనంగా నిర్వహించారు. వెంకట్‌రాంరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెడ్డి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు నాగర్తి చంద్రారెడ్డి మాట్లాడారు. సంఘం ప్రతినిధులు అశోక్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి, అంజల్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, కొలిమి భీంరెడ్డి, మల్లారెడ్డి, రాజ్‌కుమార్‌రెడ్డి, గోపాల్‌రెడ్డిపాల్గొన్నారు.

కామారెడ్డిలోని అశోక్‌నగర్ రెడ్డి సంఘం భవనంలో రాజబహదూర్ వెంకట్‌రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. సంఘం ప్రతినిధులు పైడి రాంరెడ్డి, నిమ్మ విజయ్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, కమలాకర్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, లచ్చిరెడ్డి పాల్గొన్నారు.


నివాళి అర్పిస్తున్న సంఘం నాయకులు

# కళాశాలల వేళల్లో బస్సులు నడపాలి

**కామారెడ్డి క్రైం(కామారెడ్డి):** కళాశాలల వేళలకు అనుకూలంగా బస్సులు నడపాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని బస్ డిపో ఎదుట మంగళవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఆయా కళాశాలల విద్యార్థులు ధర్నా చేపట్టారు. పీడీఎస్‌యూ డివిజన్ కార్యదర్శి విఠల్ మాట్లాడుతూ కళాశాలల సమయానికి అనుకూలంగా బస్సుల వేళలు లేకపోవడంతో చుట్టు పక్కల ప్రాంతాల్లోని ఎంతో మంది విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. తాడ్వాయి మండలంలోని చందాపూర్, సంగోజివాడి, కాలోజివాడి గ్రామాల్లోకి బస్సులు వెళ్లడం లేదన్నారు. విద్యార్థులు మూడు కిలోమీటర్లు మెయిన్‌రోడ్ వరకు నడిచి రావాల్సి వస్తుందన్నారు. సకాలంలో కళాశాలకు హాజరయ్యేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఆయా గ్రామాలకు కళాశాల వేళల్లో బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. అనంతరం డిపో మేనేజర్ జనార్దన్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు నరేందర్, సాయికుమార్, సురేష్, శిరీష, కావేరి, మానస, అనిత, గౌతమి, సౌందర్య తదితరులు పాల్గొన్నారు.



డిపో ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థులు

**బస్సులు ఆపడం లేదు**

కామారెడ్డి మండలంలోని ఉగ్రవాయి, రామేశ్వర్‌పల్లి, మాచారెడ్డి మండలంలోని ఆరెపల్లి తో పాటు మరికొన్ని స్టేజీల వద్ద బస్సులను ఆపడం లేదని ఆరోపిస్తు ఆయా గ్రామాలకు చెందిన విద్యార్థులు మంగళవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో కామారెడ్డి డిపో ఎదుట ధర్నా చేపట్టారు. విద్యార్థులు బస్సులను వినియోగించుకునేలా బస్సులు ఆపాలని డిమాండ్ చేశారు. అనంతరం డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు భూపతి, నిఖిల్, రేవంత్, అరవింద్, సాయికుమార్, భార్గవి, శ్వేత, శైలజ, వినూష, స్వాతి, నవ్య తదితరులు పాల్గొన్నారు.

## గోవులను వధించకుండా చూడాలి


జేసీకి వినతిపత్రం అందజేస్తున్న ప్రతినిధులు

**కామారెడ్డి క్రైం (కామారెడ్డి):** కామారెడ్డి జిల్లాలో రాబోయే పండుగల నేపథ్యంలో గోవులను వధించకుండా చర్యలు తీసుకోవాలని గోసేవ, గోసంరక్షణ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం జాయింట్ కలెక్టర్ సత్తయ్యకు వినతిపత్రం అందజేశారు. గోసేవ, గోసంరక్షణ విభాగం ప్రతినిధులు మాట్లాడుతూ జిల్లాలో అధిక సంఖ్యలో గోవులు, ఎద్దులు, దూడలపై జరిగే చట్టవిరుద్ధ దాడులు ఆపాలన్నారు. గోసంరక్షణ, గోసేవ ఇందూరు విభాగ్ ప్రముఖ్ రాజేశ్వర్, కామారెడ్డి జిల్లా గోసేవ ప్రముఖ్ ఈగ గణపతిరెడ్డి, బీజేపీ అసెంబ్లీ కన్వీనర తేలు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు చింతల రమేశ్, నాయకులు కుంట లక్ష్మారెడ్డి, విఠల్‌రెడ్డి, భజ్‌రంగ్‌దళ్ రవి, విశ్వహిందూ పరిషత్ పాపిరెడ్డి, బిఎంఎస్ నర్సింలు, ఏబీవీపీ నరేష్, ప్రసాద్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలి

**కామారెడ్డి అర్బన్(కామారెడ్డి):** 20 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులకు నిర్ణీత ప్రొఫార్మాలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎంఈఓల ద్వారా జిల్లా విద్యాశాఖాధికారి వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి మదన్‌మోహన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తమ బోధన విద్యార్థులను పాఠశాలలో చేర్పించడానికి చేసిన కృషి, సాంఘీక సేవ కార్యక్రమాలు ఆధారాలతో దరఖాస్తు చేయాలని ఆయన సూచించారు.

## ఆర్టీసీ కార్మికుల నిరాహార దీక్ష


దీక్షలో పాల్గొన్న ఆర్టీసీ కార్మికులు

**కామారెడ్డి క్రైం(కామారెడ్డి):** రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో ఎదుట మంగళవారం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికు ఒకరోజు సామూహిక నిరాహార దీక్ష చేపట్టారు. యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 1 నుంచి రావాల్సిన పే స్కేల్ అమలు చేయాలన్నారు. ఖాళీలను భర్తీ చేయాలన్నారు. ప్రమోషన్లను, అర్హతలను బట్టి ఇవ్వాలని కోరారు. కార్మికులపై పెంచుతున్న పనిభారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. సకల జనుల సమ్మె కాలానికి వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలన్నారు. యూనియన్ అధ్యక్షుడు ఖదీర్, కార్యదర్శి రమేశ్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు లత, నాయకులు గౌస్, ఛారీ, రాజు, లింగం, ప్రతినిధులు నరేందర్‌గౌడ్, రాంచందర్, లక్ష్మణ్‌గౌడ్, సిరిసిల్లా స్వామి, ఎం.రాములు, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ రుసుము చెల్లించాలి

**కామారెడ్డి అర్బన్(కామారెడ్డి):** గణేశ్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా తాత్కాలిక విద్యుత్ సరఫరా కోసం సెక్షన్ అధికారులను సంప్రదించి లోడ్‌కు అనుగుణంగా రుసుము చెల్లించి రశీదు పొందాలని ఎన్‌పీడీసీఎల్ పర్యవేక్షక ఇంజినీర్ శేషారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఒక కిలోవాట్ లోడ్‌కు రూ.1406 రుసుము చెల్లించాల్సి ఉంటుందన్నారు. అలాగే 1 నుంచి 1.5 కిలోవాట్ లోడ్‌కు రూ.2085, 1.5 నుంచి 2 కిలోవాట్లకు రూ.2745, రెండు నుంచిపై బడిన లోడ్‌కు రూ.4151 చెల్లించాలని పేర్కొన్నారు. గణేశ్ ఉత్సవ మండళ్ల నిర్వహకులు విద్యుత్ అధికారులకు సహకరించి నాణ్యమైన కరెంట్ వైర్లు వాడాలని నిపుణలైన ఎలక్ట్రీషన్లతో వైరింగ్ చేయించుకోవాలని సూచించారు. అక్రమ విద్యుత్ వాడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## స్కాలర్‌షిప్‌ల కోసం దరఖాస్తు చేసుకోవాలి

**కామారెడ్డి అర్బన్(కామారెడ్డి):** కామారెడ్డి జిల్లాలో ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఎయిడెడ్ పాఠశాలల్లో 9, 10 తరగతులు చదువుతున్న బీసీ విద్యార్థులు స్కాలర్‌షిప్‌ల కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి సి.దేవిదాస్ ఒక ప్రకటనలో తెలిపారు. వార్షికాదాయం గ్రామీణులకు రూ.లక్ష 50 వేలల్లోపు, పట్టణ విద్యార్థి కుటుంబాలకు రూ.2లక్షల లోపు ఉండాలన్నారు. విద్యార్థుల ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ పాస్‌బుక్ జిరాక్స్‌తో తెలంగాణ ఈ–పాస్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

# అడిగినవన్నీ ఇస్తేనే..

**త్యాగం చేసేందుకు సిద్ధం.. ● ముంపు అంటేనే నిద్ర పట్ట లేదు.. ముద్ద దిగుత లేదు**

**అడిగినంత పరిహారం ఇస్తేనే అంగీకరిస్తాం.. ● ఇంటికో ఉద్యోగం, డబుల్ బెడ్రూం ఇళ్లు, భూమికి భూమి ఇవ్వాల్సిందే**

**'కాళేశ్వరం' 20, 21వ ప్యాకేజీపై తేల్చిచెప్పిన నిర్వాసితులు ● 2013 భూసేకరణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని విన్నపం**

**● అన్ని కోల్పోయే పేదలను అక్కున చేర్చుకోవాలని వేడుకోలు**

ఇందూరు/సుభాష్‌నగర్(నిజామాబాద్ అర్బన్):


''ఎన్నో ఏళ్లుగా ఊళ్లను నమ్ముకుని అటవీ ప్రాంతంలో సంతోషంగా జీవిస్తున్న పేదోళ్లం మేము.. తాత, ముత్తాతల నుంచి ఇక్కడే ఉంటూ కాస్తున్ని భూములు, ఆస్తులను కూడగట్టుకున్నాం.. ఇప్పుడు ఉన్న ఊరును, ఆస్తులను వదులుకుని తరలి పోవాలంటే మనసొప్పడం లేదు.. కాళేశ్వరం ప్రాజెక్టు మూలంగా ముంపునకు గురవుతున్నామని తెలిసిన నాటి నుంచి నిద్ర పట్టడం లేదు. ముద్ద దిగడంలేదు. అయినా సరే ప్రభుత్వం అందరి ప్రయోజనాల కోసమే రిజర్వాయర్ నిర్మాణం చేపడుతుంది కాబట్టి త్యాగం చేసేందుకు సిద్ధమవుతాం. గ్రామాలు, తండాల నుంచి తరలివెళ్లడానికి అనుకూలంగా ఉన్నాం.. కానీ ప్రభుత్వం ముందుగా మేము అడిగిన పరిహారం ఇచ్చి న్యాయం చేస్తేనే ఇందుకు అంగీకరిస్తాం.''

ముందు తమకు న్యాయం చేయాలని, ఆ తర్వాతే భూములు, ఆస్తులు త్యాగాలు చేస్తామని కాళేశ్వరం ప్రాజెక్టు (ప్యాకేజీ 20, 21) ముంపు బాధితులు స్పష్టం చేశారు. ఇంటికో ప్రభుత్వ ఉద్యోగం, డబుల్ బెడ్రూం ఇళ్లు, భూమికి బదులు భూమి లేదా మూడు రెట్ల పరిహారం చెల్లించాలని తేల్చి చెప్పారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, నీటి పారుదల, ఆయకట్టు శాఖ సంయుక్తాధ్వర్యంలో నగరంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ (ప్యాకేజీ 20, 21)పై పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ముంపునకు గురవుతున్న భైరాపూర్, అమ్రాబాద్, మంచిప్ప, ఏడు గిరిజన తండాలతో పాటు 13 మండలాల నుంచి రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి తరలివచ్చారు. మొత్తం 41మంది తమ అభిప్రాయాలను వెల్లడించగా, మరో 17 మంది వినతిపత్రాలు సమర్పించారు.

ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా గోదావరి బేసిన్ చీఫ్ ఇంజినీర్ మధుసూదన్‌రావు, ప్రాజెక్ట్ కన్సల్టెంట్ హరిప్రియ కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనుల్లో భాగంగా మంచిప్ప రిజర్వాయర్ నిర్మాణం చేపట్టడం వల్ల భైరాపూర్, అమ్రాబాద్ గ్రామాలతో



ప్రజాభిప్రాయ సేకరణలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణేష్ గుప్తా, హాజరైన ప్రజాప్రతినిధులు, ముంపు బాధితులు, రైతులు




ప్యాకేజీ 20, 21 పరిధిలోకి వచ్చే ఆయకట్టు మ్యాప్

కాళేశ్వరం ప్రాజెక్ట్ 20, 21 ప్యాకేజీలో రీ డిజ...
గ్రామాల సంఖ్య పెరిగిందే తప్ప.. ఆయకట్టు పెరగ...
తృప్తి వ్యక్తం చేశారు. కేవలం 2 టీఎంసీల కోసమే ...
పునకుగురి చేయడం ఒకవైపు సరికాదంటూనే, మరోవైపు ...
రు. ఈ క్రమంలో ప్రజాప్రతినిధులతో మాట్లాడించడం పట్ల ...

## పెరిగిన ముంపు.. పెర...

తులు ఆందోళన చేశారు. దీంతో గొంద...
చేసుకొని అందరికీ అవకాశం ఇ...
ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గో...
ఎమ్మెల్సీలు వీజీ ...
రావు పట్వా...
రెడ్డి, ...



ప్రజాభిప్రాయ సేకరణలో అభ్యంతరం వ్యక్తం చేస్తున్న వామపక్ష నేతలు



ముంపు బాధితులు, రైతుల అభిప్రాయాలను నమోదు చేసుకుంటున్న అధికారులు

### బాధగా ఉంది..



గిరిజనులమైన మేము వందల ఏళ్లుగా అడవుల్లో సంచార జీవితం గడుపుతూ వస్తున్నాం. ఈ ప్రాంతానితో ఎంతో అనుబంధం ఉంది. ఇప్పుడు అకస్మాత్తుగా తండాలను, ఆస్తులను, తాత, ముత్తాతల సమాధులను, ప్రతిష్ఠించుకున్న దేవాలయాలను వదిలి వెళ్లాలంటే చాలా బాధగా ఉంది. ముంపునకు గురి చేస్తే సర్వం కోల్పోతాం. కాబట్టి ఇదే ప్రాజెక్ట్ కింద ప్రభుత్వం సాగు భూములు ఇవ్వాలి. 2013 భూసేకరణ చట్టం ప్రకారం అన్ని సౌకర్యాలు కల్పించాలి.

– ప్రతాప్‌సింగ్, భైరాపూర్

### రీ డిజైన్‌తో ముంపు పెరిగింది

ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్ట్ రీ డిజైన్ వల్ల ప్రయోజ...
చేకూరడం లేదు. అదే సమయంలో ముంపు మా...
విపరీతంగా పెరిగింది. ప్రజలు, అటవీ భూము...
పాటు పర్యావరణానికి ముప్పుగా ఉంది. మం...
రిజర్వాయర్‌ను 3.5 టీఎంసీలకు పెంచడం ...
చూడాలి. ఇప్పుడున్న చెరువుల ద్వారా ...
అందుతుంది.. ప్రాజెక్టు నిర్మాణం వల్ల పెరి...

### పరిహారం అందించాకే..



కాళేశ్వరం ప్రాజెక్టు కింద చేపట్టే 20, 21 ప్యాకేజీ పనులను తక్కువ నష్టంతో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నది నీళ్లు, నిధుల కోసమే. అందులో భాగంగానే నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టు వల్ల లాభం చేకూరుతుంది. ముంపు బాధితులకు సరైన పరిహారం ఎట్టి పరిస్థితుల్లో అందించిన తర్వాతే పనులు చేపట్టాలి.

– మార గంగారెడ్డి, అంకాపూర్

### చరిత్రను త్యాగం చేస్తున్నాం..

మంచిప్ప, భైరాపూర్, అమ్రాబాద్ గ్రామాలు ...
నష్టపోవాల్సి వస్తుంది. వందేళ్ల చరిత్ర మా గ్రామ...
ఉంది. భూములను విడిచి వేరే గ్రామాలకు వెళ్తు...
చరిత్రను త్యాగం చేస్తున్నాం. ప్రస్తుతం కోల్పో...
భూములపైనే ఆధారపడి కుటుంబాలను పో...
పిల్లలకు ఉద్యోగాలివ్వాలి. మాకు భూముల...

### న్యాయం చేయకపోతే పోరాటమే..



మంచిప్ప, అమ్రాబాద్, భైరాపూర్ గ్రామాల ప్రజలందరం మమేకమయ్యాం. భూములు ఇవ్వడానికి సిద్ధమే కానీ, ప్రభుత్వం న్యాయం చేయకపోతే పోరాటం తప్పదు. ముంపు బాధితులకు ఎకరానికి రూ.25 లక్షలు, ఇంటికో ఉద్యోగం, డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వకపోతే ఎంతకైనా తెగిస్తాం. లేకపోతే భూములు ఇచ్చే ప్రసక్తే లేదు.

– గోవూరు భూపతి, మంచిప్ప

### ప్రభుత్వానికి నివేదిస్తాం

ముంపు బాధితులు, రైతుల నుంచి ...
అభిప్రాయాలను రికార్డ్ చేసుకున్నాం. అడిగిన న...
హారం, సలహాలు, సూచనలు, ముంపు బా...
డిమాండ్లను ప్రభుత్వానికి నివేదిస్తాం. కేంద్ర ...
పర్యావరణ మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు ...
చాం. అందరికీ న్యాయం జరిగేలా చూస్తాం...

...జెన్ చేయక ముందు, చేసిన తర్వాత ముంపు
...లేదని ముంపు బాధితులు, రైతులు అసం
...ఏడు తండాలు, రెండు గ్రామాలను ముం
...అడిగినంత పరిహారం ఇవ్వాలని పట్టుబట్టా
...వామపక్ష పార్టీల నాయకులు, ముంపు బాధి

## ...గని ఆయకట్టు

...రగోళం ఏర్పడగా, ఇన్‌చార్జి కలెక్టర్ జోక్యం
...స్తామని చెప్పడంతో పరిస్థితి సద్దుమణిగింది.
...ర్ధన్, బిగాల గణేష్ గుప్త, షకీల్, జీవన్‌రెడ్డి,
...గౌడ్, రాజేశ్వర్, డీసీసీబీ చైర్మన్ గంగాధర్
...్వరి, టీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు ఈగ గంగా
టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షు డు కిషన్, పర్యా
వరణశాఖ ఈఈ భిక్షపతి, ఆర్డీవోలు
వినోద్‌కుమార్, శ్రీనివాస్, ఎంపీ
పీలు, జెడ్పీటీసీలు, తహ
సీల్దార్లు పాల్గొ
న్నారు.

...ాటు
...డు తండాలు
...ముంపునకు గురవు
...న్న విషయాన్ని ఇన్‌చార్జి కలె
...ర్ తెలిపారు. దీనిపై అభిప్రాయాలు
...ల్లడించాలని సూచించారు. ఇందుకు
...ముంపునకు గురవుతున్న గ్రామాలు, తండాల
...జలు, రైతులు తమకు ఉన్న ఊరే కన్నతల్లి
...ాంటిదని, వాటిని విడిచిపెట్టి వెళ్లడానికి
...భుత్వం ప్యాకేజీ లేదా అడిగిన నష్ట
...రిహారాన్ని చెల్లించాలని కోరారు. ఇంటికో
...భుత్వ ఉద్యోగం, డబుల్ బెడ్‌రూం ఇళ్లు,
...ూమికి బదులుగా భూమి, లేదా మూడు రెట్ల
...రిహారం ఇవ్వాలని స్పష్టం చేశారు. 2013
...ూసేకరణ చట్టాన్ని అమలు చేయాలని, అధిక
...ష్టం జరగకుండా పంపింగ్ ద్వారా
...త్యామ్నాయ మార్గాలు చూడాలని విన్న
...ంచారు.



...జనం
...త్రం
...లతో
...చిప్ప
...కంటే ప్రత్యామ్నాయ మార్గాలను
... 1,47,000 ఎకరాలకు సాగునీరు
...గే ఆయకట్టు కేవలం 27 వేల ఎకరాలే.
– కె.యాదగిరి, అమ్రాబాద్



...దాలా
...ాలకు
...న్నాం.
...తున్న
...ోషించుకుంటున్నాం. ప్రభుత్వం మా
..., ఇండ్లు ఇవ్వాలి.
– భూపతిరెడ్డి, మంచిప్ప



...వచ్చిన
...ష్ట పరి
...ధితుల
...అటవీ,
... ఈ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిం
...
– రవీందర్‌రెడ్డి, ఇన్‌చార్జి కలెక్టర్



# కూలి వెతలు

**ఉపాధి కూలీలకు అందని సొమ్ము ● జూన్ నుంచి చేతికి రాని డబ్బు**

**ఉమ్మడి జిల్లాలో రూ.11.66 కోట్లకు పైగానే బకాయిలు ● ఇబ్బందుల్లో 1.19 లక్షల కూలీలు**

**వాస్తవానికి 15 రోజులకోసారి డబ్బులివ్వాలి ● రెండు నెలలు గడిచినా అందని వైనం**

**మోర్తాడ్(బాల్కొండ):** ఉపాధి హామీ పథకం అమలులో జాతీయ స్థాయి అవార్డును సొంతం చేసుకున్న నిజామాబాద్ జిల్లాలో.. ప్రస్తుతం పరిస్థితి తారుమారైంది. ఉపాధి పని కల్పించడంలోనూ, చేసిన పనికి కూలి చెల్లించడంలోనూ తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోంది. సర్కారు నిధులు విడుదల చేయడంలో తాత్సారం చేస్తుండడంతో కూలీలకు నిర్ణీత సమయానికి డబ్బులు అందడం లేదు. ఫలితంగా బకాయిల బండ పేరుకుపోయింది. ఉమ్మడి జిల్లాలో కలిపి రూ.11,66,67,779 బకాయిలు కూలీలకు చెల్లించాల్సి ఉంది. పని చేసి, పొట్ట నింపుకొనే కూలీలకు సకాలంలో చేతికి డబ్బులు అందక పోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉపాధి పనికి వచ్చేందుకు వెనుకా ముందు ఆలోచిస్తున్నారు.



పని చేస్తున్న ఉపాధి కూలీలు (ఫైల్)

## పేరుకుపోయిన బకాయిలు..


ఉపాధి కూలీలకు చెల్లించాల్సిన డబ్బును ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జూన్ నెల నుంచి ఇప్పటివరకు కూలి అందించ లేదు. దీంతో భారీగా బకాయిలు పేరుకుపోయాయి. ప్రధానంగా హరితహారం కార్యక్రమంలో పని చేసిన కూలీలకు దాదాపు 80 రోజుల నుంచి సొమ్ము అందకపోవడంతో ఉపాధి పనులు చేయడానికి కూలీలు ఆసక్తి చూపడం లేదు. ఉపాధి పనులను నిరంతరం కొనసాగించడంతో పాటు నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. కానీ, కూలీలకు రోజుల తరబడి కూలి సొమ్ము చెల్లించడాన్ని నిలిపేయడంతో కూలీలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నిజామాబాద్ జిల్లాలో 50,064 మంది కూలీలకు రూ.4,80,99,517 చెల్లించాల్సి ఉంది. అలాగే, కామారెడ్డి జిల్లాలో 69,158 మంది కూలీలకు రూ.6,85,68,262 మేర బకాయి చెల్లించాల్సి ఉంది.

## కార్యాలయాల చుట్టూ చక్కర్లు..

ఉపాధి పని చేసే వారిలో నిరుపేదలు, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారే ఎక్కువగా ఉన్నారు. రెక్కాడితేగాని డొక్కాడని పరిస్థితి వారిది. నెలల తరబడి కూలి డబ్బులు చెల్లించక పోతే తమ పరిస్థితి ఏమిటని కూలీలు ప్రశ్నిస్తున్నారు. తమకు సొమ్ము చెల్లించడంలో ఎందుకు జాప్యం జరుగుతుందో తెలుసుకోవడానికి మండల కేంద్రాల్లోని ఉపాధి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి నిధులు విడుదల చేయాలని కోరుతున్నారు.

**ఉపాధి హామీ బకాయిల తీరు ఇలా..**

| నిజామాబాద్ జిల్లాలో | |
|---|---|
| కూలీలు | 50,064 |
| చెల్లించాల్సిన సొమ్ము | రూ.4,80,99,517 |
| **కామారెడ్డి జిల్లాలో** | |
| కూలీలు | 69,158 |
| చెల్లించాల్సిన బకాయిలు | రూ.6,85,68,262 |




## జరిమానాతో సహా చెల్లించాల్సిందే..

వాస్తవానికి ఉపాధి హామీ కూలీలకు ప్రతి పదిహేను రోజులకు ఒకసారి కూలి సొమ్ము అందించాలి. ఉపాధి హామీ చట్టంలో ఈ మేరకు స్పష్టంగా నిర్దేశించారు. అయితే, ప్రభుత్వం నుంచి సకాలంలో నిధులు రాకపోవడంతో కూలీలకు జరిమానాతో సహా చెల్లించాల్సి ఉంటుంది. ఇవ్వాల్సిన డబ్బుపై ఒక శాతం చొప్పున జరిమానాతో సహా చెల్లించాలి. గతంలోనూ సకాలంలో చెల్లించని కారణంగా కూలీలకు అదనపు సొమ్ము చెల్లించారు. అయితే, పని చేసుకొని వచ్చే డబ్బుతోనే కుటుంబాన్ని నెట్టుకొచ్చే కూలీలకు సకాలంలో డబ్బు అందితేనే ప్రయోజనం. లేకుంటే వారికి పొట్ట గడవడం కూడా కష్టమవుతుంది. అందుకే, నిర్దేశిత సమయంలోనే డబ్బులు ఇవ్వాలని కూలీలు కోరుతున్నారు.

**ఇబ్బందిగా ఉంది**



ప్రభుత్వం సకాలంలో కూలి సొమ్ము చెల్లించక పోవడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నాం. బీడీలు చుట్టడం సరిగా లేకపోవడంతో ఉపాధి పనులకు వెళ్తున్నాం. పదిహేను రోజులకు ఒకసారి కూలి చెల్లిస్తామని చెప్పారు కానీ, చానా రోజుల నుంచి కూలి చెల్లించడం లేదు.
– తిప్పనవేణి లక్ష్మి, ఉపాధి కూలీ, తొర్తి

**వెంటనే ఇవ్వాలి..**



ఉపాధి కూలీలకు బకాయి పడిన కూలి సొమ్మును చెల్లించడానికి వెంటనే నిధులు మంజూరు చేయాలి. సకాలంలో డబ్బులివ్వక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ఎప్పటిదప్పుడు పైసలు ఇస్తే అందరూ పనికి వస్తారు. లేకపోతే వచ్చే వారు కూడా మానేస్తారు.
– ఎర్ర లలిత, ఉపాధి కూలీ, తొర్తి

**త్వరలోనే నిధుల విడుదల..**

పెండింగ్‌లో ఉన్న ఉపాధి కూలీల బకాయి నిధులు త్వరలోనే మంజూరవుతాయి. కూలీలు చేసిన పనికి ఎంత కూలి అవసరమో లెక్క తీసి ప్రభుత్వానికి లేఖ రాశాం. త్వరలోనే నిధులు మంజూరు చేసే అవకాశం ఉంది. వారం, పది రోజుల్లో బకాయిలు విడుదల కావొచ్చు.
– వెంకటేశ్వర్లు, పీడీ, డ్వామా



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మామిడి హరికృష్ణ

## ● జానపదాలకు పూర్వ వైభవం

**నిజామాబాద్ కల్చరల్(నిజామాబాద్ అర్బన్):** అంతరించిపోతున్న జానపద కళలకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, అందుకే జానపద కళలకు పెద్దపీట వేస్తుందని భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ తెలిపారు. ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో మంగళవారం రాత్రి నిర్వహించిన జానపద జాతర కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంతరించిపోతున్న జానపద కళలను కాపాడుకునేందుకు సీఎం కేసీఆర్ త్వరలో జానపద అకాడమీని ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే జానపద కళాకారులను అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. అనంతరం జిల్లాకు చెందిన జానపద కళాకారులు తమ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. నృత్యాలు, చిందు భాగవతం, డప్పుదరువు, సన్నాయి వాయిద్యాలు, యక్షగానం సభికులను అలరించాయి. జానపద కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.లింగన్న, నారాయణ, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# విడుదల కాని సబ్సిడీ నిధులు

- రైతులకు అందని వ్యవసాయ పరికరాలు
- 2017-18 ఆర్థిక సంవత్సరానికి దరఖాస్తులు స్వీకరించిన అధికారులు
- సమయం మించిపోతున్నా రైతులకు తప్పని ఎదురుచూపు

**మోర్తాడ్(బాల్కొండ):** రైతులకు అవసరమైన వ్యవసాయ పరికరాలను సబ్సిడీపై అందించడానికి ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదు. దీంతో ఖరీఫ్ సీజన్ దాటిపోతున్నా రైతులకు పరికరాలు అందలేదు. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా ప్రభుత్వం 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సబ్సిడీ కోసం నిధులు కేటాయిస్తున్నట్లు బడ్జెట్‌లోనే ప్రకటించింది. ఆయా జిల్లాలకు సబ్సిడీకి అవసరమైన నిధులను విడుదల చేయకపోవడంతో రైతులకు మాత్రం పరికరాలు అందలేక పోతున్నాయి. మే నెలలోనే వ్యవసాయ శాఖ అధికారులు రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఒక్కో మండలంలో 50 నుంచి 75 మంది రైతులు వ్యవసాయ పరికరాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. రెండు జిల్లాల్లో వ్యవసాయ పరికరాల కోసం దరఖాస్తులు చేసుకున్న రైతుల సంఖ్య మూడువేలకు పైగా ఉంది. వ్యవసాయ పరికరాలకు అన్నింటికి ఒకే విధమైన సబ్సిడీని ఇవ్వకుండా ఒక్కో పరికరానికి ఒక విధమైన సబ్సిడీని అందిస్తున్నారు. వ్యవసాయ పరికరాలపై 33 శాతం నుంచి 50 శాతం వరకు సబ్సిడీని అందిస్తున్నారు. గతంలో సబ్సిడీపై పరికరాలను పొందిన రైతులకు కాకుండా ఇప్పటికీ సబ్సిడీ పొందని రైతుల నుంచి పరికరాలను అందించడానికి వ్యవసాయ శాఖ దరఖాస్తులను స్వీకరించింది. థైవాన్ స్ప్రే పంప్‌లకు మార్కెట్‌లో ధర రూ.16వేల వరకు ఉండగా 50 శాతం సబ్సిడీపై రూ.8వేలకు అందిస్తున్నారు. చేతి పంపులకు మార్కెట్‌లో ధర రూ. వెయ్యి వరకు ఉండగా 33 శాతం సబ్సిడీపై ఈ పంపులను అందిస్తున్నారు. అలాగే బ్యాటరీతో నడిచే పంపుకు రూ.4,500 ధర ఉండగా ఈ పంపులను కూడా 33 శాతం సబ్సిడీపై అందిస్తున్నారు. రోటవేటర్‌కు మార్కెట్‌లో రూ.6వేలు, గొర్రుకు రూ.10వేలు, ఫ్లవ్‌లకు రూ.24వేల ధర ఉండగా వీటిని 50 శాతం సబ్సిడీపై అందిస్తున్నారు. మక్కలను వలిచే యంత్రాలను 33 శాతం సబ్సిడీపై అందిస్తున్నారు. ఈ యంత్రాల ధర మార్కెట్‌లో రూ.2లక్షల వరకు ఉంది. పరికరాలను తయారు చేసే కంపెనీలు అన్ని ఒకే విధంగా ధర నిర్ణయించకుండా కొంత ఎక్కువ, తక్కువగా ధరలను అమలు చేస్తున్నాయి.పరికరాలను ఎప్పుడు అందిస్తారని రైతులు వ్యవసాయ శాఖ అధికారులను ప్రశ్నిస్తే వారి నుంచి ఎలాంటి సమాధానం రావడం లేదు. సబ్సిడీకి అవసరమైన నిధులు మంజూరు కానిది పరికరాలను అందించలేమని అధికారులు తేల్చి చెబుతున్నారు. బడ్జెట్‌లో నిధులు కేటాయించినా నిధులు విడుదల కాకపోవడంతో తాము ఏమి చేయలేమని వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వ్యవసాయ శాఖ ద్వారా అందించే పరికరాలకు నిధులు కేటాయించాలని రైతులు కోరుతున్నారు.

# 9 సబ్సిడీ గొర్రెలు మృతి

**మోర్తాడ్:** గొర్రెల పెంపకందారులకు ప్రభుత్వం సబ్సిడీపై అందించిన యూనిట్లలోని తొమ్మిది గొర్రెలు మంగళవారం మృతి చెందాయి. అనంతపురం నుంచి తెప్పించిన యూనిట్లలోని గొర్రెలకు ఎలాంటి ఇబ్బంది లేదని కోరింత ఆకును వర్షం కురిసిన తరువాత తినడంతోనే గొర్రెలు మృతి చెందాయని పశు సంవర్ధక శాఖ సిబ్బంది వివరించారు. గొర్రెలకు బీమా సౌకర్యం ఉండటంతో పరిహారం అందుతుందని అధికారులు తెలిపారు. పెంపకందారులు చనిపోయిన గొర్రెల వివరాలను గ్రామ రెవెన్యూ అధికారి వద్ద నమోదు చేయించారు.


మరణించిన గొర్రెను చూపుతున్న లబ్ధిదారు

# ధ్రువీకరణ విత్తనాలపై అవగాహన

**భీమ్‌గల్ :** మండలంలోని సుదర్శన్ నగర్ తండాలో మంగళవారం వ్యవసాయశాఖ అధికారులు రైతులకు ధ్రువీకరణ విత్తనం(సెర్టిఫైడ్ సీడ్స్)పై అవగాహన కల్పించారు. వ్యవసాయ శాఖ డాట్ కోఆర్డినేటర్ నవీన్ మాట్లాడుతూ రైతులు తమకు తాముగా స్వతంత్ర్యంగా విత్తనాలు తయారు చేసుకునే విధానం, మెలకువలు తెలియజేశారు. దీంతో పాటు సోయాబీన్ పంటను పరిశీలన చేసి దానికి తగిన సలహాలు, సూచనలు చేశారు. వరిలో 2 మీటర్లకు ఒక కాలిబాట ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి ఎస్. శృతి, ఎఫ్‌టీసీ ఏవోలు సౌమ్య, పల్లవి, ఏఈవో సాయిరామరాజ్, రైతులు పాల్గొన్నారు.

# వరిలో చీడపీడలు యాజమాన్య పద్ధతులు

## మొగిపురుగు నివారణ చర్యలు

**నిజాంసాగర్(జుక్కల్):** వివిధ రకాల పురుగులతో వరిలో సుమారు 25-30 శాతం దిగుబడు లను రైతాంగం నష్టపోతున్నారు. వాటిలో కాండం తొలిచే (మొగి) పురుగు మరియు సుడిదోమ హనికరమైనవి.తెగుళ్ల నివారణకు రైతులు ముందుజాగ్రత్తగా తీసు కోవాల్సిన యాజమన్యా పద్ధతులు, నివారణ చర్యలను నిజాంసాగర్ మండల వ్యవసాయ విస్తీర్ణాధికారి రవీందర్ రైతులకు వివరించారు. నిజాంసాగర్ ప్రాజెక్టు మొదటి ఆయకట్టు కింద ఆలస్యంగా వరి పంటలను సాగు చేయడంతో పాటు బోరుబావులు, చెరువుల కింద సాగు చేస్తున్న వరి పంటలపైన తెగుళ్ల బెడద నెలకొంది. పలు గ్రామాల్లో నెలకొన్న తెగుళ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు.


మొగిపురుగు బారిన పడిన వరి పంట


పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి రవీందర్

### కాండం తొలిచే (మొగి) పురుగు..

ఇది నారుమడిలో ఆశిస్తే మొక్కలు, పిలక దశలో ఆశిస్తే మొవ్వుల ఎండి చనిపోతాయి. అంకురం నుంచి చిరుపొట్టదశలో ఆశిస్తే, ఈనిన తర్వాత తెల్లకంకులు బయటకు వస్తాయి. ఆలస్యంగా లేదా ముదురు నారు నాటడం, కరువు పరిస్థితులు, తక్కువ రాత్రి ఉష్ణోగ్రతలు ఉండి, సూర్యరశ్మి రోజుకు 7 గంటల కంటే ఎక్కువ, నత్రజని తక్కువగా వాడటంతో కాండం బలహీనం కావడం మొగిపురుగు ఆశించడానికి అనుకూలం.

ముదురు గోధుమ, ఎండుగడ్డి, పసుపు రంగుల్లో ఉన్న ఆడపురుగుల ముందు జత రెక్కలపై నల్లటి మచ్చ కలిగి ఉంటాయి. గోధుమ రంగు వెంట్రుకలతో కప్పబడిన గుడ్ల సముదాయం చిన్న గోధుమ రంగు ముద్ద వలే ఆకు కొనలపై లేదా కాండం మీద కనబడుతుంది. తెలుపు- గోధుమ రంగులో ఉండే పిల్ల పురుగుల (లార్వా) తల ఎదిగిన తర్వాత నారింజ- పసుపు రంగు కలిగి ఉంటుంది. చదరపు మీటరుకు ఒక తల్లి పురుగు లేదా గుడ్ల సముదాయం లేదా 10 శాతం చచ్చిన మొవ్వలు లేదా లింగాకర్షక బుట్టలతో వారానికి బుట్టకు 25-30 మగ రెక్కల పురుగులు గమనించనప్పుడు మాత్రమే సస్యరక్షణ చర్యలు చేపట్టాలి.

### నారుమడి నుంచి కాండం తొలిచే పురుగు ఆశిస్తుంది

నారు పీకే సమయానికి వారం రోజుల ముందు నారుమడికి కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలను ఎకర నారుమడికి చల్లి, ఆ మడిలో నీరు ఇంకెటట్టు చేయాలి. పిలకలు లేదా దుబ్బు (గంట పోసే)చేసే దశలో కార్బోఫ్యూరాన్ 3. జి గుళికలను ఎకరానికి 10 కిలోల చొప్పున లేదా కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్.పి మందును ఎకరానికి 400 గ్రాముల చొప్పున పిచికారి చేయాలి. అంకురం నుంచి చిరుపొట్టదశలో క్లోరాంట్రానిలిప్రొల్ 60 ఎమ్ఎల్ మందును ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి

### ఉల్లికోడు తెగులు ప్రభావం

వరిపంటపై ఆశించే ఉల్లికోడును దుంపరోగం, గొట్టాలు, గొట్టపు పురుగు అని వాడుక భాషల్లో పిలుస్తారు. ఖరీఫ్ సీజన్‌లో సాగు చేస్తున్న వరిపైర్లపైన ఉల్లికోడు ఉధృతంగా ఉంది.

**లక్షణాలు**

వరి పిలక దశలో అంకురం ఉల్లికాడవలే లేత ఆకుపచ్చని పొడుగాటి గొట్టంలా మార్పు చెందుతుంది. ఆలస్యంగా నాట్లు వేయడం, గాలిలో తేమ ఎక్కువగా ఉండటం వల్ల వరిలో ఎక్కువగా ఆశిస్తుంది.

**నివారణ:**

వరిపైర్ల పైన ఆశించిన ఉల్లికోడు తెగుళ్ల నివారణకు కార్బోఫిరాన్ త్రీ గుళికలు 10 కిలోల చొప్పున ఎకరానికి చల్లాలి. లేదా ఫోరేట్ 10 జి 5 కిలోల గుళికలను ఎకరం పొలంలో చల్లాలి.

# ఎస్సారెస్పీలో జల విద్యుదుత్పత్తికి సిద్ధం

- ప్రాజెక్ట్ నీటి మట్టం 164 అడుగులకు చేరితే విద్యుదుత్పత్తి చేపట్ట వచ్చు
- సిద్ధం చేసిన జెన్‌కో అధికారులు

**బాల్కొండ:** శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నీటి ఆధారంగా నిర్మించిన ఎస్సారెస్పీ జల విద్యుత్తు ఉత్పత్తి కేంద్రం విద్యుదుత్పత్తికి సిద్ధంగా ఉంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నీటి మట్టం 1064 అడుగులకు చేరితే జల విద్యుదుత్పత్తి చేపట్ట వచ్చని జెన్‌కో అధికారులు తెలిపారు. ప్రస్తుతం ప్రాజెక్ట్ నీటి మట్టం 1066.50 అడుగుల చేరువలో ఉంది.ప్రాజెక్ట్ నుంచి కాకతీయ కాలువ ద్వార నీటి విడుదల కొనసాగితే జల విద్యుత్తుత్పత్తి ప్రారంభమవుతుంది. ప్రస్తుతం కాకతీయ కాలువ ద్వార 500 క్యూసెక్కుల నీటి విడుదల జరుగుతుంది.


విద్యుత్ ఉత్పత్తి చేసే టర్బయిన్లు

**నాలుగు టర్బయిన్లు..**

ఎస్సారెస్పీ జల విద్యుత్తుత్పత్తి కేంద్రంలో నాలుగు విద్యుత్తు టర్బయిన్లు ఉన్నాయి. ఒక్కో టర్బయిన్ ద్వార 9 మెగావాట్ల విద్యుదుత్పత్తి తయారు చేయవచ్చు. రోజుకు 36 మెగావాట్ల విద్యుదుత్పత్తి జరుగుతుంది. ఇక్కడ టర్బయిన్లు స్విజర్లాండ్ పరిజ్ఞానంతో నిర్మించారు. గతంలో మూడు టర్బయిన్లు మాత్రమే అందు బాటులో ఉండేవి. 2010లో నాలుగో టర్బయిన్ విద్యుత్ ఉత్పత్తికి సిద్ధం కావడంతో అమల్లోకి తెచ్చారు. ప్రతి టర్బయిన్‌కు 2200 క్యూసెక్కుల నీటి విడుదల జరిగితేనే పూర్తి స్థాయిలో 9 మెగావాట్ల విద్యుదుత్పత్తి జరుగుతుంది. కాకతీయ కాలువ ద్వార 8800 క్యూసెక్కుల నీరు విడుదల జరిగితే పూర్తి స్థాయిలో 36 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది. కాకతీయ కాలువ నీటి విడుదల ఆధారంగానే విద్యుదుత్పత్తి ఆధార పడి ఉంది.జెన్‌కో గేట్ల ద్వార ప్రాజెక్ట్‌నుంచి కాకతీయ కాలువకు నీటి సరఫరా జరుగుతుంది. ప్రతి ఆర్థిక సంవత్సరం విద్యుదుత్పత్తి లెక్కిస్తారు.

## విద్యుదుత్పత్తికి సిద్ధంగా ఉన్నాం

ప్రాజెక్ట్ నుంచి నీటి ఆధారంగా విద్యుదుత్పత్తి ఆధార పడి ఉంది. ప్రస్తుతం విద్యుదుత్పత్తి చేయుటకు సిద్ధంగా ఉన్నాం. ప్రాజెక్ట్ నీటి మట్టం 1064 అడుగుల నుంచి కాకతీయ కాలువకు జెన్‌కో గేట్ల ద్వారా నీటి విడుదల చేపట్టవచ్చు.

– చంద్రయ్య, జెన్‌కో ఎస్ఈ, ఎస్సారెస్పీ

## గత ఐదు సంవత్సరాలుగా విద్యుదుత్పత్తి లెక్కలు..

| | |
|---|---|
| 2010-11 | 82 మిలియన్ యూనిట్లు |
| 2011-12 | 88 మి.యూ |
| 2012-13 | 16 మి.యూ |
| 2013-14 | 85 మి.యూ |
| 2014-15 | 12 మి.యూ |
| 2015-16 | జరగలేదు |
| 2016-17 | 89 మి.యూ |


ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు 2015-16 లో విద్యుదుత్పత్తి జరగలేదు.అత్యధికంగా 1998-99 లో 137 మి. యూనిట్ల విద్యుదుత్పత్తి జరిగింది.

# వాడిపోతున్న పత్తి..

## ఆందోళన చెందుతున్న రైతులు

**సదాశివనగర్(ఎల్లారెడ్డి):** ఉదయం పూట బాగున్న పత్తి ఉన్నట్టుండి సాయంత్రం అయ్యే సరికి ఒక్కసారిగా వాడిపోయినట్లు కనబడుతోంది. దీంతో సాగు చేసిన రైతులు ఆందోళన చెందుతున్నారు. సదాశివ నగర్, మర్కల్, తిర్మన్‌పల్లి, ధర్మారావ్‌పేట్ గ్రామాల శివారులో సాగు చేసిన పత్తి పంట సాయంత్రం వేళలో పూర్తిగా వాడి చూపడడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. సదాశివనగర్‌కు చెందిన మెకానిక్ సుధాకర్ రెడ్డి, జనగామ రాజు, వంగిటి రమేశ్ రెడ్డి, భాస్కర్‌లకు చెందిన పత్తి పంటలు పూర్తిగా వాడి చూపాయి. ఈ రైతులు రాశి-55, కావేరి కంపెనీలకు చెందిన విత్తనాలను నాటినట్లు రైతులు పేర్కొంటున్నారు. సుధాకర్ రెడ్డికి చెందిన రెండెకరాలు, జనగామ రాజుకు చెందిన రెండెకరాలు, రమేశ్ రెడ్డికి చెందిన ఎకరం, భాస్కర్‌కు చెందిన ఎకరం పత్తి పంట పూర్తిగా వాడి చూపింది. దీంతో తాము తీవ్రంగా నష్టపోయామని రైతులు పేర్కొంటున్నారు.


వాడిన పత్తిని చూపుతున్న రైతులు




భారీ ప్రమాదాలు
తీవ్ర గాయాలు
ఇతర ప్రమాదాలు
మరణాలు

*సంఖ్యలకు ఇచ్చిన రంగుల ఆధారంగా..*

గత ఐదేళ్లలో సింగరేణి కాలరీస్ సంస్థలో ప్రమాదాల వివరాలు

సింగరేణిలో బొగ్గు వెలికితీత కోసం వందల కోట్ల రూపాయలు వెచ్చించి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నా ప్రమాదాలు మాత్రం తగ్గడం లేదు. ఐదు జిల్లాల్లో విస్తరించి ఉన్న సింగరేణి కాలరీస్ కంపెనీ పరిధిలో 17 ఓపెన్ కాస్ట్ గనులు, 30 భూగర్భ గనులు ఉండగా, వీటిలో 56 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. యేటా 600 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాగించే ఈ సంస్థ ఆదాయం 2015–16లో రూ. 1066 కోట్లు.

దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బొగ్గు ఉత్పత్తి సంస్థ కోల్ ఇండియా లిమిటెడ్ పరిధిలో బీసీసీఎల్, సీసీఎల్, ఈసీఎల్, ఎంసీఎల్, ఎన్‌సీఎల్, ఎస్ఈసీఎల్, డబ్ల్యూసీఎల్, సీఎంపీడీఐతోపాటు నార్త్ ఈస్టర్న్ కోల్ ఫీల్డ్స్ కంపెనీలు వివిధ రాష్ట్రాల్లో బొగ్గు ఉత్పత్తి చేస్తున్నాయి.

# ప్రమాదాల సింగరేణి!

- ★ అధునాతన పరికరాలు వినియోగించినా తగ్గని ప్రమాదాలు
- ★ కోల్ ఇండియా పరిధిలోని 8 కంపెనీల్లో తక్కువ ప్రమాదాలు
- ★ గడిచిన ఐదేళ్లలో ఏటా సగటున 10 మరణాలు
- ★ వందల సంఖ్యలో గాయాల పాలవుతున్న కార్మికులు
- ★ కోల్ ఇండియాలో ప్రతి 3 లక్షల మందిలో గాయాలైన వారు 0.2%
- ★ సింగరేణిలో ప్రతి 3 లక్షల మందికి 7 శాతానికి పైగా నమోదు




మంచిర్యాల నుంచి పోలంపల్లి ఆంజనేయులు:

సింగరేణి సంస్థలోని 30 భూగర్భ గనుల్లో 34వేల మంది కార్మికులు పనిచేస్తుండగా, బొగ్గు ఉత్పత్తి యేటా 106 లక్షల టన్నులు. ఈ భూగర్భ గనుల్లో నుంచి బొగ్గును వెలికితీసే క్రమంలోనే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. భూగర్భ గనుల్లో రూఫ్ వాల్, సైడ్ వాల్ ప్రమాదాలతోపాటు విషవాయువులు వెలువడడం, హాలేజ్ ప్రమాదాలు ఎక్కువ. వీటి నివారణకు సంస్థ అధునాతన టెక్నాలజీతో గత కొంతకాలంగా లాంగ్‌వాల్, కంటి న్యూయస్ మైనర్, బ్లాస్టింగ్ గ్యాలరీ, ఎస్టీఎల్, ఎల్‌హెచ్‌డీ పద్ధతులను వినియోగిస్తోంది. అయినా అడపాదడపా ప్రమాదాలు జరుగుతూ పదుల సంఖ్యలో కార్మికులు మరణిస్తుండగా, వందల సంఖ్యలో కార్మికులు గాయాలపాలై ఇంటికే పరిమితమవుతున్నారు.

## సింగరేణి సంస్థలో భద్రత కోసం పాటిస్తున్న ప్రమాణాలు..

- ❐ సిమ్‌టార్స్, ఆస్ట్రేలియా కంపెనీ సహకారంతో సేఫ్టీ మేనేజ్‌మెంట్ సిస్టం అభివృద్ధిపై సింగరేణిలో శిక్షణ ఇప్పిస్తున్నారు.
- ❐ సేఫ్టీ వీక్, ఫస్ట్ ఎయిడ్, రెస్క్యూ కాంపిటేషన్స్‌ను కంపెనీ స్థాయిలో నిర్వహిస్తున్నారు. అలాగే సేఫ్టీ కాన్ఫరెన్స్‌ల నిర్వహణ, బొగ్గు గనుల్లో భద్రతపై స్టాండింగ్ కమిటీ సూచనలను తీసుకోవడం, ట్రైపార్టీ భద్రతా సమీక్ష సమావేశాలు జరుపుతున్నారు.
- ❐ జియో టెక్నికల్ స్టడీస్‌కు అనుగుణంగా గనుల పైకప్పు ఏర్పాటు చేయడం.
- ❐ మైనర్, లాంగ్ వాల్ టెక్నాలజీస్‌ను ప్రవేశపెట్టి పనుల సమయంలో భద్రతను పెంచడం
- ❐ రెసిన్ క్యాప్సుల్ బోల్టింగ్‌ల కోసం రూఫ్ బోల్టర్స్‌ను ఏర్పాటు చేయడం
- ❐ అన్ని భూగర్భ గనుల్లో 'మెన్ సపోర్ట్ సిస్టమ్స్' ఏర్పాటు
- ❐ భూగర్భ గనుల్లో మిథేన్, కార్బన్ మోనాక్సైడ్ వాయువుల వల్ల ప్రమాదం జరగకుండా మానిటరింగ్ సిస్టం ఏర్పాటు.
- ❐ రాడార్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో భద్రతను పర్యవేక్షించే దిశగా ఆలోచనలు చేయడం.




# కళతప్పిన 'సాగరం'

కామారెడ్డి నుంచి సేపూరి వేణుగోపాలచారి:

వరుస కరువులతో అల్లాడిన ఇందూరు ప్రజల సాగు, తాగు నీటి కష్టాలను తీర్చేందుకు నిజాంల కాలంలో నిర్మించిన జలాశయం నిజాం సాగర్ ప్రాజెక్టు. సుమారు 2.75 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించాలన్న లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు తెలంగాణలోనే మొదటి బహుళార్థసాధక ప్రాజెక్టు. సాగర గర్భం నిండా పూడిక నిండడం, ఎగువన ఆనకట్టలు కట్టడంతో ఈ ప్రాజెక్టు జీవకళ కోల్పోతోంది. పూర్తిస్థాయిలో రెండు పంటలకు నీరందించలేకపోతోంది.

మంజీరా ఉపనదిపై నిజాంసాగర్ మండలం అచ్చంపేట గ్రామం వద్ద 1923లో ప్రారంభమైన నిజాంసాగర్ నిర్మాణం 1931లో పూర్తయింది. ప్రస్తుత కామారెడ్డి జిల్లాలోని బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాలతోపాటు నిజామాబాద్ జిల్లాకు ప్రధాన నీటి వనరుగా ఈ ప్రాజెక్టు నిలుస్తోంది. ఆయకట్టు విస్తీర్ణం 2.75 లక్షల ఎకరాలు. బోధన్, నిజామాబాద్ పట్టణాల ప్రజల తాగునీటి అవసరాలనూ తీరుస్తోంది.

## వైఎస్ హయాంలో రూ. 459.5 కోట్లు..



చివరి ఆయకట్టు వరకు నీరందించాలన్న లక్ష్యంతో నిజాంసాగర్ ప్రాజెక్టు ప్రధాన కాలువ ఆధునికీకరణ పనుల కోసం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి రూ.459.5 కోట్లు మంజూరు చేశారు. ఆ నిధులతో ప్రధాన కాలువకు సిమెంట్ లైనింగ్ చేపట్టారు. పనులు చివరిదశలో ఉన్నాయి. ప్రధాన కాలువ పటిష్టం అవుతుండడంతో ప్రాజెక్టు ఆధునికీకరణపై దృష్టి సారించాలని, నీటినిల్వ సామర్థ్యం పెంచాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

## భారీగా పేరుకుపోయిన మట్టి..




కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దుల్లో కురిసిన వర్షాల వల్ల వరదలతోపాటు మట్టిరావడంతో ప్రాజెక్టులోకి పూడిక చేరి నీటి నిల్వ సామర్థ్యం తగ్గింది. దీంతో ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరందించడం కష్టంగా మారింది. వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసి పూర్తిస్థాయిలో నిండినా.. రబీకి బెంగ తప్పడం లేదు. ఎగువన మంజీర నదిపై ప్రాజెక్టులు నిర్మించడంతో ప్రాజెక్టు నిండడమే గగనమవుతోంది.

## ప్రాజెక్ట్ రిపోర్టు

| | |
|---|---|
| ప్రాజెక్టు : నిజాంసాగర్ | ఆయకట్టు : 2.75 లక్షల ఎకరాలు |
| సమయం : 1923 -1931 | ప్రధాన కాలువ : 155 కిలోమీటర్లు |
| నిర్మాణం : మంజీర నది | డిస్ట్రిబ్యూటరీలు : 84 |
| వ్యయం : రూ. 3.15 కోట్లు | |
| నీటినిల్వ(అప్పట్లో): 1,400 అ. | |
| 1975లో నిల్వ : 11.89 టీఎంసీలు | |
| 1978లో నిల్వ : 1,405 అ. | |

*"ప్రాజెక్టు వద్ద జల విద్యుదుత్పత్తి కేంద్రం, అచ్చంపేటలో చేపపిల్లల ఉత్పత్తి కేంద్రం ఉన్నాయి. 1978లో ఈ ప్రాజెక్టు ఎత్తు 4.5 అడుగుల మేరకు పెంచారు.*

## సర్వే చేసి రెండేళ్లైనా..

రెండేళ్ల క్రితం రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల మాదిరిగా నిజాం సాగర్ ప్రాజెక్టులో నీటినిల్వ సామర్థ్యంపై ఆంధ్రప్రదేశ్ ఇంజినీరింగ్ రిసోర్స్‌సెంటర్ అధికారులు పదిహేను రోజులపాటు సర్వే చేశారు. సర్వే పూర్తై రెండేళ్లు కావస్తున్నా.. నిజాంసాగర్ ప్రాజెక్టులో నీటినిల్వ సామర్థ్యం ఎంత ఉందన్న లెక్కను అధికారులు తేల్చలేకపోతున్నారు.

## 4.5 అడుగులు ఎత్తు పెంచినా..

1975 సంవత్సరంలో ప్రాజెక్టు నీటినిల్వ సామర్థ్యంపై ఇంజినీరింగ్ అధికారులు సర్వే చేశారు. 11.89 టీఎంసీలకు నీటి సామర్థ్యం పడిపోయినట్లు గుర్తించి, ప్రాజెక్టు ఎత్తు పెంచాలని సిఫారసు చేశారు. దీంతో ఎఫ్ఆర్ఎల్ లెవన్‌ను 4.5 అడుగులకు పెంచారు. 1978 సంవత్సరం నుంచి ప్రాజెక్టు నీటిమట్టం 1,405 అడుగులతో 17.8 టీఎంసీలకు చేరింది.



*"నిజాంసాగర్‌కు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ అయిన సింగూరు నుంచి నీటిని హైదరాబాద్ ప్రజల తాగునీటి అవసరాలకు వినియోగిస్తుండడం, తాజాగా సింగూరు ప్రాజెక్టు పరీవాహక ప్రాంతాలకు సాగునీటిని అందించే కార్యక్రమాలు చేపట్టడంతో నిజాంసాగర్ జలకళ కోల్పోయింది.*

| సంవత్సరం | నీటిమట్టం | వదిలిన నీళ్లు (టీఎంసీల్లో) |
|---|---|---|
| 2008-09 | 17.8 | 13.6 |
| 2009-10 | 1.6 | - |
| 2010-11 | 17.8 | 12.8 |
| 2011-12 | 16.7 | 8.2 |
| 2012-13 | 4.0 | - |
| 2013-14 | 15 | - |
| 2014-15 | 3.8 | - |
| 2015-16 | 0.4 | - |
| 2016-17 | 17.8 | 33.07 |
| 2017-18 | 1.3 | - |



## వెండితెర



**నేనే రాజు నేనే మంత్రి**
ప్రియా 70ఎంఎం(కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15
**ఫిదా**
ప్రియాఏసియన్ (కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15
**జయ జానకి నాయక**
దర్శన్ డీలక్స్ (కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15
**లై**
శాంతి (కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

# జోరుగా వ్యాక్సినేషన్



భిక్కనూరులో వ్యాక్సిన్ వేస్తున్న సిబ్బంది



సరంపల్లిలో..



సోమారంపేటలో..

**భిక్కనూరు :** భిక్కనూరు మండల కేంద్రంతో పాటు కాచాపూర్, పెద్దమల్లారెడ్డి, భాగిర్తిపల్లి, ఇసన్నపల్లి గ్రామాల్లో రుబెల్లా వ్యాక్సిన్ టీకాలను వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు మంగళవారం వేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు యాదమ్మ, మాధవీలత, వీణారాణి, మమత, కవిత, ప్రమీళ పాల్గొన్నారు.

**దోమకొండలో..**

**దోమకొండ:** మండలంలోని మూడు గ్రామాల్లో మంగళవారం ఎమ్మార్ వ్యాక్సినేషన్ వేశారు. ముత్యంపేట, సంఘమేశ్వర్, బీబీపేట మండల కేంద్రాల్లో విద్యార్థులకు ఎమ్మార్ వ్యాక్సినేషన్ టీకాలను వేసినట్లు మండల వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో సంజీవ్‌రెడ్డి, ఆయా గ్రామాల ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎం రాంచంద్రం, లక్ష్మిపతి, విజయ్‌కుమార్, మండల వైద్యసిబ్బంది డబేరా, రాజేశ్వరి, లింగం, వినోద్‌కుమార్, శ్రీలత, సుకన్య పాల్గొన్నారు.

**రెండు గ్రామాల్లో..**

**మాచారెడ్డి:** మండలంలోని బంజపల్లి, సోమారంపేటలో మంగళవారం చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సినేషన్ వేశారు. 9 నెలల నుంచి 15ఏళ్లలోపు పిల్లలకు ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో ఆరోగ్య సిబ్బంది ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా మాచారెడ్డి వైద్యాధికారి రాజుగౌడ్ మాట్లాడారు. 521 మంది పిల్లలకు గాను 416 మందికి ఎంఆర్ వ్యాక్సిన్ వేసినట్లు ఆయన వెల్లడించారు.

## సిద్ధరామేశ్వరాలయంలో హుండీ లెక్కింపు



హుండీ లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

**భిక్కనూరు:** భిక్కనూరు సిద్ధరామేశ్వర ఆలయ హుండీని మంగళవారం లెక్కించారు. శ్రావణమాసం నెలరోజుల పాటు భక్తులు స్వామివారికి హుండీ రూపంలో చెల్లించిన నగదును లెక్కించగా రూ.4 లక్షల 82,830లు వచ్చాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ఫౌండర్ ట్రస్టీ ప్రభు లింగప్ప, ఈఓ శ్రీధర్, సర్పంచ్ నర్సిం హారెడ్డి, భక్త కమిటీ ప్రతినిధులు మహేందర్‌రెడ్డి, లింబాద్రి, మహిపాల్ రెడ్డి, చీకోటి నాగభూషణం పాల్గొన్నారు.

## దివ్యాంగుడికి సైకిల్ అందజేత



మూడు చక్రాల సైకిల్ అందజేస్తున్న జేసీ

**కామారెడ్డి అర్బన్ :** జనహిత కార్యక్రమానికి వచ్చి తనకు మూడు చక్రాల కావాలని దరఖాస్తు చేసిన వెంటనే సైకిల్‌ను అందజేసినట్లు ఐసీడీఎస్ జిల్లా అధికారిణి రాధమ్మ తెలిపారు. తాడ్వాయి మండలం ఎండ్రియాల్‌కు చెందిన గుండ్రెడ్డి లింగారెడ్డి అనే దివ్యాంగుడు జనహితలో మూడు చక్రాల సైకిల్ కోసం దరఖాస్తు పెట్టుకోగా కలెక్టర్ ఆదేశాల మేరకు జేసీ సత్తయ్య చేతుల మీదుగా ట్రై సైకిల్ అందజేశామన్నారు.

## మండపాల నిర్వాహకులు అనుమతి తీసుకోవాలి

**దోమకొండ:** వినాయక మండపాల నిర్వాహకులు పోలీసులు నుంచి కచ్చితంగా అనుమతి తీసుకోవాలని భిక్కనూరు సీఐ కోటేశ్వర్‌రావ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఆయన మండపాల నిర్వాహకులతో శాంతికమిటీ సమావేశం నిర్వహించి మాట్లాడారు. వినాయక మండపాల నిర్వాహకులు తమ పేర్లను పోలీస్‌స్టేషన్‌లో నమోదు చేయించుకోవాలని కోరారు. డీజేలకు అనుమతి లేదన్నారు. సమావేశంలో తహసీల్దార్ సాయిభుజంగ్‌రావ్, బీబీపేట ఎస్‌ఐ రవిబాబు, ఎఎస్‌ఐ నర్సింలు, గ్రామానికి చెందిన మండపాల నిర్వహకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు వ్యాక్సిన్ వేసే ప్రాంతాలివే..

**దోమకొండ:** మండలంలోని గొట్టిముక్కుల, చింతమాన్‌పల్లి గ్రామాల్లో బుధవారం ఎమ్మార్ వ్యాక్సినేషన్ వేయనున్నట్లు మండల వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఆయా గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వ్యాక్సినేషన్ టీకాలను వేస్తామని ఆయన పేర్కొన్నారు.

**భిక్కనూరులో..**

**భిక్కనూరు:** మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో రూబెల్లా వ్యాక్సిన్ టీకాలు వేయించుకుని చిన్నారులకు, విద్యార్థులకు బుధవారం టీకాలను వేయనున్నట్లు ఎంపీహెచ్‌ఈవో రమేశ్ మంగళవారం తెలిపారు.

## 7వ రోజుకు చేరిన బీపీఎంల సమ్మె

**కామారెడ్డి అర్బన్:** అఖిలభారత గ్రామీణ తపాల ఉద్యోగుల యూనియన్ పిలుపు మేరకు కామారెడ్డి ప్రధాన తపాల కార్యాలయం ఎదుట బీపీఎంలు చేస్తున్న సమ్మె మంగళవారం నాటికి 7వ రోజుకు చేరుకుంది. బీపీఎంలకు 8 గంటల పని కల్పించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోర్టు తీర్పు ప్రకారం పెన్షన్ మంజూరు చేయాలని, టార్గెట్‌ల పేరులతో ఉన్నతాధికారుల వేధింపులను మానుకోవాలని నిరసనలో పాల్గొన్న యూనియన్ నాయకులు వెంకటరాంరెడ్డి, రాజేశ్వర్‌రావు, రాజిరెడ్డి, నర్సారెడ్డిలు తెలిపారు.

### 84వ రోజుకు చేరిన దీక్షలు

**దోమకొండ:** మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరుతూ చేపట్టిన రిలేదీక్షలు మంగళవారం నాటికి 84వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో గ్రామానికి చెందిన అంద కృష్ణమూర్తి, సత్తయ్య, రాజయ్య, ఉస్మాన్ తదితరులు కూర్చున్నారు. వీరికి జేఏసీ నాయకులు ఐరేనినర్సయ్య, రవి, రాజేష్, మోహన్ రెడ్డి, ఎల్లయ్య, బండిస్వామి, పెంటయ్య, రాజు, అనంతరెడ్డి, తదితరులు సంఘీభావం తెలియజేశారు.

## సంక్షిప్తంగా..

### నేడు మట్టి వినాయకుల పంపిణీ

**కామారెడ్డి అర్బన్:** కామారెడ్డి అశోక్‌నగర్‌లోని శ్రీ అభయ ఆంజనేయ దేవాలయం వద్ద బుధవారం ఉదయం 8.30 గంటలకు మట్టి వినాయకుల విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు విశ్వ ఉమెన్స్ హాస్టల్ యజమాని విశ్వనాథు అనితా మహేష్ గుప్తా తెలిపారు.

### విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ



**దోమకొండ:** బీబీపేట మండలంలోని మందాపూర్‌లో మంగళవారం విద్యార్థులకు కామారెడ్డికి చెందిన రోటరీ క్లబ్ ప్రతినిధులు ప్లేట్లను పంపిణీ చేశారు. గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, హరిజన వాడ పాఠశాల విద్యార్థులకు వారు ఉచితంగా ప్లేట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు బాల్ కిషన్, కార్యదర్శి జయపాల్‌రెడ్డి, హెచ్‌ఎం నారాయణగౌడ్, ఎంఈవో సంజీవ్‌రెడ్డి, రోటరీ ప్రతినిధులు నారాయణ రెడ్డి, రాజిరెడ్డి, శ్రీశైలం, కాశీనాథ్, దశరథ్‌రావ్, రాజేష్, ఉపసర్పంచ్ బాగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### లబ్ధిదారులకు చెక్కుల అందజేత



**దోమకొండ:** మండలంలోని అంబారిపేటలో మంగళవారం నూతనంగా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునే వారికి నగదు చెక్కులను అందజేశారు. ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్ గ్రామంలో తిరిగి పలువురు నూతనంగా మరుగుదొడ్లు నిర్మించుకుంటున్న వారికి రూ.6వేల చొప్పున వీటిని అందజేశారు. సర్పంచ్ కుంట గంగవ్వ, ఎంపీటీసీ సభ్యుడు జనార్దన్‌రెడ్డి, గ్రామానికి చెందిన నాయకులు కుంట కిష్టయ్య, నాయకులు ఉన్నారు.

## ఇంటర్వ్యూ

**లక్ష్మీప్రసాద్**
పీఆర్‌ఏఈ కామారెడ్డి
అంశం : అభివృద్ధి పనులు



**కామారెడ్డి రూరల్:** పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పనులు వివరాలను పీఆర్‌ఏఈ లక్ష్మీప్రసాద్ వివరించారు.

- కామారెడ్డి మండలంలో ఏయే పనులు చేపడుతున్నారు ?
- మండలంలోని ఆయా గ్రామాల్లో 50 పనులకుగాను రూ.2కోట్ల17లక్షలతో పనులు చేస్తున్నాం. ఇందులో 80శాతం ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్, 20శాతం సీడీపీ, ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ, ఎంపీ ల్యాడ్, పరిషత్ నిధులతో పనులు చేపడుతున్నాం.
- మండలంలో కొత్తగా గ్రామ పంచాయతీ భవనాలు నిర్మిస్తున్నారా?
- గతేడాది మంజూరైన ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో దేవునిపల్లి, చిన్నమల్లారెడ్డి గ్రామంలో ఒక్కో జీపీకి రూ.13లక్షలతో నిర్మించాం. ఈఏడాది శాబ్దిపూర్ జీపీ బిల్డింగ్ మంజూరైంది. ఇటీవలే మార్కౌట్ ఇచ్చాం. పనులు ప్రారంభించాం.
- మండలంలో మంజూరైన ఎంఆర్‌ఆర్, సీఆర్‌ఆర్ పనులు ఎంతవరకు పూర్తయ్యాయి?
- మండలంలో మంజూరైతన ఎంఆర్‌ఆర్, సీఆర్‌ఆర్ పనులు పూర్తి చేయడం జరిగింది.
- మండలంలో అంగన్‌వాడీ భవనాలకు నిధులొచ్చాయా.?
- ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల నుండి ఒక్కో బిల్డింగ్ భవనానికి రూ.4.5 లక్షలు మంజూరయ్యాయి. 13 బిల్డింగ్‌లకుగాను 6 పూర్తయ్యాయి. మిగితావి వివిధ దశలవారిగా పూర్తిచేస్తాం.

## ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్ల పంపిణీ



**దోమకొండ:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో మంగళవారం చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా రోగులకు పండ్లను పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీలో మంత్రిగా, ఎంపీగా కొనసాగిన చిరంజీవి గురించి వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొరివి నర్సింలు, లింగం, రాజు, రాజేశ్, మల్లేషం, ప్రవీణ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్లతోనే మనుగడ

**రామారెడ్డి(ఎల్లారెడ్డి):** సమాజంలో మనిషి మనుగడ చెట్లతోనే ఆధారపడి ఉందని రామారెడ్డి ఎస్సై వినయ్‌కుమార్ అన్నారు. మండలంలోని మద్దికుంట పాఠశాలలో నిర్వహించిన హరితహారం కార్యక్రమానికి అతిథిగా హాజరయ్యారు. ప్రధానోపాధ్యాయుడు గంగాకిషన్, బండి ప్రవీన్,లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 'రెడ్ రివర్' అని ఏ నదిని పిలుస్తారు?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు

జనరల్ స్టడీస్
ఇండియన్ జాగ్రఫీ
ప్రత్యేకం

## మాదిరి ప్రశ్నలు

**1. కింది వాటిలో పశ్చిమ కనుమల్లో జన్మించని నది ఏది?**
1) గోదావరి 2) కృష్ణా
3) శరావతి 4) మహానది

**2. కృష్ణానది ఏ ప్రాంతంలో సముద్రంలో కలుస్తుంది?**
1) అంతర్వేది 2) దివిసీమ
3) హంసలదీవి 4) కృష్ణపట్నం

**3. కింది వాటిలో సరికాని వాక్యం ఏది?**
1) కోసి నదిని 'బీహార్ దుఃఖదాయని' అని పిలుస్తారు
2) దామోదర్ నదిని 'బెంగాల్ దుఃఖదాయని' అని పిలుస్తారు
3) గండక్ నదిని 'అసోం దుఃఖదాయని' అని పిలుస్తారు
4) భారత్‌లో అతి పొడవైన నది గంగా

**4. ప్రపంచంలో అతిపెద్ద డెల్టా అయిన 'సుందర్‌బన్స్ డెల్టా' ఏ నదుల వల్ల ఏర్పడింది?**
1) సింధూ, బ్రహ్మపుత్ర
2) బ్రహ్మపుత్ర, గంగా
3) సింధూ, గంగా
4) గంగా, యమున

**5. కింది వాటిలో ఏ రెండు నదులు దాదాపుగా ఒకే ప్రాంతంలో జన్మిస్తాయి?**
1) గంగా, సింధూ
2) గంగా, బ్రహ్మపుత్ర
3) బియాస్, తపతి
4) సింధూ, బ్రహ్మపుత్ర

**6. కృష్ణానది జన్మస్థానం ఏది?**
1) మానస సరోవరం
2) మహాబలేశ్వరం
3) త్రయంబకేశ్వర్
4) చిక్‌బల్లాపూర్

**7. కింది వాటిలో ఉత్తరం వైపు ప్రవహించే నది ఏది?**
1) కావేరి 2) నర్మద
3) చంబల్ 4) బ్రహ్మపుత్ర

**8. కింది వాటిలో ఉత్తర భారతదేశం నుంచి దక్కన్ పీఠభూమిని విభజించే నది ఏది?**
1) చంబల్ 2) కృష్ణా
3) గోదావరి 4) నర్మద

**9. 'జయమంగళి' అనేది ఏ నదికి ఉపనది?**
1) కృష్ణా 2) తుంగభద్ర
3) మంజీర 4) పెన్నా

**10. అలకనంద, భాగీరథి నదులు ఏ ప్రాంతంలో కలుస్తాయి?**
1) దేవ ప్రయాగ 2) రుద్ర ప్రయాగ
3) రిషికేష్ 4) కరణ్ ప్రయాగ

**11. బంగ్లాదేశ్‌లో గంగానదిని ఏమని పిలుస్తారు?**
1) కర్ణావతి 2) భాగీరథి
3) జమున 4) పద్మ

**12. కింది వాటిలో గంగానది ఒడ్డున లేని నగరం ఏది?**
1) వారణాసి 2) అలహాబాద్
3) కాన్పూర్ 4) లక్నో

**13. జతపరచండి.**
**జాబితా-I**
i) కుమవున్ హిమాలయాలు
ii) నేపాల్ హిమాలయాలు
iii) పంజాబ్ హిమాలయాలు
iv) అసోం హిమాలయాలు
**జాబితా-II**
a) ఇండస్, సట్లెజ్ మధ్య
b) కాళీ, తీస్తా మధ్య
c) తీస్తా, బ్రహ్మపుత్ర మధ్య
d) సట్లెజ్, కాళీ మధ్య
1) i-c, ii-d, iii-b, iv-a
2) i-c, ii-b, iii-d, iv-a
3) i-d, ii-b, iii-a, iv-c
4) i-d, ii-c, iii-a, iv-b

**14. సాత్పురా, వింధ్య పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?**
1) నర్మద 2) గండక్
3) తపతి 4) గోదావరి

**15. భారతదేశంలో బ్రహ్మపుత్ర నది మొదట ఏ రాష్ట్రంలో ప్రవేశిస్తుంది?**
1) అసోం 2) త్రిపుర
3) సిక్కిం 4) అరుణాచల్‌ప్రదేశ్

**16. కింది వాటిలో పశ్చిమం వైపు ప్రవహిస్తున్న నది ఏది?**
1) గోదావరి 2) నర్మద
3) కావేరి 4) కృష్ణ

**17. నదులు, వాటి జన్మస్థానాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?**
1) జీలం – వెరినాగ్
2) చీనాబ్ – బారాలచప్పాలా
3) రావి – రోహ్‌తంగ్ కనుమ
4) సట్లెజ్ – రూపానగర్

**18. బ్రహ్మపుత్ర నది భారతదేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తుంది?**
1) సిక్కిం, అసోం
2) అసోం, మేఘాలయ
3) అసోం, అరుణాచల్‌ప్రదేశ్
4) అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం

**19. 'రెడ్ రివర్' అని ఏ నదిని పిలుస్తారు?**
1) గంగా 2) కృష్ణా
3) కావేరి 4) బ్రహ్మపుత్ర

**20. 'భీమ' దేనికి ఉపనది?**
1) కృష్ణా 2) గోదావరి
3) నర్మద 4) కావేరి

**21. గోదావరి నదికి మరో పేరు?**
1) ఉత్తర గంగ 2) తూర్పు గంగ
3) దక్షిణ గంగ 4) పశ్చిమ గంగ

**22. కింది వాటిలో బంగాళాఖాతంలో కలవని నది ఏది?**
1) గోదావరి 2) కృష్ణా
3) తపతి 4) కావేరి

**23. లక్నో నగరం ఏ నది ఒడ్డున ఉంది?**
1) గోమతి 2) సట్లెజ్
3) గంగా 4) సరయు

**24. బ్రహ్మపుత్ర నది పొడవు (సుమారుగా)?**
1) 1900 కి.మీ. 2) 2900 కి.మీ.
3) 3900 కి.మీ. 4) 2800 కి.మీ.

**25. కింది వాటిలో గోదావరి నది ఉపనది ఏది?**
1) ఇంద్రావతి 2) స్వర్ణముఖి
3) చిత్రావతి 4) కుందేరు

**26. కింది వాటిలో భారతదేశంలో జన్మించని నది ఏది?**
1) బియాస్ 2) చీనాబ్
3) రావి 4) సట్లెజ్



**27. జోగ్ జలపాతం ఏ నదిపై ఉంది?**
1) తపతి 2) శరావతి
3) కావేరి 4) భీమ

**28. వెంబనాడ్, లోక్‌తక్ సరస్సులు వరసగా ఏయే రాష్ట్రాల్లో ఉన్నాయి?**
1) తమిళనాడు, రాజస్థాన్
2) కేరళ, మణిపూర్
3) కేరళ, ఒడిశా
4) ఒడిశా, రాజస్థాన్

**29. ఆరావళి పర్వతాల్లో జన్మించి, కాంబే గల్ఫ్‌లోకి ప్రవహించే నది ఏది?**
1) నేత్రావతి 2) లూని
3) సబర్మతి 4) తపతి

**30. కింది వాటిలో 'లూని' నది దేనిలోకి ప్రవహిస్తుంది?**
1) గంగాడెల్టా 2) కేరళతీరం
3) కచ్‌తీరం 4) గోదావరి డెల్టా

**31. కింది వాటిలో చైనా, భారత్‌లో ప్రవహించే నది ఏది?**
1) గంగ 2) యమున
3) బ్రహ్మపుత్ర 4) దామోదర్ నది

**32. శ్రీనగర్ ఏ నది ఒడ్డున ఉంది?**
1) రావి 2) సట్లెజ్
3) జీలం 4) చీనాబ్

**33. 'లూని' నది జన్మస్థానం ఏది?**
1) సాంబార్ సరస్సు
2) అష్టముడి సరస్సు
3) లోనార్ సరస్సు
4) అన్నాసాగర్ సరస్సు

**34. దేశంలోని నగరాలు, అవి ఉన్న నది తీరాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?**
1) అయోధ్య – సరయు
2) సూరత్ – తపతి
3) పనాజి – కావేరి
4) లుథియానా – సట్లెజ్

**35. కావేరి నది ఏయే రాష్ట్రాల్లో ప్రవహిస్తోంది?**
1) ఆంధ్రప్రదేశ్, తమిళనాడు
2) కర్ణాటక, ఆంధ్రప్రదేశ్
3) ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర
4) కర్ణాటక, తమిళనాడు

**36. అమరావతి నది ఏ నదికి ఉపనది?**
1) కావేరి 2) కృష్ణా
3) పెన్నా 4) గోదావరి

**37. కింది వాటిలో సరికానిది ఏది?**
1) నర్మదా నది అమర్ కంటక్ వద్ద జన్మిస్తోంది
2) తపతి నది ముల్తాయి వద్ద జన్మిస్తోంది
3) తుంగభద్ర నది నందిదుర్గ కొండల్లో జన్మిస్తోంది
4) మహానది ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం లోని 'శిహవా' ప్రాంతంలో జన్మిస్తోంది

**38. ష్యోక్, గిల్గిట్, హుంజా అనేవి ఏ నదికి ఉపనదులు?**
1) సింధూ 2) యమున
3) గంగ 4) బ్రహ్మపుత్ర

**39. నాసిక్ నగరం ఏ నది ఒడ్డున ఉంది?**
1) గోమతి 2) గోదావరి
3) నర్మద 4) తపతి

**40. కింది వాటిలో ఏ నది ప్రఖ్యాతి చెందిన 'మార్బుల్ ఫాల్స్'గా తయారవుతోంది?**
1) నర్మద 2) తపతి
3) శరావతి 4) కావేరి

**41. భారతదేశంలో ఏ నది వల్ల ఎక్కువగా వరదలు సంభవిస్తాయి?**
1) గోదావరి 2) గోమతి
3) బ్రహ్మపుత్ర 4) కావేరి

**42. కింది వాటిలో ఏ నదీతీరం అత్యధిక నీటి పరీవాహక ప్రాంతాన్ని కలిగి ఉంది?**
1) గంగ 2) బ్రహ్మపుత్ర
3) యమున 4) గోదావరి

**43. కింది వాటిలో సరికానిది ఏది?**
1) కోల్‌కతా – హుగ్లీ
2) మధురై – కావేరి
3) ఢిల్లీ – యమున
4) రూర్కెలా – బ్రహ్మణి

**44. అసోంలో ఏ నది వల్ల తీవ్ర వరదలు సంభవిస్తాయి?**
1) గోమతి 2) గంగ
3) బ్రహ్మపుత్ర 4) యమున

**45. బ్రహ్మపుత్ర నది జన్మస్థానం ఏది?**
1) గంగోత్రి 2) పశ్చిమ కనుమలు
3) టిబెట్ పీఠభూమి
4) పూర్వాంచల్ పర్వతాలు

**46. చిత్రావతి ఏ నదికి ఉపనది?**
1) పెన్నా 2) గోదావరి
3) కృష్ణా 4) తుంగభద్ర

**47. కెన్ నది జన్మస్థానం ఏది?**
1) బందార్ పుంచ్ శిఖరం
2) జనసావో కొండలు
3) వరాహ పర్వతాలు
4) కైమూర్ కొండలు

**48. కింది వాటిలో సరికానిది ఏది?**
1) కెన్‌నదిని 'కర్ణావతి' అని పిలుస్తారు
2) వంశధార నదిని 'లాంగుల్యా' అని పిలుస్తారు
3) గండక్‌నదిని బీహార్‌లో 'నారాయణి' అని పిలుస్తారు
4) బ్రహ్మపుత్ర నదిని బంగ్లాదేశ్‌లో 'జమున' అని పిలుస్తారు

**49. పూర్ణ, బేతుల్, పాట్కి అనేవి ఏ నదికి ఉపనదులు?**
1) మహానది 2) పెన్నా
3) తపతి 4) నర్మద

**50. 'నాళ్' సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?**
1) మహారాష్ట్ర 2) రాజస్థాన్
3) గుజరాత్ 4) జమ్ము-కశ్మీర్

**51. కింది వాటిలో సరికానిది ఏది?**
1) గౌహతి – బ్రహ్మపుత్ర
2) జంషెడ్‌పూర్ – సువర్ణరేఖ
3) శ్రీరంగపట్నం – పెన్నా నది
4) కటక్ – మహానది

**52. బరాకర్, కోనార్ ఏ నదికి ఉపనదులు?**
1) మహానది 2) దామోదర్
3) యమున 4) సబర్మతి

**53. కింది వాటిలో ఏ నదిని 'నేత్రావతి' అని పిలుస్తారు?**
1) బెట్వా 2) చంబల్
3) కోసి 4) యమున

**54. చంబల్, బెట్వా, కెన్‌లు ఏ నదికి ఉపనదులు?**
1) నర్మద 2) తపతి
3) యమున 4) దామోదర్

**55. కింది వాటిలో పెన్నా నదికి ఉపనది కానిది ఏది?**
1) కుందేరు 2) సిగిలేరు
3) లోకపావని 4) చెయ్యేరు

**56. సోన్ నది గంగానదిలో ఎక్కడ కలుస్తుంది?**
1) అలహాబాద్ 2) పాట్నా
3) రుద్ర ప్రయాగ 4) చాప్రా

**57. నర్మదానది దేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది?**
1) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
2) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్
3) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
4) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్

**58. దిబాంగ్, లోహిత్ ఏ నదికి ఉపనదులు?**
1) గంగా 2) సింధూ
3) యమున 4) బ్రహ్మపుత్ర

**59. గంగా నది ఏ రాష్ట్రంలో అత్యధిక దూరం ప్రవహిస్తోంది?**
1) పశ్చిమ బెంగాల్
2) ఉత్తరప్రదేశ్ 3) బీహార్
4) ఉత్తరాఖండ్

**60. కింది వాటిలో సరైంది ఏది?**
1) దామోదర్ నది చోటానాగ్‌పూర్ పీఠభూమిలోని 'టోరి' అనే ప్రాంతంలో జన్మిస్తోంది
2) చంబల్ నది మధ్యప్రదేశ్‌లోని 'మౌ' అనే ప్రదేశంలో జన్మిస్తోంది
3) పెన్నా నది కర్ణాటకలో నంది దుర్గ కొండల్లో జన్మిస్తోంది
4) పైవన్నీ సరైనవే

## సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 4 | 2) 3 | 3) 3 | 4) 2 | 5) 4 |
| 6) 2 | 7) 3 | 8) 4 | 9) 4 | 10) 1 |
| 11) 4 | 12) 4 | 13) 3 | 14) 1 | 15) 4 |
| 16) 2 | 17) 4 | 18) 3 | 19) 4 | 20) 1 |
| 21) 3 | 22) 3 | 23) 1 | 24) 2 | 25) 1 |
| 26) 4 | 27) 2 | 28) 2 | 29) 3 | 30) 3 |
| 31) 3 | 32) 3 | 33) 4 | 34) 3 | 35) 4 |
| 36) 1 | 37) 3 | 38) 1 | 39) 2 | 40) 1 |
| 41) 3 | 42) 1 | 43) 2 | 44) 3 | 45) 3 |
| 46) 1 | 47) 4 | 48) 2 | 49) 3 | 50) 3 |
| 51) 3 | 52) 2 | 53) 1 | 54) 3 | 55) 3 |
| 56) 2 | 57) 3 | 58) 4 | 59) 2 | 60) 4 |

# What is the percentage earning..



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

## Model Questions

***Directions (Q.No. 1 - 5) In each of these questions two equations are given. You have to solve these equations and give answer.***

a) If $x < y$ b) If $x > y$
c) If $x = y$ d) If $x \geq y$
e) If $x \leq y$

**1.** I. $x(x + 7) = 30$
II. $y = \left(\frac{100}{9}\right)^{1/2}$

**2.** I. $3x^2 - 16x + 21 = 0$
II. $6y^2 + 25y + 21 = 0$

**3.** I. $2x^5(x^{-2}) = 128$
II. $\frac{1}{3}y^9 = \frac{1}{24}y^{11}$

**4.** I. $20x^2 - 108x + 144 = 0$
II. $25y^2 - 90y + 72 = 0$

**5.** I. $2x^2 + 18x + 36 = 0$
II. $y^2 - 3y - 18 = 0$

**6.** Ram sold an article with 2.5% loss. If he sold it 100/- more then Ram get 7.5% profit. What will be the selling price of article if Ram wants to earn 12.5% profit?
a) 1200 b) 1000
c) 1205 d) 1125
e) None of these

**7.** A takes 4 days to complete 1/3rd of a job. B takes 3 days to complete 1/6th of the same work and C takes 5 days to complete half of the job. If all of them work together for 3 days and A & C quit, how long will it take for B to complete the remaining work done?
a) 6 days b) 8.1 days
c) 5.1 days d) 7 days
e) None of these

**8.** Arun borrowed a sum of money from Jayant at the rate of 8% per annum simple interest for the first four years, 10% per annum for the next 6 years and 12% per annum for the period beyond 10 years. If he pays a total of Rs. 12160 as interest only at the end of 15 years, how much money



IBPS RRB Special
Quantitative Aptitude

did he borrow?
a) Rs. 8000
b) Rs. 10000 c) Rs. 12000
d) Rs. 9000
e) None of these

**9.** Kalyani took a loan at simple interest rate of 6% in the first year with an increase of 0.5 % in each subsequent year. She paid interest of Rs. 3375 after 4 years. How much loan did she take?
a) Rs. 15000
b) Rs. 12500 c) Rs. 16000
d) Rs. 12000
e) None of these

**10.** Peter earned 50% more than sum of Ravi and Rajesh whereas Rajesh earnings are one third of that of Peter. What is the percentage earning of Ravi more than Rajesh?
a) 10% b) 15%
c) 50% d) 0%
e) 100%

**11.** In one litre of mixture of alcohol and water, water is 30%. The amount of alcohol that must be added to the mixture, so that the part of water in the mixture becomes 15%, is:
a) 1000 ml b) 700 ml
c) 300 ml d) 900 ml
e) None of these

**12.** A box contains 2 blue caps, 4 red caps, 5 green caps and 1 yellow cap. If one cap is picked at random, what is the probability that it is either blue or yellow?
a) $\frac{2}{9}$ b) $\frac{1}{4}$
c) $\frac{3}{8}$ d) $\frac{6}{11}$
e) None of these

**13.** A and B enter into a partnership with their capitals in the ratio 3 : 5. At the end of 4 months, A withdraws his capital. If they receive the profits in the ratio 4 : 5, find how long B's capital was used?
a) 2 months
b) 5 months c) 4 months
d) 3 months
e) None of these

**14.** The cost price of article B is 20% more than that of article A. Articles A and B were marked up by 50% and 25% respectively. Article A was sold at discount of 5% and article B was sold at a discount of 9%. If the selling price of article A was Rs. 30/- more than the selling price of article B, what was the cost price of article A?
a) Rs. 600/- b) Rs. 400/-
c) Rs. 500/- d) Rs. 540/-
e) None of these

***Directions (Q. No. 15-19) : What should came in place of the question mark (?) in the following number series?***

**15.** 6, 7, 16, 51, 208, ?, 6276
a) 1045 b) 941
c) 836 d) 1254
e) None of these

**16.** 3, 5, 8, 12, 17, ?, 30
a) 25 b) 27
c) 22 d) 24
e) None of these

**17.** 1, 8, 27, 64, ?, 216, 343
a) 145 b) 160
c) 125 d) 180
e) None of these

**18.** 4, 6, 12, ?, 90, 315, 1260
a) 42 b) 36
c) 24 d) 30
e) None of these

**19.** 18, 21, 16, 23, 12, 25, ?
a) 24 b) 8
c) 14 d) 10
e) None of these

## Key & Solutions

**1.** I. $x^2 + 7x - 30 = 0$
$x^2 + 10x - 3x - 30 = 0$
$x(x + 10) - 3(x + 10) = 0$
$x = -10, 3$
II. $y = \sqrt{\frac{100}{9}} = \frac{10}{3} = 3.33$
Hence, $x < y$ ***Ans: a***

**2.** I. $3x^2 - 16x + 21 = 0$
$3x^2 - 9x - 7x + 21 = 0$
$(3x - 7)(x - 3) = 0$
$x = 3, \frac{7}{3}$
II. $6y^2 + 25y + 21 = 0$
$6y^2 + 18y + 7y + 21 = 0$
$y = -\frac{7}{6}, -3$
Hence, $x > y$ ***Ans: b***

**3.** I. $2x^5(x^{-2}) = 128$
$2x^3 = 128$
$x = 4$
II. $y^9 = \frac{y^{11}}{8}$
$8 = y^2$
$y = 2\sqrt{2}$
Hence, $x > y$ ***Ans: b***

**4.** I. $20x^2 - 108x + 144 = 0$
$20x^2 - 60x - 48x + 144 = 0$
$20x(x - 3) - 48(x - 3) = 0$
$x = 3, 2.4$
II. $25y^2 - 90y + 72 = 0$
$25y^2 - 60y - 30y + 72 = 0$
$5y(5y - 12) - 6(5y - 12) = 0$
$y = 2.4, 1.2$
Hence, $x \geq y$ ***Ans: d***

**5.** I. $2x^2 + 18x + 36 = 0$
$x^2 + 9x + 18 = 0$
$x^2 + 6x + 3x + 18 = 0$
$x(x + 6) + 3(x + 6) = 0$
$x = -6, -3$
II. $y^2 - 3y - 18 = 0$
$y^2 - 6y + 3y - 18 = 0$
$y(y - 6) + 3(y - 6) = 0$
$y = 6, -3$
Hence, $x \leq y$
***Ans: e***

**6.** $\frac{107.5}{100}C - \frac{97.5}{100}C = 100$
$\therefore$ C = 1000
$\therefore$ Selling price
$= \frac{112.5}{100} \times C \Rightarrow \frac{112.5}{100} \times 1000 \Rightarrow 1125$
***Ans: d***

**7.** A $\Rightarrow \frac{1}{3}$ rd work in 4 days
A $\Rightarrow$ total work in
3 × 4 = 12 days.
B $\Rightarrow \frac{1}{6}$ th work in 3days
B $\Rightarrow$ total work in
6 × 3= 18 days
C $\Rightarrow$ half the work in 5 days
C $\Rightarrow$ total work in
2 × 5 = 10 days
LCM of 12, 18, 10 is 180 units
A's 1 day's work = 15 units
B's 1 day's work = 10 units
C's 1 day's work = 18 units
A, B and C's 3 day's work = 3 (15 + 10 + 18) = 129 units
Remaining work = 180 – 129 = 51 units
B completes the remaining work in 5.1 days.
***Ans: c***

**8.** (4 years) (6 years) (5 years)
8 × 4 + 10 × 6 + 12 × 5
32 + 60 + 60 = 152%
152% $\Rightarrow$ 12,160
Principle $\Rightarrow$ 100%
$= 12160 \times \frac{100}{152} = 8000$ ***Ans: a***

**9.** Total interest % = 6 + 6.5 + 7 + 7.5 = 27%
$\therefore$ 27% $\Rightarrow$ 3375
Principle $\Rightarrow$ 100%
$= \frac{3375 \times 100}{27} = 12500$ ***Ans: b***

**10.** Peter $= \frac{150}{100}(\text{Ravi} + \text{Rajesh}) \rightarrow (1)$
Rajesh $= \frac{\text{Peter}}{3} \rightarrow (2)$
By substituting eq. (2) in (1)
3Rajesh = 1.5 Ravi +1.5 Rajesh
1.5 Ravi = 1.5 Rajesh
Ravi = Rajesh
Their earnings are equal.
***Ans: d***

**11.** In 1000 ml of mixture
Alcohol = 700 ml
Water = 300 ml
Let $x$ ml of alcohol is mixed
According to question
$= \frac{300}{1000 + x} \times 100 = 15 \Rightarrow x = 1000\text{ml}$
***Ans: a***

**12.** 2B, 4R, 5G, 1Y
$P(B \text{ or } Y) = \frac{2C_1}{12C_1} + \frac{1C_1}{12C_1} = \frac{2}{12} + \frac{1}{12}$
$= \frac{3}{12} \Rightarrow \frac{1}{4}$ ***Ans: b***

**13.** A : B
3 × 4 : 5 × t
Profit ratio $= \frac{4}{5}$
$\Rightarrow \frac{12}{5t} = \frac{4}{5}$
t = 3 months ***Ans: d***

**14.** Let the cost price of article A = Rs. $x$
Cost price of article
$B = x \times \frac{120}{100} = \frac{6x}{5}$
Marked price of article
$A = x \times \frac{150}{100} = \frac{3x}{2}$
Marked price of article
$B = \frac{6x}{5} \times \frac{125}{100} \Rightarrow \frac{3x}{2}$
According to question,
$\frac{3x}{2} \times \frac{95}{100} - \frac{3x}{2} \times \frac{91}{100} = 30$
$\frac{3}{2}x \times \frac{4}{100} = 30$
$\therefore x =$ Rs.500/- ***Ans: c***

**15.** 6 7 16 51 208 **?=1045** 6276
(+1)×1 (+1)×2 (+1)×3 (+1)×4 (+1)×5 (+1)×6
$\therefore ? = (208 + 1) \times 5 = 1045$
***Ans: a***


**16.** 3 5 8 12 17 **? = 23** 30
+2 +3 +4 +5 +6 +7
$\therefore ? = 17 + 6 = 23$ ***Ans: e***

**17.** $1 \Rightarrow 1^3$, $8 \Rightarrow 2^3$, $27 \Rightarrow 3^3$,
$64 \Rightarrow 4^3$, $? = 5^3 \Rightarrow 125$
$216 \Rightarrow 6^3$, $343 \Rightarrow 7^3$
$\therefore ? = 5^3 = 125$ ***Ans: c***

**18.** 4 6 12 **?=30** 90 315 1260
×1.5 ×2.0 ×2.5 ×3.0 ×3.5 ×4
$\therefore ? = 12 \times 2.5 = 30$
***Ans: d***


**19.** 18 21 16 **23** 12 25 ?=8
+3 -5 +7 –11 +13 –17
Here 3, 5, 7, 11, 13, 17 are prime numbers
$\therefore ? = 25 - 17 = 8$ ***Ans: b***

## కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి






## కింద ఇచ్చిన ఏనుగు బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



**నాన్నా చెప్పవా?**

# ఒంటె పాలను తాగవచ్చా?



ఆవుల పాలకన్నా ఒంటె పాలు పుష్టిని, ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. అందుకే ఒంటెలను పెంచే ప్రాంతాలలో చాలా మంది తమ పిల్లలకు ఒంటె పాలను తాగిస్తుంటారు. ఆవు పాలతో పోల్చినప్పుడు ఒంటె పాలకు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఒంటెలు ఎడారుల వంటి చాలా కఠోరమైన పరిసరాలలో జీవించే కారణంగా అవి తమ సంతానం కోసం అనేకవిధాలుగా మేలు చేసే పాలను ఉత్పత్తి చేసి అందిస్తాయి. ఆవుపాలు కేవలం 12 గంటలలోనే పులిసిపోతే ఒంటె పాలు మాత్రం రెండు రోజులపాటు (48 గంటలు) పాడవకుండా ఉంటాయి. రుచిలో ఆవుపాల కొంచెం ఉప్పగా ఉండే ఒంటె పాలు పోషకాల విషయంలో మాత్రం చాలా సుసంపన్నంగా ఉంటాయి. ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో సి-విటమిను 3 రెట్లు ఎక్కువగాను, ఇనుము 10 రెట్లు ఎక్కువగాను ఉంటాయి. అదేవిధంగా ఆరోగ్యకరమైన ఆమ్లాలు బి-విటమిన్ కూడా ఒంటె పాలలో పుష్కలంగాఉంటాయి. వ్యాధి కారక సూక్ష్మజీవులకు, వైరస్‌లకు వ్యతిరేకంగా పని చేసే స్వభావం ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో పది రెట్లు ఎక్కువగా ఉంటుంది. అయితే ఆవుపాలలో కొవ్వు శాతం 4.5% ఉంటే ఒంటె పాలలో అది కేవలం 2% మాత్రమే ఉంటుంది. ఇలా ఒక పక్క వివిధ పోషకాలను, విటమిన్లను పుష్కలంగా కలిగి ఉంటూ మరోపక్క హానికారకమైన కొవ్వులాంటి పదార్థాలు తక్కువగా ఉండే కారణంగా డయాబెటిస్, గుండె జబ్బులు వంటివి ఉన్న వారికి గతంలో పోషకాహార లోపంతో శరీరం క్షీణించిన వారికి, రోగ రోధక శక్తి తక్కువగా ఉండి అది పెంచుకోవలసిన అవసరం ఉన్న వారికి ఒంటెపాలు చాలా మంచివని వైద్య నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు. కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ... జీర్ణకోశంలో వచ్చే గడ్డలు, ఇతర అపసవ్యతలు, జలుబు, క్షయ, ఉబ్బసం, రికెట్స్, హెపటైటిస్ వంటి పలు రుగ్మతలను నయం చేసుకునేందుకు ఒంటెపాలను ఓ చక్కటి ఔషధంలా వాడుకుంటారు.

## మీకు తెలుసా?

మిడత వెనకకాళ్లను తరుచూ తడిమితే మనతో స్నేహం చేస్తుంది



బ్రిటన్‌లో 90% జనాభా వారంలో కనీసం ఒక్కసారైన పిజ్జా తింటారు



1939లో సంభవించిన ఒక్క ఉరుముతోనే 835 గొర్రెలు చనిపోయాయి




## నీడలను గుర్తించండి


పైన కొన్ని బొమ్మలు ఉన్నాయి. కింద వేరు వేరు స్థానాల్లో వాటి నీడలు ఉన్నాయి. ఏ బొమ్మ నీడ దేనిదో గుర్తించి బొమ్మలతో వాటి నీడలను జతచేయండి.



## లెక్కించండి.. రంగులు వేయండి

ఇక్కడ ఉన్న బొమ్మలో ఏవి ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.





# ఆరోగ్య జిల్లాగా తీర్చిదిద్దుదాం



న్యూట్రిషన్ గార్డెన్ ఏర్పాటు వద్ద అధికారులతో మాట్లాడుతున్న మంత్రి

- విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి
- రసాయనాల మిళితం లేని కూరగాయలు ఉత్పత్తి చేయాలి
- మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

**సాక్షి, కామారెడ్డి:**

జిల్లాను ఆరోగ్య జిల్లాగా తీర్చిదిద్దుదామని, ఇందుకు విద్యార్థి దశలోనే వారికి మంచి పౌష్టికాహారం అందించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం కామారెడ్డి పట్టణంలోని సమీకృత బాలికల వసతి గృహంలో, గిరిజన బాలికల వసతి గృహంలో న్యూట్రిషన్ గార్డెన్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ...ప్రతీ వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలంటే మంచి ఆహారం, మం చి నీరు, మంచి గాలి అవసరం ఉంటుందన్నారు. చెట్లను నరికివేయడం వల్ల స్వచ్ఛమైన గాలి లభించడంలేదని, అందుకుగాను ప్రభుత్వం హరితహారం కార్యక్రమా న్ని చేపట్టిందన్నారు. మంచి నీటిని అం దించాలన్న ఉద్దేశ్యంతో మిషన్‌భగీరథను చేపట్టిందని, త్వరలోనే స్వచ్ఛమైన నీటిని అం దించడం జరుగుతుందన్నారు.

**మంచి ఆహారం కోసం..**

మంచి ఆహారం ఒక్కటి అందాల్సిన అవసరం ఉం దని, అందుకోసమే జిల్లాలో మొదల సంక్షే మ హాస్టళ్లన్నింటా న్యూట్రిషన్ గార్డెన్‌లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఆస్పత్రుల్లో నిత్యం వేలాది మంది చేరుతున్నారని, తా ను ఇప్పటి వరకు సీఎం సహాయ నిధి నుం చి రూ.10 కోట్ల దాకా ఇప్పించానని, రాష్ట్రం లో వందల కోట్లు ఆస్పత్రులకు ఇవ్వాల్సి వస్తోందన్నారు. అలాగే ఆరోగ్యశ్రీ ద్వారా వేల కోట్లు ఖర్చవుతున్నాయని, మంచి భోజనం, మంచి నీరు, మంచి గాలి అందితే రోగాలు దరిచేరవన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ జి ల్లాలో 95 హాస్టళ్లు ఉండగా 54 హాస్టళ్లలో న్యూట్రిషన్ గార్డెన్ లు ఏర్పాటు చేస్తున్నామ ని తెలిపారు. వీటిని ఉన్నత పాఠశాలలు, యూపీఎస్‌లకు విస్తరిస్తామని చెప్పారు. విద్యాలయాలు,హాస్టళ్ల ఆవరణలో పండిం చిన నాణ్యమైన కూరగాయలతో కూడిన భోజనం పెట్టడం ద్వారా విద్యార్థులు ఆరోగ్యంగా తయారవుతారని పేర్కొన్నారు.

**మంత్రి ఆలోచనే.. : కలెక్టర్**

రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జిల్లాలో ఈ కార్యక్రమాన్ని చేపట్టడంతో మంత్రి పోచా రం ఆలోచనే కారణమన్నారు. సమావేశంలో కలెక్టర్ సత్యనారాయణ, జాయిం ట్ కలెక్టర్ సత్తయ్య, డీఈవో మదన్‌మోహన్, ఆర్డీవో శ్రీను, తహసీల్దార్ రవీందర్, బీసీ,ఎస్సీ,ఎస్టీ సంక్షేమ శాఖల అధికారులు దేవిదాస్, అంజయ్య, గంగాధర్, టీఆర్‌ఎస్ నేతలు నిట్టు వేణుగోపాల్‌రావ్, బల్వంతరావ్, గోపిగౌడ్, ఆంజనేయులు, రమేశ్, గైని శ్రీనివాస్‌గౌడ్, ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు.

# కూరగాయల సాగులో ఆదర్శంగా నిలుద్దాం

**మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి**



జంగంపల్లిలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో మొక్క నాటుతున్న మంత్రి పోచారం

**భిక్కనూరు(కామారెడ్డి):** చదువుతో పాటు విద్యార్థులు కూరగాయల సాగులో ఆదర్శంగా నిలవాలని వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన భిక్కనూరు మండలం జంగంపల్లి కస్తూర్బా గాంధీ పాఠశాలలో కూరగాయల మొక్కలను నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతు గతంలో ఇచ్చిన హామీ మేరకు ఈ పాఠశాలలో కూరగాయల మొక్కల సాగును ప్రారంభించామన్నారు. విద్యార్థులు ఖాళీ సమయం లో కూరగాయల సాగుపై శ్రద్ధ చూపి తమకు అవసరమైన కూరగాయలను తామే పండించుకోవాలన్నారు. దీనివల్ల ఎంతో సంతృప్తి కలుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలకు ధీటుగా గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారాన్ని సమకూరుస్తుందన్నారు. ఆయ న వెంట ప్రభుత్వవిప్ గంపగోవర్దన్, కలెక్టర్ సత్యనారాయణ, జెడ్పీటీసీ నందరమేశ్, ఎంపీపీ తొగరి సుదర్శన్, మార్కె ట్ కమిటీ చైర్మన్ అమృత్‌రెడ్డి, వైస్ ఎం పీపీ రాజయ్య, సర్పంచ్‌లు గుండా రేణుకారాజ్, నర్సింహారెడ్డి, ఎంపీటీసీలు బాల్‌నర్సవ్వలు, నాయకులు కమలాకర్, సిద్ధేశ్, భూంరావు, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## పురుగుల కందిపప్పు సరఫరా చేస్తే చర్యలు

**– ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారి**

సాక్షి ఎఫెక్ట్..

**కామారెడ్డి అర్బన్(కామారెడ్డి):** జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలలో ఆరోగ్యలక్ష్మి పథకం కింద మెనూ అమలు కావడం లేదని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో లబ్ధిదారులకు పురుగులు పట్టిన పప్పును పెడుతున్నట్లు మంగళవారం 'సాక్షి'లో వచ్చిన 'లెక్కల్లోనే..' కథనానికి జిల్లా మహిళ పిల్లల, వికలాంగుల వయోవృద్ధుల శాఖ సంక్షేమాధికారి రాధమ్మ స్పందించారు. మంగళవారం ఆమె ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఎక్కడైనా కందిపప్పును భద్రపర్చుకోవడంలో విఫలమైన అంగన్‌వాడీ కార్యకర్తలపై తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని కేంద్రాలకు నాణ్యమైన కందిపప్పునే సరఫరా చేస్తున్నట్లు పాడైన కందిపప్పును తీసుకున్న కార్యకర్తలపై, సరఫరా చేసిన పథక అధికారిణిలపై చర్యలు తీసుకుంటామన్నారు.









**మద్నూర్:** మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయం పక్కన గల అంగన్‌వాడీలో ఆట వస్తువులు శిథిలావస్థకు చేరాయి. చిన్నారులకు ఆటలు ఆడుకునేందుకు ఊయలకు పీటలు లేకుండా ఉన్నాయి. నిరుపయోగంగా మారిన అధికారులు స్పందించాలి.

**వాట్సప్ చేయండి..**

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

**మా ఫోన్ నెంబర్ : 9951907862 9705346578**

# కలెక్టర్ సారూ.. జర సూడరూ?

- పరిష్కారానికి నోచుకోని సమస్యలు
- సమయానికి రాని అధికారులు
- అభివృద్ధికి నోచుకోని మండలం
- నేడు కలెక్టర్ సత్యనారాయణ రాక

**జుక్కల్:** జిల్లాకు మారుమూల ప్రాంతమైన జుక్కల్ మండలంలోని ఉన్నతాధికారుల పర్యటనలు కరువయ్యాయి. దీంతో సమస్యలు 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్న చందంగా మారింది. గతంలో ఉమ్మడి జిల్లాలో నిజామాబాద్ నుంచి జిల్లా అధికారులు జుక్కల్‌కు రావాలంటే వంద కిలోమీటర్లకుపైగా దూరం ఉండేది. నూతనంగా కామారెడ్డి జిల్లా ఏర్పాటైనా ఇక్కడి సమస్యలు పరిష్కారానికి నోచుకోవడంలేదు. బుధవారం కలెక్టర్ సత్యనారాయణ వస్తున్నందున ఇక్కడి సమస్యలు ఏ మేరకు పరిష్కరిస్తారోనన్న కుతూహలం స్థానికుల్లో ఉంది.

**నిధులు మంజూరైనా పురోగతి లేదు..**

జుక్కల్ చౌరస్తా నుంచి మండల కేంద్రానికి డబుల్ లైన్ రహదారి మంజూరై దాదాపు రెండేళ్లు గడుస్తున్నాయి. అయినా పనుల నిర్వహణపై అధికారులు పట్టించుకోవడంలేదు. పాత రోడ్డును తవ్వకాలు చేపట్టిన కాంట్రాక్టర్ రెండేళ్లు అవుతున్నా నేటికీ ఎలాంటి రోడ్డు పనులు కాలేదు. ఖండేబల్లూర్ నుంచి వజ్రఖండి, పెద్ద ఏడ్గి నుంచి గుల్లా, జుక్కల్ నుంచి మద్నూర్‌కు డబుల్ లైన్ పనులు అర్ధాంతరంగా నిలిచాయి. జుక్కల్– మద్నూర్ రహదారిపై ఉన్న పెద్ద ఏడ్గి వంతెన నిర్మాణానికి నిధులు మంజూరై ఏడాదైంది. అయినా వంతెన తవ్వకాలు చేపట్టిన కాంట్రాక్టర్ పని ప్రారంభించలేదు. దీంతో జుక్కల్– మద్నూర్ రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**ఎప్పుడొస్తారో? ఎప్పుడు వెళ్తారో..?**

మండలంలో విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగుల పనితీరు ఇష్టారాజ్యంగా మారింది. జిల్లాకు దూరంగా ఉండడంతో వారు ఆడిందే ఆటా పాడిందే పాటగా మారింది. అందుకు ఉన్నతాధికారుల పర్యవేక్షణ కూడా లేకపోవడం కూడా కారణమే. మండలంలో రవాణా సౌకర్యాలు లేక ప్రజలు ప్రయివేటు వాహనాలలో ప్రయాణిస్తున్నారు. మండలంలోని 45 ప్రభుత్వ పాఠశాలలకు 256 మంది ఉపాధ్యాయులు పని చేయాలి. కేవలం 85 మంది పని చేస్తున్నారు.

## గోసంతతిని సంరక్షించాలని వినతి



**బాన్సువాడ టౌన్:** గోసంతతిని సంరక్షించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం భారతీయ గో సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో డీఎస్పీ నర్సింహారావుకు, ఆర్డీవో కార్యాలయం తహసీల్దార్ వెంకట్రామ్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం గో సంరక్షణ సమితి ప్రతినిధులు మాట్లాడారు. గోవుల అక్రమ రవాణను అరికట్టాలని, గో సంతతి క్రయ విక్రయాలను నిలిపివేయాలన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా గోవధను చట్ట రిత్యా ఆదేశాలు జారీ చేయాలన్నారు. చెక్‌పోస్టులను ఏర్పాటు చేయాలన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో గోసంరక్షణ సమితి సభ్యులు అర్షపల్లి సాయిరెడ్డి, రఘువీర్‌రెడ్డి, వేదప్రకాష్, రాంరెడ్డి, శివకుమార్, రాజు, భూమేష్, సుమన్, మోహన్‌రెడ్డి, భూంరెడ్డి, లక్ష్మణ్, గోజే రాజేందర్, అశ్విన్ పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయంలో అన్నదానం

**మద్నూర్:** మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయంలో మంగళవారం అన్నదానం నిర్వహించారు. శ్రావణం ముగిసినందున భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశామని నిర్వాహకులు తెలిపారు. ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. కృష్ణగౌడ్, గంగాధర్, గోవింద్, చందుసేట్, నవనీత్ ఉన్నారు.

## న్యూస్ బాక్స్

### ఉర్దూ మీడియం అధ్యాపకులను భర్తీ చేయాలి

**బాన్సువాడ టౌన్:** పట్టణంలోని ప్రభుత్వ ఉర్దూ మీడియం జూనియర్ కళాశాలలో అధ్యాపకుల పోస్టులను భర్తీ చేయాలని మంగళవారం వార్డు సభ్యులు అక్బర్ ఆధ్వర్యంలో కలెక్టర్ సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ గతేడాది మంత్రి పోచారం సహకారంతో కాంట్రాక్ట్ లెక్చరర్లను నియమించారన్నారు. ఇప్పటికీ శాశ్వత ఆధ్యాపకులను నియమించలేదన్నారు. విద్యాసంవత్సరం ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా ఇప్పటికీ అధ్యాపకులను భర్తీ చేయలేదన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఎజాస్, వసీం, అర్బజ్‌ఖాన్ ఉన్నారు.

### పండుగలు కలిసిమెలసి జరుపుకోవాలి

**బిచ్కుంద:** గణేష్ ఉత్సవాలు, ముస్లింలు బక్రీద్ పండుగను కలిసిమెలిసి ఆనందోత్సాహాలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తహసీల్దార్ గోవర్ధన్, ఎస్‌ఐ నాగరాజు అన్నారు. మంగళవారం బిచ్కుంద పోలీస్ స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ గణేష్ మండపాల నిర్వహకులు పోలీస్ స్టేషన్‌లో వివరాలు అందించాలన్నారు. డీజే మ్యూజిక్ సిస్టమ్‌కు ఎలాంటి అనుమతి లేదన్నారు. మండపాలలో రాత్రి తప్పకుండా పడుకోవాలన్నారు. గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### బస్ డిపో ఎదుట కార్మికుల దీక్ష



**బాన్సువాడ టౌన్:** పట్టణంలోని డిపో కండక్టర్లకు, డ్రైవర్లకు పనిభారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ మంగవారం ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో నిరహార దీక్ష చేపట్టారు. యూనియన్ కార్యదర్శి మల్లయ్య మాట్లాడుతూ బాన్సువాడ–నిజామాబాద్ రూట్‌లో ప్రతి రోజు 4 ట్రిప్పుల డ్యూటీ చేసే కార్మికులకు గతంలో స్పెషల్ లీవ్ ఇచ్చేవారన్నారు. ప్రస్తుతం 8 గంటల పని చేస్తున్నా ఓటీగా మారుస్తున్నారన్నారు. గతంలో ఉండే మాదిరిగానే స్పెషల్ లీవ్‌లు ఇవ్వాలని కోరారు. బాన్సువాడ డిపోలోనే కార్మికులకు పని భారం పెంచుతున్నారన్నారు. దీక్షకు టీఎంయూ నాయకులు గిరిధర్ మద్దతు తెలిపారు.


మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో


# ఖిలాఫత్ దివస్‌ను విజయవంతం చేయాలి

**బీర్కూర్:**

సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనే డిమాండ్‌తో సెప్టెంబర్ ఒకటిన ఖిలాఫత్ దివస్ నిర్వహించనున్నట్లు పీఆర్‌టీయూ నస్రుల్లాబాద్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు సామూహిక సెలవు పెట్టనున్నామన్నారు. మంగళవారం నస్రుల్లాబాద్ జెడ్పీ హైస్కూల్‌లో సమావేశం నిర్వహించి సీపీఎస్‌తో జరుగుతున్న నష్టాన్ని వివరించారు. బీర్కూర్ మండలానికి చెందిన ఉపాధ్యాయుల సామూహిక సెలవు పత్రాలను పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు నర్సింలు, ఉపాధ్యాయులు ఎంఈవో నాగేశ్వరరావుకు అందించారు. మండలంలోని దామరంచలో తపస్ మండల నాయకులు సమావేశమై తాము కూడా సెప్టెంబర్ ఒకటి నాటి సామూహిక సెలవుకు మద్దతునిస్తున్నట్లు మండల అధ్యక్షుడు ప్రసాద్, జిల్లా కార్యదర్శి రవీంద్రనాథ్ ఆర్య ప్రకటించారు.

**ఒకటిన సామూహిక సెలవుకు సంఘాల మద్దతు**



బాన్సువాడలో ఎంఈవోకు వినతిపత్రమిస్తున్న సభ్యులు

**బాన్సువాడ టౌన్:** పాత పెన్షన్ విధానం సాధించేందుకు వచ్చే నెల ఒకటిన ఉపాధ్యాయుల సాముహిక సెలవు పెట్టనున్నట్లు సీపీఎస్ ఉద్యోగుల మండల ఉపాధ్యక్షుడు కుమారస్వామి అన్నారు. మంగళవారం బాన్సువాడ ఎమ్మార్సీ భవనంలో వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఎంఆవో నాగేశ్వర్‌రావుకు వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు పెనుభూతంగా మారిన సీపీఎస్ 2004లో అమలులోకి వచ్చిందని, దీనితో ఉద్యోగులు పెన్షన్, గ్రాట్యూటీని కోల్పోయి దయనీయ పరిస్థితుల్లో కొనసాగుతున్నారన్నారు. అందుకు నిరసనగా ఒకటిన ఖిలాఫత్ దివస్‌గా భావించి సీపీఎస్ ఉద్యోగులు సాముహిక సెలవు పెట్టి తమ సమస్యను ప్రభుత్వానికి విన్నవిస్తామన్నారు. అన్ని ఉపాధ్యాయ సంఘాలు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ, టీటీఎఫ్, ఎస్‌టీయూ, తపస్ సభ్యులు, సీపీఎస్ ఉద్యోగులు ఉమేష్, ఖదీర్, దాసరి రవీందర్, రూప్‌సింగ్, గూడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



బీర్కూర్‌లో ఎంఈవోకు సెలవు పత్రాలు అందిస్తూ..

## భక్తిశ్రద్ధలతో ఎడ్ల పొలాల అమావాస్య

**బీర్కూర్:** మండలంలోని దామరంచలో మంగళవారం ఎడ్ల పొలాల పండుగను గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఎడ్లను శుభ్రంగా కడిగి వాటి శరీరంపై రంగులు వేశారు. గంటెలు, బాసింగాలతో అలంకరించారు. ప్రత్యేక ఆహారాన్ని తినిపించారు. అనంతరం గ్రామంలోని హనుమాన్ మందిరాల చుట్టూ బాజాభజంత్రీల నడుమ ఊరేగింపు నిర్వహించారు. సర్పంచ్ బోయిని శంకర్, ఎంపీటీసీ గంగారాం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొంతు రాం కాశీరాం, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

**వాజిద్‌నగర్‌లో..**

**బిచ్కుంద:** మండలంలోని వాజిద్‌నగర్‌లో మంగళవారం ఎడ్ల పొలాల అమావాస్యను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఎడ్లకు బాసింగాలు కట్టి హనుమాన్ మందిరంలో పూజలు చేసి ప్రదక్షిణలు చేశారు. గ్రామంలో ఎడ్లతో ఊరేగించారు. ఇంటివద్ద ఆవు, ఎద్దుకు పెళ్లి చేసి పూజలు నిర్వహించి పాడిపంటలు పుష్కలంగా పండాలని వేడుకున్నారు.



దామరంచలో ఎడ్లను తిప్పుతున్న రైతులు

## లోకల్ వాయిస్

**ప్రహరీ నిర్మించాలి**



**మద్నూర్:** గ్రామ శివారులో ఉన్న సబ్ స్టేషన్‌కు ప్రహరీ లేదు. ఈ కారణంగా పశువులు సబ్ స్టేషన్‌లోకి వెళ్తున్నాయి. దీంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. అధికారులు స్పందించి సబ్ స్టేషన్‌కు ప్రహరీని ఏర్పాటు చేయాలి.

–పండరి, యువకుడు, మద్నూర్

## భక్తులకు టెంకాయలు, వాటర్ ప్యాకెట్ల పంపిణీ



**పిట్లం:** మండలంలోని చిన్నకొడప్‌గల్ జీపీ పరిధిలో గల రామలింగేశ్వర గుట్టపై ఆలయం లో మంగళవారం పిట్లం మండల జాగృతి ఆధ్వర్యంలో భక్తులకు టెంకాయలు, వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల జాగృతి నాయకులు మాట్లాడారు. రామలింగేశ్వర గుట్టపై మంగళవారం జాతర, శ్రావణ మాసం ముగింపు ఉత్సవాలు నిర్వ హించామన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు సౌకర్యార్థం తాగునీరు, టెంకాయలను అందిం చామన్నారు. కార్యక్రమంలో మండల జాగృతి మహిళ అధ్యక్షురాలు మంజుల, జాగృతి అధ్య క్షుడు మనోహర్, వైస్ ఎంపీపీ నర్సాగౌడ్, నాయకులు సంతోష్, రఘు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాలకు స్పందన

**నిజాంసాగర్:** మండలంలోని మహమ్మద్‌నగర్, సింగితం గ్రామాల్లో మంగళవారం నిర్వ హించిన ఉచిత వైద్య శిబిరాలకు రోగులు తర లివచ్చారు. సంత్ శ్రీ ఆసారాంజీ ఆశ్రమం ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించారు. పాఠశాలల్లో వైద్య ఏర్పాటు చేసిన శిబిరాలకు స్థానికుల నుంచి స్పందన లభించింది. దీర్ఘ కాలిక వ్యాధులతో పాటు పలు రకాల జబ్బుల తో బాధపడుతున్నవారికి ఔషధాలను అందజే శారు. గ్రామాల్లోని 1,125 మంది రోగులను పరిశీలించి, వారికి కావల్సిన మందులను అందించారు. అనంతరం ఆయా పాఠశాలల్లో యోగా శిబిరాలను ఏర్పాటు చేసి, విద్యార్థులకు యోగాపై అవగాహన కల్పించా రు. సంత్‌శ్రీ ఆసారామ్ బాపు భక్తుడు విఠల్‌రెడ్డి, పాఠశాలల హెచ్‌ఎంలు వెంకటేశం, అమర్‌సింగ్ ఉన్నారు.

## ఎమ్మార్ వ్యాక్సిన్ పరిశీలన

**నిజాంసాగర్:** మండలంలో ఎమ్మార్ వ్యాక్సినేష న్‌ను మంగళవారం జిల్లా ఇమ్యూనైజేషన్ వైద్యా ధికారి కృష్ణ పరిశీలించారు. మండలంలోని గ్రామాల వారీగా మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్స్, విద్యార్థులకు ఇస్తున్న తీరును తెలుసుకున్నారు. స్థానిక వైద్యుడు నాగయ్య, ఆరోగ్య కార్యకర్త వర్ధన, సిబ్బంది సుభాష్ ఉన్నారు.

**కొనసాగుతున్న వ్యాక్సినేషన్**

**బీర్కూర్:** రూబెల్లా, తట్టు వ్యాధి నిరోధక టీకా లు మంగళవారం కొనసాగింది. మంగళవారం మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారు లకు టీకాలు వేశారు. బుధవారం వ్యాక్సినేషన్ ఉండదని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దిలీప్‌కుమార్ తెలిపారు. సబ్‌సెంటర్లలో రెగ్యులర్‌గా వయసు ప్రకారం ఇచ్చే టీకాలు ఉంటాయన్నారు.

# డాక్ సేవక్‌ల డిమాండ్‌లు నెరవేర్చాలి

**జుక్కల్:** తమ డిమాండ్‌లు పరిష్కరించే వరకు ఉద్యమం ఆప బోమని తపాలా ఉద్యోగులు అన్నారు. మంగళవారం జుక్కల్ లోని తపాలా కార్యాలయం ముందు కొనసాగుతున్న నిరవధిక సమ్మెలో మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. గ్రామీణ స్థాయి లో ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరంగా శ్రమిస్తున్న తపాలా ఉద్యోగులకు సరైన వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. తపాల ఉద్యోగులకు అదనంగా ఉపా ధిహామీ కూలి డబ్బుల పంపిణీ, పింఛన్ల పంపిణీ పనులు చేపడు తున్నా అధికారులు ఉద్యోగులకు వేతనాల చెల్లింపుపై పట్టించు కోకుండా పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరసనలో ఉద్యోగులు విశ్వనాథ్, భీంరావ్, సమద్, రవి, గౌస్, రాజేందర్ పాల్గొన్నారు.

**ఏడో రోజుకు చేరిన నిరవధిక సమ్మె**

**బాన్సువాడ టౌన్:** ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ ఆధ్వర్యంలో తపాలా ఉద్యోగులు చేపట్టిన నిరవ ధిక సమ్మె మంగళవారంతో ఏడోరోజుకు చేరింది. సమ్మెకు ఏఐటీ యూసీ జిల్లా ఉపాధ్యక్షుడు దుబాస్ రాములు మద్దతు తెలిపారు. సమ్మెలో తపాలా ఉద్యోగులు సాయినాథ్, రంగారావు, రాజులు, గోవిందిరెడ్డి, సాయిలు, సయ్యద్‌బిన్, గంగారం, శంకర్, సత్తార్, అభిలాష్ ఉన్నారు.



బాన్సువాడ పోస్టాఫీసు ఎదుట సమ్మె చేస్తున్న నాయకులు

**డాక్‌సేవక్‌ల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలి**

**బీర్కూర్:** పోస్టల్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి వారికి న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు అబ్దుల్ అహ్మద్, పార్టీ మండల అధ్యక్షుడు పోగు నారాయణ డిమాండ్ చేశారు. మంగళ వారం వారు బీర్కూర్‌లోని పోస్టాఫీస్ వద్ద రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ఉద్యోగులకు సంఘీభావం తెలిపి వారితో పాటు దీక్షలో కూర్చున్నారు. కేంద్రం మొండి వైఖరి వీడి గ్రామీణ డాక్‌సేవక్ లకు న్యాయం చేయాలన్నారు. 8గంటలు పనికల్పించి సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలని వారు డిమాండ్ చేశారు. మద్దతు తెలిపిన వారిలో హైమద్, రాచప్ప, వీరేశం, నారం శ్రీనివాస్, నాగరాజు, సానెపు గంగారాం, బాబు, అరిఫ్ ఉన్నారు.

# ఇంటింటికీ మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

**పిట్లం:** మండలంలోని డ్వాక్రా సంఘ సభ్యులు ఇంటి పరిసరాల్లో ఐహెచ్‌హెచ్‌ఎల్ పథకంలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించు కోవాలని వైస్ ఎంపీపీ నర్సాగౌడ్ అన్నారు. ఆయన మంగళ వారం స్త్రీశక్తి భవనంలో 11వ వార్షిక మహాసభలో మాట్లాడారు. ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని స్త్రీనిధి ద్వారా రూ.3 కోట్ల 50 లక్షలను సంఘాలకు రుణాలు ఇచ్చి ఆదు కున్నట్లు తెలిపారు. మండలంలో 818 మహిళ సంఘాలకు రుణాలిచ్చినట్లు తెలిపారు. మహిళ సంఘాల అభివృద్ధికి ప్రభు త్వం ఎల్లవేళలా కృషి చేయనుందన్నారు. సర్పంచ్ గంగారాం, ఏఎంసీ వైస్ చెర్మన్ వెంకట్‌రాంరెడ్డి, ఎంపీటీసీ శోభ, ఎంపీడీవో పర్బన్న, ఏపీఎం శిరీష, ఏపీవో మంజుల, ఐకేపీ అధికారులు శాంత, హన్మాండ్లు, కుమార్, ముత్యంరెడ్డి పాల్గొన్నారు.

**బహిరంగ మలవిసర్జన సాంఘిక దురాచారం**

**బీర్కూర్:** బహిరంగ మల విసర్జన సాంఘిక దురాచారమని ఎంపీడీవో భరత్‌కుమార్ అన్నారు. మంగళవారం ఆయన అన్నారం జీపీలో మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన కల్పించారు. మహిళల ఆత్మగౌరవం కాపాడాలంటే ప్రతి





అన్నారంలో అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో భరత్‌కుమార్

కుటుంబం మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. గ్రామంలో అందుబాటులో వుండే ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది గ్రామస్తులకు మరుగుదొడ్ల ప్రాముఖ్యా న్ని వివరించాలన్నారు. అసంపూర్తిగా మరుగుదొడ్ల నిర్మాణాలను సెప్టెంబర్ 25లోపు పూర్తి చేసి బహిరంగ మలవిసర్జన రహిత గ్రామంగా ప్రకటించుకోవాలన్నారు. గ్రామ సర్పంచ్ పద్మ, ఉప సర్పంచ్ కిష్టారెడ్డి, హన్మాండ్లు, ఏపీవో మనోహర్, ఈసీ హాలీం అక్మల్, ఐకేపీ ఏపీఎం గంగాధర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాను ఉపయోగించుకోవాలి

**మద్నూర్:** నేటి ఆధునిక యుగంలో సోషల్ నెట్‌వర్క్‌ను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని బీజేపీ సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరమణ అన్నారు. మండల కేంద్రంలో మంగళ వారం బీజేపీ యువ నాయకులతో ఆయన సమావేశం నిర్వ హించారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ అన్ని రాష్ట్రాల్లో విజయకేత నం ఎగురవేసే దిశగా అడుగులు వేస్తోందన్నారు. ఫేస్‌బుక్, వా ట్సప్, ట్విట్టర్ తదితర సోషల్ నెట్‌వర్క్‌లతో క్షణాల్లో ప్రపంచ మంతా తెలిసిపోతుందని చెప్పారు. బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షు డు అనంత్‌కిష్ణ, జిల్లా అధ్యక్షుడు జూలూరి సుధాకర్, జిల్లా ప్రధా న కార్యదర్శి కృష్ణ పటేల్, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు తిరు



మద్నూర్‌లో మాట్లాడుతున్న వెంకటరమణ

పతిరెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాంరెడ్డి, జిల్లా కార్యద ర్శి సాయిలు, అజయ్ తమ్మేవార్, బీజేపీ నాయకులు రమేశ్ తమ్మేవార్, శ్రీనివాస్, యువకులు తుకారం, భజరంగ్ ఉన్నారు.

## మట్టి గణనాథులను పూజిద్దాం

**నిజాంసాగర్:** పర్యావరణ పరిరక్షణతో పాటు జల కాలుష్య నివారణకు మట్టి గణనాథులను పూజించాలని ఉన్నత పాఠశాల హెచ్‌ఎంలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు మహమ్మద్‌నగర్, సింగితం, కోమలంచ, గాలీపూర్, మల్లూర్ గ్రామాల్లోని ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు మట్టి గణనాథులను తయారు చేశారు. అనంతరం వారు మాట్లాడారు. మట్టి విగ్ర హాలను ప్రతిష్ఠించడం ద్వారా జల కాలుష్యాన్ని తగ్గించవచ్చ న్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ తమ వంతు భాగస్వాములు కావాలన్నారు. వినాయకచవితి ముందుగా మట్టి గణనాథులను తయారు చేసి, వాటిని ప్రతిష్ఠించాల న్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు వెంక టేశ్వర్లు, అమర్‌సింగ్, వెంకటేశం, రత్నాకర్, నర్సింగ్‌రావ్, శ్రీనివాస్, నాగరాజు ఉన్నారు.



## కొడిచిరాలో సీసీ కెమెరాలు ఏర్పాటు

**మద్నూర్:** మండలం లోని కొడిచిరలో మంగళవారం గ్రా మంలో గల ప్రధాన కూడళ్ల వద్ద సీసీ కెమె రాలను ఏర్పాటు చేసి నట్లు సర్పంచ్ సంగమేశ్వర్ తెలిపారు. గ్రామంలో చోరీలు, దోపిడీలు జరగకుండా ఉండేందుకు గ్రామంలో అన్ని కాల నీలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తెలిపా రు. తద్వారా గ్రామంలో ఎలాంటి సంఘటనలు జరిగినా పూర్తి వివరాలు కెమెరాలలో రికార్డు అవుతాయని తెలిపారు.



## వీరభద్రుని ఆలయంలో ప్రత్యేక పూజలు

**పిట్లం:** మండలంలోని కంభాపూర్ గ్రామంలో గల వీరభ ద్రుని ఆలయంలో మంగళవారం శ్రావణ మాసం ముగింపు సందర్భంగా గ్రామస్తులు ఉదయం నుంచి ఆలయంలో అర్చ నలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యా హ్నం ఆలయాన్ని దర్శించుకున్న భక్తులకు, గ్రామ ప్రజలకు ఆలయ కమిటీ సభ్యులు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయం వద్ద భజనలు, కీర్తనలు ఆలపించారు.

## ఇంటర్వ్యూ

ధన్వాల్, తహసీల్దార్, రెవెన్యూ

అంశం : ఎన్‌హెచ్ సమస్యలు



**మద్నూర్:** ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే నేరుగా కార్యాలయానికి రావాలని తహసీల్దార్ ధన్వాల్ అన్నారు.

- జాతీయ రహదారి కోసం సర్వే ఏ స్థాయిలో ఉంది?
- జాతీయ రహదారి కోసం రెవెన్యూ అధికారులు, సిబ్బంది సర్వే చేస్తూనే ఉన్నారు.
- జాతీయ రహదారిలో రైతులు భూములు కోల్పోతున్నారా?
- జాతీయ రహదారి కోసం మద్నూర్ శివారు నుంచి బైపాస్ పోతుంది. ఈ బైపాస్‌తో రైతులు వ్యవసాయ భూములు కోల్పోతారు.
- భూ నష్ట పరిహారం ఎంత చెల్లిస్తారు?
- జాతీయ రహదారిలో భూములు కోల్పోయిన వారికి నేషనల్ హైవే అథారిటీ అధికారులు త్వరలో నష్టపరిహారం గురించి వెల్లడిస్తారు.
- పనులు ఎప్పుడు ప్రారంభిస్తారు?
- త్వరలో పనులు ప్రారంభం అవుతాని ఉన్నతాధికారులు తెలిపారు. రైతులకు సరైన భూ నష్టపరిహారం అందిస్తాం. రైతులు ఆందోళన చెందవద్దు.



## కూరుకుపోయిన ఆర్టీసీ బస్సు

**నిజాంసాగర్:** మండలంలోని బొగ్గుగుడిసె చౌరస్తా సమీపంలో ఉన్న పప్పు గిర్ని వద్ద మంగళవారం ఆర్టీసీ బస్సు రోడ్డుపై కూరుకుపో యింది. వెల్గుట్ల నుంచి ఎల్లారెడ్డి వైపునకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు కల్వర్టు వద్ద రోడ్డుపై కూరుకుపోవడంతో కళాశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు తీవ్ర ఇబ్బంద లు పడ్డారు. సుమారు అరగంటపాటు బస్సు గుంతలో దిగబడింది. దీంతో ప్రయాణికులతో పాటు విద్యార్థులు అవస్థలు పడ్డారు. స్థానికులు వచ్చి ట్రాక్టర్ సహాయంతో లాగడంతో బస్సు



బస్సు వద్ద నిరీక్షిస్తున్న విద్యార్థులు

గుంతలో నుంచి బయటపడింది. అప్పటి వరకు విద్యార్థులు, ప్రయాణికులు బస్సు వద్ద నిరీక్షించారు.



# పనులు వేగవంతం చేయాలి

- ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి తప్పనిసరి
- జేసీ సత్తయ్య

**లింగంపేట:** మండలంలోని 16 గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో, తండాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని జేసీ సత్తయ్య సూచించారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్పంచులు, కార్యదర్శులు, ఈజీఎస్, ఐకేపీ, ఆయా శాఖల అధికారుల సమిక్షా సమావేశంలో మాట్లాడారు. ఆయా గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు ఎంత వరకు వచ్చాయని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆర్డీవో దేవేందర్‌రెడ్డి, ప్రత్యేకాధికారి దేవిదాసు, ఎంపీడీవో శంకర్‌రెడ్డి, తహసీల్దార్ మోతిసింగ్, ఈవోపీర్డీ వెంకటేశం, ఎంఈవో రామస్వామి, ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు, ఈజీఎస్, ఐకేపీ సిబ్బంది, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

**మరుగుదొడ్లు నిర్మించుకోకపోతే పథకాలు కట్**

**నాగిరెడ్డిపేట:** గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోని కుటుంబాలకు ప్రభుత్వం నుండి ఎలాంటి సహకారం ఉండబోదని నాగిరెడ్డిపేట తహసీల్దార్ మంత్రునాయక్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో మంగళవారం మండల మహిళ సమాఖ్య 10వ మహాజనసభ నిర్వహించారు. ఆయన మాట్లాడారు. ఎంపీపీ ఊశమ్మ, డిపిఎం సుధాకర్, ఏసి రమేష్‌బాబు, ఏపిఎం జగదీశ్, మండల సమాఖ్య అధ్యక్షురాలు బాలమణి,డిజీఎం సంగమేశ్వర్, అకౌంటెంట్ రాజు, సీసీలులతో పాటు వీవో అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



లింగంపేట: మాట్లాడుతున్న జేసీ సత్తయ్య

**మండల నూతన కార్యవర్గం**

నాగిరెడ్డిపేట మండల సమాఖ్య నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల సమాఖ్య అధ్యక్షురాలిగా బాలమణి(నాగిరెడ్డిపేట), ఉపాధ్యక్షురాలిగా గౌరమ్మ(వాడి), కార్యదర్శిగా సావిత్రి(గోపాల్‌పేట), సహాయ కార్యదర్శిగా దుర్గమ్మ(పోచారం), కోశాధికారిగా లావణ్య (మాల్తుమ్మెద)ను ఎన్నుకున్నారు.



**లింగంపేట:** మండల కేంద్రంలో పదేళ్లుగా బస్సులు బస్టాండు పక్కన ఉన్న హోటళ్ల పక్కన ఆపుతున్నారు. హోటళ్ల యజమానులు టీ తాగితేనే హోటల్ పక్కన నిలబడడానికి అవకాశం ఇస్తున్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి బస్టాండు ముందు బస్సులు నిలిపేలా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

**మా ఫోన్ నెంబర్ : 9705346576**

# ఘనంగా శీతల్ పండుగ

**నాగిరెడ్డిపేట:** మండలంలోని బొల్లారం గ్రామపంచాయతీ పరిధిలో గల పల్లెబొగుడ, బెజ్జం చెర్వు తండాల్లో మంగళవారం గిరిజనులు శీతల్ పండుగను జరుపుకున్నారు. శ్రావణ మాసం ఆఖరి మంగళవారంను పురస్కరించుకొని ఈ పండుగను జరుపుకున్నారు.

**లింగంపేట:** ఎక్కపల్లి, సురాయిపల్లి, ఒంటర్‌పల్లి తండాల్లో, లింగంపేట మండల కేంద్రంలో మంగళవారం గిరిజనులు సేవాలాల్, భవాని మాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఎల్లారెడ్డి రూరల్ : పూజలు నిర్వహిస్తున్న గిరిజన మహిళలు

**ఎల్లారెడ్డిరూరల్:** సోమర్యాగడి తాండాలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పలు గ్రామాల నుంచి వచ్చిన గిరిజన మహిళలు దీక్ష విరమణ చేశారు.

## నేడు ఇంటర్ స్పాట్ అడ్మిషన్లు

**ఎల్లారెడ్డి రూరల్:** పట్టణంలోని మోడల్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్‌లోని పలు కోర్సులకు విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సాయిబాబా తెలిపారు. కళాశాలలో ఇంటర్ ఎంఈసీ గ్రూపులో 36, బైపీసీలో 4 సీట్లు ఖాళీగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ సీట్లను భర్తీ చేయడానికి బుధవారం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నామని అన్నారు. విద్యార్థులు ఎస్సెస్సీ మెమో, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డులతో ఇంటర్వ్యూకు హాజరు కావాలని వివరించారు.

## పత్తి పంటపై అడవి పందుల దాడి

**సదాశివనగర్:** మండల కేంద్రం శివారులో ఓ పత్తి పంటపై మంగళవారం తెల్లవారుజామున అడవి పందులు దాడి చేసి ధ్వంసం చేశాయి. సదాశివనగర్‌లోని నిమ్మలబోయిన బాలయ్యకు చెందిన ఎకరం పత్తిని అడవి పందులు ధ్వంసం చేశాయి.అటవి శాఖ అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు.

## న్యూస్ బాక్స్

### పీహెచ్‌సీ తనిఖీ

**నాగిరెడ్డిపేట:** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం రాష్ట్ర పరిశీలకురాలు డాక్టర్ కల్పన తనిఖీ చేశారు. ఆస్పత్రి నిర్వాహణ తీరుతోపాటు ఆస్పత్రి అభివృద్ధి నిధుల వినియోగంపై అధికారులతో చర్చించారు. డిప్యూటీ డిఎంహెచ్‌వో రవీందర్‌గౌడ్, డాక్టర్ తిరుమలేష్ ఉన్నారు.

### క్రీడాపోటీలను సమర్థవంతంగా నిర్వహించాలి

**ఎల్లారెడ్డి:** త్వరలో జరగనున్న మండల స్థాయి పాఠశాలల క్రీడాపోటీలను సమర్థవంతంగా నిర్వహించాలని ఎల్లారెడ్డి ఆర్డీఓ దేవేందర్‌రెడ్డి నిర్వాహకులకు సూచించారు. సెప్టెంబర్ 9,10 తేదీలలో జీవదాన్ పాఠశాల మైదానంలో నిర్వహించనున్న మండల స్థాయి పాఠశాలల క్రీడాపోటీల నిర్వహణపై మంగళవారం ఎంఆర్‌సీ భవనంలో నిర్వాహకులతో, వ్యాయామ ఉపాధ్యాయులతో ఆయన సమీక్ష నిర్వహించారు. మండల స్థాయి క్రీడా పోటీల కన్వీనర్‌గా మత్తమాల పాఠశాల హెచ్‌ఎం జయదేవ్, పీఈటీ కిష్టయ్య కార్యనిర్వాహక కార్యదర్శిగా వ్యవహరించనున్నారు.ఎంఈవో వెంకటేశం, జిల్లా క్రీడల కార్యదర్శి వెంకట్, హెచ్‌ఎంలు, వ్యాయామ ఉపాధ్యాయులు హాజరయ్యారు.



### స్వచ్ఛ గాంధారి కోసం పాటుపడాలి

**గాంధారి:** స్వచ్ఛగాంధారి కోసం వ్యాపారస్తులు, ప్రజలు పాటుపడాలని సర్పంచ్ సత్యం కోరారు. జీపీ కార్యాలయంలో మంగళవారం వ్యాపారస్తులు, గ్రామ పెద్దలతో సమావేశం ఏర్పాటు చేశారు. వ్యాపారస్తులు, హోటళ్ల నిర్వాహకులు, చిరువ్యాపారులు చెత్తను రోడ్లపై వేయొద్దన్నారు. చెత్త బుట్టలు ఏర్పాటు చేసుకోని వ్యాపారులపై ఈ నెల 26 నుంచి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

## పత్తి పంట పరిశీలన

**సదాశివనగర్:** మండల కేంద్రంతో పాటు తిర్మన్‌పల్లి, మర్కల్, తిమ్మోజివాడి, తుక్కోజివాడి గ్రామాల శివారుల్లో వాడి చూపిన పత్తి పంటను వ్యవసాయ విస్తీర్ణాధికారులు ప్రభాకర్, శ్రీనివాస్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. పత్తికి సోకిన ఈ వ్యాధి అంతుపట్టకుండా ఉందని, విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి శాస్త్రవేత్తలను క్షేత్ర సందర్శనకు తీసుకువస్తామన్నారు. ఏఈవోలు స్నేహలత, హారిక, శిరీష, విండో డైరెక్టర్ భాస్కర్ రెడ్డి, కంకటి రాజయ్య, రైతులు బాల్‌రెడ్డి, రవీందర్ రెడ్డి, రాజయ్య, నర్సారెడ్డి, జిన్న నాగయ్య, సంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలకు లౌడ్‌స్పీకర్ల వితరణ

**ఎల్లారెడ్డి:** హైదరాబాద్‌కు చెందిన స్వచ్ఛంద సంస్థ ఈసీఎస్ ఆధ్వర్యంలో మండలంలోని లింగారెడ్డిపేట ప్రాథమిక పాఠశాలకు లౌడ్స్పీకర్లు, మైక్‌సెట్, విద్యార్థులకు పాదరక్షలు అందజేశారు. మంగళవారం పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేశం సంస్థ విరాళంగా ఇచ్చిన ఉపకరణాలను పాఠశాల సిబ్బందికి అందజేశారు. సంస్థ తరపున 50 మంది విద్యార్థులకు పాదరక్షలను ఎంఈవో అందించారు.

## ఆర్థిక స్వావలంబనే లక్ష్యం

**రామారెడ్డి:** మహిళల ఆర్థిక స్వావలంభనే ప్రభుత్వ లక్ష్యమని జేడ్పీటిసి పడిగెల రాజేశ్వరరావు. మండల కేంద్రంలోని డ్వాక్రా భవనంలో మంగళవారం డ్వాక్రా సంఘం సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రామారెడ్డి సర్పంచ్ శైలజ శ్రీనివాస్, ఎంపిటిసి నామాల యాదగిరి, శేట్టి లతరాజు, మహిళ సంఘాల అధ్యక్షురాళ్లు పాల్గొన్నారు.

### లోకల్ వాయిస్

## బీటీ రోడ్డు వేయాలి

**లింగంపేట:** సురాయిపల్లి తుల్జానాయక్ తండాకు వెళ్లే రోడ్డు అధ్వానంగా మారింది. వర్షాలకు రోడ్డు బురదమయమైంది. కాలు పెట్టాలంటే తండావాసులు జంకుతున్నారు. అధికారులు, పాలకులు స్పందించి తండా వరకు బీటీ రోడ్డు వేయాలి. **- శుభాష్, సురాయిపల్లి తండా**



**Zone Guide**

## నేడు వ్యాక్సిన్ వేసే గ్రామాలు..

**లింగంపేట:** శెట్పల్లిసంగారెడ్డి, పర్మళ్ల, శెట్పల్లి, అయ్యపల్లి, మాలపాటి, లొంకల్‌పల్లి, ఎక్కపల్లి, బాణాపూర్, బాణాపూర్ తండా, బోనాల్, బోనాల్‌తండా, అయిలాపూర్, ఎక్కపల్లితండాలో బుధవారం ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పీహెచ్‌సీ వైద్యుడు సాయికుమార్ తెలిపారు. అన్నారెడ్డిపల్లి తండా, కొట్టాల్‌గడ్డతండా, లింగంపేట గ్రామాల్లో 9 నుంచి 15 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికి ఎంఆర్ వ్యాక్సిన్ వేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## నేడు 'చలో పోచారం'

**నాగిరెడ్డిపేట:** పోచారం ప్రాజెక్టు నుంచి నీటివిడుదల విషయమై బుధవారం చేపట్టనున్న 'చలో పోచారం' కార్యక్రమాన్ని రైతులు విజయవంతం చేయాలని మండల రైతునాయకుడు బొల్లు నర్సింహారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో సూచించారు. ఈ మేరకు పోచారం ఆయకట్టు రైతులంతా బుధవారం ఉదయం మండల కేంద్రంలోని ఇరిగేషన్ కార్యాలయానికి తరలిరావాలని ఆయన చెప్పారు. మధ్యాహ్నంలోపు నీటివిడుదల చేయకపోతే పోచారం ప్రాజెక్టుకు చేరుకొని నిరసన తెలుపనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## నేడు రైతులతో సమావేశం

**నాగిరెడ్డిపేట:** మండల పరిషత్ కార్యాలయం వద్ద బుధవారం మండలంలోని రైతులతో సమావేశం నిర్వహించనున్నట్లు టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచందర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోచారప్రాజెక్టు నుండి నీటివిడుదల విషయమై రైతుల నుండి అభిప్రాయ సేకరణ చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. అనంతరం రైతులతో కలిసి కామారెడ్డికి చేరుకొని అక్కడ కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి కేంద్రబృందం సభ్యులతో చర్చించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## నేడు ఫీల్డ్‌అసిస్టెంట్ల సమావేశం

**తాడ్వాయి:** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో లక్ష్మి తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు. ఏపీవోతోపాటు, ఈసీ, ఫీల్డు, టెక్నికల్ అసిస్టెంట్లు రికార్డులతో సకాలంలో హాజరు కావాలని సూచించారు.

# పిల్లలందరికీ టీకాలు వేయించాలి

**గాంధారి:** తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్ల వయసు పిల్లలందరికీ ఎమ్మార్ వాక్సినేషన్ చేయించాలని కామారెడి జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ఆయన ముదెల్లి గ్రామాన్ని సందర్శించి ఎమ్మార్ వాక్సినేషన్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మీసిల్స్, రూబెల్లా వ్యాధులను పూర్తిగా నివారించడానికి కేంద్ర ప్రభుత్వం ఎమ్మార్ వాక్సినేషన్ చేయిస్తోందన్నారు. సర్పంచ్ కాగుల పద్మమోహన్, గ్రామస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

**కొనసాగుతున్న ఎంఆర్ వ్యాక్సినేషన్**

**నాగిరెడ్డిపేట:** లింగంపల్లికలాన్, అక్కంపల్లి, తాండూర్, మాసాన్‌పల్లి, కిచ్చన్నపేట, వెంకంపల్లి, రాఘవపల్లితాండ, మాటూర్, ఆత్మకూర్, కన్నారెడ్డి గ్రామాల్లో వైద్య సిబ్బంది ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు.

**లింగంపేట:** కొట్టాల్‌గడ్డ తండ, లింగంపేట గ్రామాల్లో మంగళవారం రుబెల్లా టీకాలు వేసినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు సాయికుమార్ తెలిపారు. సర్పంచి అఫ్రోజ్, రమేశ్, లక్ష్మినారాయణ, హెచ్ఎం సూరయ్య, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

**వ్యాక్సిన్‌తో వ్యాధుల నుంచి రక్షణ**

**రామారెడ్డి:** రూబెల్లా వ్యాక్సిన్‌తో చిన్నారుల వ్యాధులనుంచి రక్షణ కలుగుతుందని రామారెడ్డి సర్పంచ్ పడిగెలశైలజా శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్లలో ఎంఆర్ వాక్సినేషన్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. రామారెడ్డితో పాటుగా పోసానీపేట గ్రామంలో ఎంఆర్ వ్యాక్సిన్ వేసినట్లుగా వైద్యుడు సంగీత్‌కుమార్ తెలిపారు.

**ఎల్లారెడ్డి రూరల్:** మండలంలోని పలు పాఠశాలల్లో ఆరోగ్య సిబ్బంది ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపట్టారు. పట్టణంలోని మోడల్ స్కూల్‌తో పాటు జీవదాన్ హైస్కూల్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లలో, వెల్లుట్ల, వెల్లుట్లపేట గ్రామ పాఠశాలల్లో విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్లు వేయడం జరిగింది.

**తాడ్వాయి:** రుబెల్లా వాక్సిన్ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఐసీడీఎస్ సూపర్ వైజరు సీతాకుమారి అన్నారు. నందివాడ, ఎర్రపహాడ్, తాడ్వాయి, ఎండ్రియాల్, క్రిష్ణాజివాడి, దేవాయి పల్లి,బ్రహ్మాజివాడి గ్రామాలలో గల అంగన్ వాడి కేంద్రాలలో రుబెల్లా వాక్సిన్ టీకాలను వేశారు.



లింగంపేట : విద్యార్థులకు వ్యాక్సిన్ ఇస్తున్న వైద్యసిబ్బంది

## నీటిని విడుదల చేయాలి

**నాగిరెడ్డిపేట:** పోచారం ప్రాజెక్టు నీటిని వెంటనే విడుదల చేయాలని కోరుతూ మంగళవారం రైతు నాయకుడు బొల్లు నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఆయకట్టు రైతులు స్థానిక తహసీల్దార్ మంత్రునాయక్‌కు వినతిపత్రం సమర్పించారు. నర్సిహాంరెడ్డి మాట్లాడుతూ ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలో రైతులు ఖరీఫ్ పంటలను సాగు చేస్తున్నారన్నారు. పంటల సంరక్షణార్థం ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయనవెంట పలువురు ఆయకట్టు రైతులున్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆయకట్టు రైతులు

## మట్టి వినాయక విగ్రహాలు తయారు



**తాడ్వాయి:** కరడ్‌పల్లి గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం విద్యార్థులు మట్టి వినాయక విగ్రహాలను తయారు చేశారు. విద్యార్థులు మాట్లాడుతూ పర్యావరణ రహితంగా ఉండడానికి మట్టి విగ్రహాలను తయారు చేశామన్నారు. అందరూ మట్టితో తయారు చేసిన విగ్రహాలనే వాడాలన్నారు.

## శాంతియుతంగా జరుపుకోవాలి

**నాగిరెడ్డిపేట:** గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్సై పూర్ణేశ్వర్ సూచించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం గణేష్‌మండప నిర్వాహకులతో శాంతికమిటీ సమావేశాన్ని నిర్వహించారు. తహసీల్దార్ మంత్రునాయక్, ఎంపీపీ ఊశమ్మ, జెడ్పీటీసీ నారాయణ, మాల్తుమ్మెద సింగిల్‌విండో చైర్మన్ రాజిరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు సిద్ధయ్య, గోలిలింగాల సర్పంచ్ శివకుమార్, పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## 'సీపీఎస్' రద్దు చేయాలి

**లింగంపేట:** సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశ పెట్టాలని కోరుతూ మంగళవారం ఉపాధ్యాయులు సామూహిక సెలవు పత్రాన్ని ఎంఈవో రామస్వామికి అందజేశారు. మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**గాంధారి:** ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులకు సీపీఎస్ పెన్షన్ విదానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న మూకుమ్మడి సెలవు కోసం మంగళవారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగాధర్‌కు ఉపాధ్యాయులు ఆర్టీ ఇచ్చారు. మాణిక్యం, సహేందర్, వెంకటి, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## గోదాం నిర్మాణం కోసం స్థల పరిశీలన

**నాగిరెడ్డిపేట:** మండలకేంద్రంలోని మార్కెట్ యార్డు స్థలంలో గోదాం నిర్మాణం కోసం మంగళవారం ఎల్లారెడ్డి ఏఎంసీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, అధికారులు స్థలాన్ని పరిశీలించారు. చైర్మన్ మాట్లాడుతూ నాగిరెడ్డిపేట, ఎల్లారెడ్డి మండలాల్లో 250మెట్రిక్‌టన్నుల సామర్థ్యం గల గోదాంల నిర్మాణాలకు నిధులు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మంత్రునాయక్, మార్కెటింగ్‌లోని భవననిర్మాణ విభాగం డీఈఈ గణేష్‌కుమార్, ఏఈ రవీందర్, ఎంపీపీ ఊశమ్మ, జడ్పీటీసీ నారాయణ, మాల్తుమ్మెద సింగిల్‌విండో చైర్మన్ రాజిరెడ్డి, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ వసంత్‌రెడ్డి, సర్పంచ్‌లఫోరం మండలాధ్యక్షుడు సిద్ధయ్య, గోలిలింగాల సర్పంచ్ శివకుమార్, నాయకులు గంగారెడ్డి, సంజీవులు, యాదగిరి, దేవిసింగ్, సుభాన్‌రెడ్డి పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంకుల నిర్మాణానికి..

**గాంధారి:** మిషన్ భగీరథ పథకంలో భాగంగా గాంధారి గ్రామంతో పాటు జీపీ పరిధిలోని పిష్కిల్ గుట్ట తండా, తిమ్మాపూర్‌లో గ్రామాల్లో వాటర్ ట్యాంకుల నిర్మాణం కోసం మంగళవారం జెడ్పీటీసీ తానాజీరావు, సర్పంచ్ సత్యం, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రాంరెడ్డి, ఏఈ అమూల్య స్థలాలను పరిశీలించారు. ఎంపీటీసీ సభ్యుడు మోతిలాల్, పున్న రాజయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇంటర్వ్యూ

**రమేశ్, జీపీ కార్యదర్శి, లింగంపేట**

అంశం : పారిశుధ్య పనులు



**లింగంపేట:**

- ● దోమల నివారణకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు?
- ■ గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లోని వీధుల్లో దోమల నివారణ కోసం 20 లీటర్ల మందును కొనుగోలు చేశాం. 2 రోజుల్లో అన్ని వీధుల్లో పిచికారీ చేయిస్తాం.
- ● తాగునీరు క్లోరినేషన్ చేస్తున్నారా?
- ■ తాగునీరు క్లోరినేషన్ చేస్తున్నాం. లింగంపేట, అయిలాపూర్ గ్రామాల్లో చేదబావుల్లో బ్లీచింగ్ పౌడర్ వేస్తున్నాం.
- ● గ్రామంలో తాగునీటి ట్యాంకులు ఎన్ని అవసరం ఉన్నాయి?
- ■ ప్రస్తుతం ఉన్న వాటికి అదనంగా 2 ట్యాంకులు అవసరం ఉన్నవి. మిషన్ భగీరత కింద రూ.36 లక్షల 2 ట్యాంకులకు మంజూరు అయ్యాయి. పనులు ప్రారంభిచాం.
- ● 14 ఆర్థిక సంఘం నిధులు ఎన్ని మంజూరు అయ్యాయి? వేటికి ఎన్ని ఖర్చు చేశారు?
- ■ రూ.20.44 లక్షలు మంజూరయ్యాయి. పైపులైను, మురికి కాల్వల పూడిక తీత, విద్యుత్ బాకాయి, బోరుబావులు, సీసీ రోడ్డు, లేబర్ చార్జిలు, ఇంజనీరింగ్ పరికరాలు, బోరుబావుల అద్దె, తదితర ఖర్చులకు రూ.19 లక్షలు ఖర్చు చేశాం.
- ● కులాయి, ఇంటి ట్యాక్సులు ఎన్ని బకాయిలు ఉన్నాయి?
- ■ 2016–17 రూ.28.52 లక్షలు బాకాయి ఉన్నాయి. వాటిలో రూ.21 లక్షల వసూలు చేశాము. 2017–18 సంవత్సరానికి రూ.32 లక్షలు బకాయిలు ఉన్నాయి.

## వంట గది పనుల పరిశీలన

**గాంధారి:** మండల పరిధిలోని నాగ్లూర్ గ్రామాన్ని మంగళవారం ఎంపీడీవో సాయాగౌడ్ సందర్శించారు. ప్రాథమిక పాఠశాలలో నిర్మిస్తున్న వంటగది పనులను పరిశీలించారు. గ్రామంలో హరితహారం పథకంలో నాటిని మొక్కలను పరిశీలించి వివరాలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు.



## ప్రాజెక్టులో మునిగి గేదె మృతి

**నాగిరెడ్డిపేట :** మండలంలోని పోచారం ప్రాజెక్టులో మునిగి మంగళవారం గేదె మృతిచెందింది. గ్రామానికి చెందిన మ్యాకల సాయిలుకు సంబంధించిన గేదె సోమవారం రాత్రి కొట్టంలో నుండి తాడు తెంపుకొని ప్రాజెక్టు శివారుకు మేతకోసం వెళ్లింది. ఈ క్రమంలో మెడలోని తాడు దాని కాళ్ల గిట్టలలో తట్టుకొని నీటిలో ఈదలేక మునిగి మరణించింది. దీంతో బాధితునికి రూ.40వేల నష్టం వాటిల్లినట్లు వీఆర్వో హరీష్‌కుమార్ తెలిపారు.

# అడిగినవన్నీ ఇస్తేనే..

త్యాగం చేసేందుకు సిద్ధం.. ● ముంపు అంటేనే నిద్ర పట్ట లేదు.. ముద్ద దిగుత లేదు

అడిగినంత పరిహారం ఇస్తేనే అంగీకరిస్తాం.. ● ఇంటికో ఉద్యోగం, డబుల్ బెడ్రూం ఇళ్లు, భూమికి భూమి ఇవ్వాల్సిందే

'కాళేశ్వరం' 20, 21వ ప్యాకేజీపై తేల్చిచెప్పిన నిర్వాసితులు ● 2013 భూసేకరణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని విన్నపం

● అన్ని కోల్పోయే పేదలను అక్కున చేర్చుకోవాలని వేడుకోలు

కాళేశ్వరం ప్రాజెక్ట్ 20, 21 ప్యాకేజీలో రీ డిజైన్ చేయక ముందు, చేసిన తర్వాత ముంపు గ్రామాల సంఖ్య పెరిగిందే తప్ప.. ఆయకట్టు పెరగలేదని ముంపు బాధితులు, రైతులు అసంతృప్తి వ్యక్తం చేశారు. కేవలం 2 టీఎంసీల కోసమే ఏడు తండాలు, రెండు గ్రామాలను ముంపునకుగురి చేయడం ఒకవైపు సరికాదంటూనే, మరోవైపు అడిగినంత పరిహారం ఇవ్వాలని పట్టుబట్టారు. ఈ క్రమంలో ప్రజాప్రతినిధులతో మాట్లాడించడం పట్ల వామపక్ష పార్టీల నాయకులు, ముంపు బాధి

## పెరిగిన ముంపు.. పెరగని ఆయకట్టు

తులు ఆందోళన చేశారు. దీంతో గొందరగోళం ఏర్పడగా, ఇన్‌చార్జి కలెక్టర్ జోక్యం చేసుకొని అందరికీ అవకాశం ఇస్తామని చెప్పడంతో పరిస్థితి సద్దుమణిగింది. ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్దన్, బిగాల గణేష్ గుప్త, షకీల్, జీవన్‌రెడ్డి, ఎమ్మెల్సీలు వీజీ గౌడ్, రాజేశ్వర్, డీసీసీబీ చైర్మన్ గంగాధర్ రావు పట్వారీ, టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఈగ గంగారెడ్డి, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షు డు కిషన్, పర్యావరణశాఖ ఈఈ భిక్షపతి, ఆర్డీవోలు వినోద్‌కుమార్, శ్రీనివాస్, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

ఇందూరు/సుభాష్‌నగర్(నిజామాబాద్ అర్బన్):

"ఎన్నో ఏళ్లుగా ఊళ్లను నమ్ముకుని అటవీ ప్రాంతంలో సంతోషంగా జీవిస్తున్న పేదోళ్లం మేము.. తాత, ముత్తాతల నుంచి ఇక్కడే ఉంటూ కాస్తన్ని భూములు, ఆస్తులను కూడగట్టుకున్నాం.. ఇప్పుడు ఉన్న ఊరును, ఆస్తులను వదులుకుని తరలి పోవాలంటే మనసొప్పడం లేదు.. కాళేశ్వరం ప్రాజెక్టు మూలంగా ముంపునకు గురవుతున్నామని తెలిసిన నాటి నుంచి నిద్ర పట్టడం లేదు. ముద్ద దిగడంలేదు. అయినా సరే ప్రభుత్వం అందరి ప్రయోజనాల కోసమే రిజర్వాయర్ నిర్మాణం చేపడుతుంది కాబట్టి త్యాగం చేసేందుకు సిద్ధమవుతాం. గ్రామాలు, తండాల నుంచి తరలివెళ్లడానికి అనుకూలంగా ఉన్నాం.. కానీ ప్రభుత్వం ముందుగా మేము అడిగిన పరిహారం ఇచ్చి న్యాయం చేస్తేనే ఇందుకు అంగీకరిస్తాం."

ముందు తమకు న్యాయం చేయాలని, ఆ తర్వాతే భూములు, ఆస్తులు త్యాగాలు చేస్తామని కాళేశ్వరం ప్రాజెక్టు (ప్యాకేజీ 20, 21) ముంపు బాధితులు స్పష్టం చేశారు. ఇంటికో ప్రభుత్వ ఉద్యోగం, డబుల్ బెడ్రూం ఇళ్లు, భూమికి బదులు భూమి లేదా మూడు రెట్ల పరిహారం చెల్లించాలని తేల్చి చెప్పారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, నీటి పారుదల, ఆయకట్టు శాఖ సంయుక్తాధ్వర్యంలో నగరంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ (ప్యాకేజీ 20, 21)పై పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ముంపునకు గురవుతున్న బైరాపూర్, అమ్రాబాద్, మంచిప్ప, ఏడు గిరిజన తండాలతో పాటు 13 మండలాల నుంచి రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి తరలివచ్చారు. మొత్తం 41మంది తమ అభిప్రాయాలను వెల్లడించగా, మరో 17 మంది వినతిపత్రాలు సమర్పించారు.

ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా గోదావరి బేసిన్ చీఫ్ ఇంజినీర్ మధుసూదన్‌రావు, ప్రాజెక్ట్ కన్సల్టెంట్ హరిప్రియ కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనుల్లో భాగంగా మంచిప్ప రిజర్వాయర్ నిర్మాణం చేపట్టడం వల్ల బైరాపూర్, అమ్రాబాద్ గ్రామాలతో పాటు ఏడు తండాలు ముంపునకు గురవుతున్న విషయాన్ని ఇన్‌చార్జి కలెక్టర్ తెలిపారు. దీనిపై అభిప్రాయాలు వెల్లడించాలని సూచించారు. ఇందుకు ముంపునకు గురవుతున్న గ్రామాలు, తండాల ప్రజలు, రైతులు తమకు ఉన్న ఊరే కన్నతల్లి లాంటిదని, వాటిని విడిచిపెట్టి వెళ్లడానికి ప్రభుత్వం ప్యాకేజీ లేదా అడిగిన నష్ట పరిహారాన్ని చెల్లించాలని కోరారు. ఇంటికో ప్రభుత్వ ఉద్యోగం, డబుల్ బెడ్‌రూం ఇళ్లు, భూమికి బదులుగా భూమి, లేదా మూడు రెట్ల పరిహారం ఇవ్వాలని స్పష్టం చేశారు. 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేయాలని, అధిక నష్టం జరగకుండా పంపింగ్ ద్వారా ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలని విన్నవించారు.



ప్రజాభిప్రాయ సేకరణలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణేష్ గుప్తా, హాజరైన ప్రజాప్రతినిధులు, ముంపు బాధితులు, రైతులు




ప్యాకేజీ 20, 21 పరిధిలోకి వచ్చే ఆయకట్టు మ్యాప్



ప్రజాభిప్రాయ సేకరణలో అభ్యంతరం వ్యక్తం చేస్తున్న వామపక్ష నేతలు



ముంపు బాధితులు, రైతుల అభిప్రాయాలను నమోదు చేసుకుంటున్న అధికారులు

### బాధగా ఉంది..



గిరిజనులమైన మేము వందల ఏళ్లుగా అడవుల్లో సంచార జీవితం గడుపుతూ వస్తున్నాం. ఈ ప్రాంతానితో ఎంతో అనుబంధం ఉంది. ఇప్పుడు అకస్మాత్తుగా తండాలను, ఆస్తులను, తాత, ముత్తాతల సమాధులను, ప్రతిష్ఠించుకున్న దేవాలయాలను వదిలి వెళ్లాలంటే చాలా బాధగా ఉంది. ముంపునకు గురి చేస్తే సర్వం కోల్పోతాం. కాబట్టి ఇదే ప్రాజెక్ట్ కింద ప్రభుత్వం సాగు భూములు ఇవ్వాలి. 2013 భూసేకరణ చట్టం ప్రకారం అన్ని సౌకర్యాలు కల్పించాలి.

– ప్రతాప్‌సింగ్, బైరాపూర్

### రీ డిజైన్‌తో ముంపు పెరిగింది



ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్ట్ రీ డిజైన్ వల్ల ప్రయోజనం చేకూరడం లేదు. అదే సమయంలో ముంపు మాత్రం విపరీతంగా పెరిగింది. ప్రజలు, అటవీ భూములతో పాటు పర్యావరణానికి ముప్పుగా ఉంది. మంచిప్ప రిజర్వాయర్‌ను 3.5 టీఎంసీలకు పెంచడం కంటే ప్రత్యామ్నాయ మార్గాలను చూడాలి. ఇప్పుడున్న చెరువుల ద్వారా 1,47,000 ఎకరాలకు సాగునీరు అందుతుంది.. ప్రాజెక్టు నిర్మాణం వల్ల పెరిగే ఆయకట్టు కేవలం 27 వేల ఎకరాలే.

– కె.యాదగిరి, అమ్రాబాద్

### పరిహారం అందించాకే..



కాళేశ్వరం ప్రాజెక్టు కింద చేపట్టే 20, 21 ప్యాకేజీ పనులను తక్కువ నష్టంతో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నది నీళ్ల, నిధుల కోసమే. అందులో భాగంగానే నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టు వల్ల లాభం చేకూరుతుంది. ముంపు బాధితులకు సరైన పరిహారం ఎట్టి పరిస్థితుల్లో అందించిన తర్వాతే పనులు చేపట్టాలి.

– మార గంగారెడ్డి, అంకాపూర్

### చరిత్రను త్యాగం చేస్తున్నాం..



మంచిప్ప, బైరాపూర్, అమ్రాబాద్ గ్రామాలు చాలా నష్టపోవాల్సి వస్తుంది. వందేళ్ల చరిత్ర మా గ్రామాలకు ఉంది. భూములను విడిచి వేరే గ్రామాలకు వెళ్తున్నాం. చరిత్రను త్యాగం చేస్తున్నాం. ప్రస్తుతం కోల్పోతున్న భూములపైనే ఆధారపడి కుటుంబాలను పోషించుకుంటున్నాం. ప్రభుత్వం మా పిల్లలకు ఉద్యోగాలివ్వాలి. మాకు భూములు, ఇండ్లు ఇవ్వాలి.

– భూపతిరెడ్డి, మంచిప్ప

### న్యాయం చేయకపోతే పోరాటమే..



మంచిప్ప, అమ్రాబాద్, బైరాపూర్ గ్రామాల ప్రజలందరం మమేకమయ్యాం. భూములు ఇవ్వడానికి సిద్ధమే కానీ, ప్రభుత్వం న్యాయం చేయకపోతే పోరాటం తప్పదు. ముంపు బాధితులకు ఎకరానికి రూ.25 లక్షలు, ఇంటికో ఉద్యోగం, డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వకపోతే ఎంతకైనా తెగిస్తాం. లేకపోతే భూములు ఇచ్చే ప్రసక్తే లేదు.

– గోవూరు భూపతి, మంచిప్ప

### ప్రభుత్వానికి నివేదిస్తాం




ముంపు బాధితులు, రైతుల నుంచి వచ్చిన అభిప్రాయాలను రికార్డ్ చేసుకున్నాం. అడిగిన నష్ట పరిహారం, సలహాలు, సూచనలు, ముంపు బాధితుల డిమాండ్లను ప్రభుత్వానికి నివేదిస్తాం. కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు ఈ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించాం. అందరికీ న్యాయం జరిగేలా చూస్తాం.

– రవీందర్‌రెడ్డి, ఇన్‌చార్జి కలెక్టర్



### ఉపాధి హామీ బకాయిల తీరు ఇలా..

| | |
|---|---|
| **నిజామాబాద్ జిల్లాలో** | |
| కూలీలు | 50,064 |
| చెల్లించాల్సిన సొమ్ము | రూ.4,80,99,517 |
| **కామారెడ్డి జిల్లాలో** | |
| కూలీలు | 69,158 |
| చెల్లించాల్సిన బకాయిలు | రూ.6,85,68,262 |



# కూలి వెతలు

ఉపాధి కూలీలకు అందని సొమ్ము ● జూన్ నుంచి చేతికి రాని డబ్బు

ఉమ్మడి జిల్లాలో రూ.11.66 కోట్లకు పైగానే బకాయిలు ● ఇబ్బందుల్లో 1.19 లక్షల కూలీలు

వాస్తవానికి 15 రోజులకోసారి డబ్బులివ్వాలి ● రెండు నెలలు గడిచినా అందని వైనం

మోర్తాడ్(బాల్కొండ): ఉపాధి హామీ పథకం అమలులో జాతీయ స్థాయి అవార్డును సొంతం చేసుకున్న నిజామాబాద్ జిల్లాలో.. ప్రస్తుతం పరిస్థితి తారుమారైంది. ఉపాధి పని కల్పించడంలోనూ, చేసిన పనికి కూలి చెల్లించడంలోనూ తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోంది. సర్కారు నిధులు విడుదల చేయడంలో తాత్సారం చేస్తుండడంతో కూలీలకు నిర్ణీత సమయానికి డబ్బులు అందడం లేదు. ఫలితంగా బకాయిల బండ పేరుకుపోయింది. ఉమ్మడి జిల్లాలో కలిపి రూ.11,66,67,779 బకాయిలు కూలీలకు చెల్లించాల్సి ఉంది. పని చేసి, పొట్ట నింపుకొనే కూలీలకు సకాలంలో చేతికి డబ్బులు అందక పోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉపాధి పనికి వచ్చేందుకు వెనుకా ముందు ఆలోచిస్తున్నారు.



పని చేస్తున్న ఉపాధి కూలీలు (ఫైల్)

### పేరుకుపోయిన బకాయిలు..

ఉపాధి కూలీలకు చెల్లించాల్సిన డబ్బును ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జూన్ నెల నుంచి ఇప్పటివరకు కూలి అందించ లేదు. దీంతో భారీగా బకాయిలు పేరుకుపోయాయి. ప్రధానంగా హరితహారం కార్యక్రమంలో పని చేసిన కూలీలకు దాదాపు 80 రోజుల నుంచి సొమ్ము అందకపోవడంతో ఉపాధి పనులు చేయడానికి కూలీలు ఆసక్తి చూపడం లేదు. ఉపాధి పనులను నిరంతరం కొనసాగించడంతో పాటు నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. కానీ, కూలీలకు రోజుల తరబడి కూలి సొమ్ము చెల్లించడాన్ని నిలిపేయడంతో కూలీలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నిజామాబాద్ జిల్లాలో 50,064 మంది కూలీలకు రూ.4,80,99,517 చెల్లించాల్సి ఉంది. అలాగే, కామారెడ్డి జిల్లాలో 69,158 మంది కూలీలకు రూ.6,85,68,262 మేర బకాయి చెల్లించాల్సి ఉంది.

### కార్యాలయాల చుట్టూ చక్కర్లు..

ఉపాధి పని చేసే వారిలో నిరుపేదలు, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారే ఎక్కువగా ఉన్నారు. రెక్కాడితేగాని డొక్కాడని పరిస్థితి వారిది. నెలల తరబడి కూలి డబ్బులు చెల్లించకపోతే తమ పరిస్థితి ఏమిటని కూలీలు ప్రశ్నిస్తున్నారు. తమకు సొమ్ము చెల్లించడంలో ఎందుకు జాప్యం జరుగుతుందో తెలుసుకోవడానికి మండల కేంద్రాల్లోని ఉపాధి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి నిధులు విడుదల చేయాలని కోరుతున్నారు.

### జరిమానాతో సహా చెల్లించాల్సిందే..

వాస్తవానికి ఉపాధి హామీ కూలీలకు ప్రతి పదిహేను రోజులకు ఒకసారి కూలి సొమ్ము అందించాలి. ఉపాధి హామీ చట్టంలో ఈ మేరకు స్పష్టంగా నిర్దేశించారు. అయితే, ప్రభుత్వం నుంచి సకాలంలో నిధులు రాకపోవడంతో కూలీలకు జరిమానాతో సహా చెల్లించాల్సి ఉంటుంది. ఇవ్వాల్సిన డబ్బుపై ఒక శాతం చొప్పున జరిమానాతో సహా చెల్లించాలి. గతంలోనూ సకాలంలో చెల్లించని కారణంగా కూలీలకు అదనపు సొమ్ము చెల్లించారు. అయితే, పని చేసుకొని వచ్చే డబ్బుతోనే కుటుంబాన్ని నెట్టుకొచ్చే కూలీలకు సకాలంలో డబ్బు అందితేనే ప్రయోజనం. లేకుంటే వారికి పొట్ట గడవడం కూడా కష్టమవుతుంది. అందుకే, నిర్దేశిత సమయంలోనే డబ్బులు ఇవ్వాలని కూలీలు కోరుతున్నారు.

### ఇబ్బందిగా ఉంది



ప్రభుత్వం సకాలంలో కూలి సొమ్ము చెల్లించక పోవడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నాం. బీడీలు చుట్టడం సరిగా లేకపోవడంతో ఉపాధి పనులకు వెళ్తున్నాం. పదిహేను రోజులకు ఒకసారి కూలి చెల్లిస్తామని చెప్పారు కానీ, చానా రోజుల నుంచి కూలి చెల్లించడం లేదు.

– తిప్పనవేణి లక్ష్మి, ఉపాధి కూలీ, తొర్తి

### వెంటనే ఇవ్వాలి..



ఉపాధి కూలీలకు బకాయి పడిన కూలి సొమ్మును చెల్లించడానికి వెంటనే నిధులు మంజూరు చేయాలి. సకాలంలో డబ్బులివ్వక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ఎప్పటిదప్పుడు పైసలు ఇస్తే అందరూ పనికి వస్తారు. లేకపోతే వచ్చే వారు కూడా మానేస్తారు.

– ఎర్ర లలిత, ఉపాధి కూలీ, తొర్తి

### త్వరలోనే నిధుల విడుదల..

పెండింగ్‌లో ఉన్న ఉపాధి కూలీల బకాయి నిధులు త్వరలోనే మంజూరవుతాయి. కూలీలు చేసిన పనికి ఎంత కూలి అవసరమో లెక్క తీసి ప్రభుత్వానికి లేఖ రాశాం. త్వరలోనే నిధులు మంజూరు చేసే అవకాశం ఉంది. వారం, పది రోజుల్లో బకాయిలు విడుదల కావొచ్చు.

– వెంకటేశ్వర్లు, పీడీ, డ్వామా



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మామిడి హరికృష్ణ

### ● జానపదాలకు పూర్వ వైభవం

నిజామాబాద్ కల్చరల్(నిజామాబాద్ అర్బన్): అంతరించిపోతున్న జానపద కళలకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, అందుకే జానపద కళలకు పెద్దపీట వేస్తుందని భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ తెలిపారు. ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో మంగళవారం రాత్రి నిర్వహించిన జానపద జాతర కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంతరించిపోతున్న జానపద కళలను కాపాడుకునేందుకు సీఎం కేసీఆర్ త్వరలో జానపద అకాడమీని ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే జానపద కళాకారులను అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. అనంతరం జిల్లాకు చెందిన జానపద కళాకారులు తమ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. నృత్యాలు, చిందు భాగవతం, డప్పుదరువు, సన్నాయి వాయిద్యాలు, యక్షగానం సభికులను అలరించాయి. జానపద కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.లింగన్న, నారాయణ, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

